ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 38, పేజీలు : 12 వెల : 6.50

**నాగాలాండ్‌లో బిజెపి కూటమికి ఎన్సీపి మద్దతు** 5లో

**ఉక్రెయిన్‌పై 81 క్షిపణులతో రష్యా భారీ దాడి**



## జైల్లో ఉన్న సిసోడియా మళ్లీ అరెస్టు

### బెయిల్ పిటిషన్ విచారణ దశలో మరోకేసుకింద అరెస్టు చేసిన ఇడి

**న్యూఢిల్లీ, మార్చి 9:** మద్యం కుంభకోణంలో సిబిఐ అరెస్టుచేసి ప్రస్తుతం తీహార్‌జైలులో ఉన్న మనీష్ సిసోడియాను మరో కేంద్ర దర్యాప్తుసంస్థ అరెస్టు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయన్ను అరెస్టుచేస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి సిసోడియా బెయిల్ పిటిషన్ విచారణకు రానున్నతరుణంలో ఈ కీలకపరిణామం చోటుచేసుకుంది. రెండురోజులపాటు ఆయన్ను జైలులోనే విచారించిన ఇడి అధికారులు ఆయన్ను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త మద్యం విధానం రూపకల్పనలో చేతులు మారిన కోట్లాది రూపాయలను దారిమళ్లించారన్న అభియోగాలపై ఆయన్ను రెండురోజులపాటు ప్రశ్నించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రద్దుచేసిన ఈ పాలసీపై సిబిఐ ఇడి దర్యాప్తులకు సైతం ఆదేశాలు జారీచేయడంతో ఈ కుంభకోణంలో మహామహులందరి పేర్లు బయటికి వస్తున్నాయి.

సిబిఐ కోర్టునుంచి బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలుచేసిన తరుణంలో ఇడి అరెస్టు సిసోడియాకు మరింత సమస్యాత్మకం కానున్నది. శుక్రవారం ఆయన్ను మనీలాండరింగ్ కేసుల విచారణకోర్టులో హాజరుపరుస్తారు. అదేరోజు సిబిఐ కోర్టులో ఆయన బెయిల్‌పిటిషన్ విచారణకు రానున్నది. ప్రస్తుతం సిసోడియా తీహార్ జైలులో ≫2



గురువారం అహ్మదాబాద్‌లోని మోతెరా స్టేడియంలో సందడి చేసిన ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్

## సందడే సందడి..

### మోతెరా స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన ఉభయ దేశాల పిఎంలు మోడీ, ఆల్బనీస్

**అహ్మదాబాద్, మార్చి 9:** భారత్,ఆస్ట్రేలియాలమధ్య అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభం అయిన నాలుగోటెస్టును రెండుదేశాల ప్రధాన మంత్రులు అర్థగంటసేపు వీక్షించారు. ప్రధాని మోడీతోపాటు భారత్ పర్యటనకు వచ్చిన ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్‌కూడా స్టేడియంకు వచ్చారు. ఇద్దరూ కలిసి మ్యాచ్ టాస్‌కి ముందు మైదానంలోప్రత్యేక వాహనంలో తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదంచేసారు. వాస్తవానికి మోడీ, ఆంటోనిలు ఇరుజట్ల కెప్టెన్లతోకలిసి టాస్ వేస్తారన్న వార్తలు వచ్చాయి. కామెంట్రీ బాక్స్‌లోకూర్చుని కాసేపు మ్యాచ్ కామెంట్రీ కూడా చెప్తారన్న పుకార్లు వచ్చాయి. కానీ ఇద్దరూ టాస్‌కి ముందు మైదానంలోకి వచ్చారు. తర్వాత గ్యాలరీలోకూర్చుని కాసేపు మ్యాచ్‌ని వీక్షించారు. మ్యాచ్ మొదలైన అర్థగంట తర్వాత నరేంద్రమోడీ స్టేడియంనుంచి వెలుపలికి ≫2

# విశ్వనగరంగా విజయవాడ

- ఎత్తైన అంబేద్కర్ విగ్రహాంతో పెరగనున్న నగర ప్రతిష్ట
- విగ్రహాం తయారీకి 352 టన్నుల ఉక్కు,112 టన్నుల ఇత్తడి
- స్మృతివనంలో అత్యాధునిక కన్వెన్షన్ సెంటర్
- విజయవాడలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణంపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వవ్యాప్తంగా విజయవాడ నగరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకుని వచ్చే రీతిలో భారతరత్న బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. అనుకున్నది అనుకున్నట్లు అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 నాటికి ఈ విగ్రహాన్ని విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసే దిశలో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. విగ్రహంతో పాటుగా స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. అత్యంత త్వరితగతిన ఈ విగ్రహం, స్మృతివనం విజయవాడ నగరానికే కాదు,రాష్ట్రానికి వన్నె తీసుకుని వచ్చే దిశలో తీర్చిదిద్దుతామన్నారు. విజయవాడలోని స్వరాజ్‌మైదానంలో 125 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు.విగ్రహా పీఠంతో కలిపి మరో 10అడుగులకు పైనే ఉండే విధంగా విగ్రహం రూపుదిద్దుకుంటుంది.ప్రపంచ నగరాల స్థాయిలో విజయవాడను చేర్చే విధంగా ఈ విగ్రహా నిర్మాణం జరుగుతుంది.

విస్తారమైన స్మృతివనం,రెండువేల మందికిపైగా కూర్చునే విధంగా ఇండోర్ ఆడిటోరియంను (కన్వెన్షన్ సెంటర్),గ్రంథాలయం,పలు స్మృతి అంశాల ప్రదర్శన, బహిరంగ సభా నిర్వహణకు అనువైన ప్రాంతాలను ఏర్పాటు చేసే ప్రణాళికను మైదానం ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోంది. సమావేశంలో స్మృతివనంలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయని వారు సిఎం జగన్‌కు వివరించారు. అన్ని స్లాబు వర్కులు ఈ నెలాఖరు నాటికి పూర్తవుతాయని తెలిపారు. విగ్రహానికి సంబంధించి దాదాపుగా పనులు పూర్తి అయ్యే స్థితికి వచ్చాయని, ఎందుకంటే ఈ విగ్రహానికి సంబంధించిన విగ్రహ విడిభాగాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. విగ్రహ విడి భాగాలు ఇప్పటికి సిద్ధంగా ఉన్నందున వీటిని ఒక్కొక్కటిగా అమర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పనిని ప్రారంభించి 13 దశల్లో విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. విగ్రహ నిర్మాణానికి 352 మెట్రిక్ టన్నుల ఉక్కు,112 మెట్రిక్ టన్నుల ఇత్తడిని వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విగ్రహం తయారీతో పాటు దాని చుట్టూ సివిల్ వర్క్స్, సుందరీకరణ, మైదానాన్ని ప్రధాన రహదారితో అనుసంధానం చేసే పనులను అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. విగ్రహం నిర్దేశిత లక్ష్యానికి పూర్తవుతుందని అధికారులు స్పష్టం చేసారు. అధికారుల వివరణకు స్పందన సిఎం జగన్ మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్రగతిలో శాశ్వతంగా నిలిచిపోయే శాశ్వతమైన ప్రాజెక్టు అన్నారు. అందువలన విగ్రహ నిర్మాణంతో సహా మిగిలిన నిర్మాణాలు అంతే నాణ్యతతో ఉండాలన్నారు.స్మృతి వనంలో ఏర్పాటవుతున్న కన్వెన్షన్ సెంటరు కూడా అత్యంత ప్రధానమైనదన్నారు.నిర్మాణంలో నాణ్యతతో పాటుగా సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అధికారులు పనులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు.పనుల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. అంబేద్కర్ ఎత్తయిన విగ్రహం, స్మృతివనం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను విశేషంగా ఆకర్షించే దిశలో ఉండాలన్నారు.రాజధాని విజయవాడ నగరం నడిబొడ్డున మనం నిర్మిస్తున్న ఈవిగ్రహం అధికసంఖ్యలో అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షిస్తుందన్న ఆంకాంక్షను సిఎం జగన్ వ్యక్తంగా చేసారు.భారత దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించడంతో పాటు చదువు విలువను, పరిశ్రమ విలువను తెలిపిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన స్మృతులను విజయవాడ నగరంలోను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. పరిశోధక విద్యార్థులకు అంబేద్కర్ స్మృతివనం అధ్యయనానికి, ≫2



సిఎం జగన్‌నుంచి బిఫారాలకు అందుకున్న అధికార పార్టీకి చెందిన ఏడుగురు ఎంఎల్‌సీ అభ్యర్థులు

## ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు

### వైఎస్సార్సీ అభ్యర్థులకు బిఫారాలు అందజేసిన సిఎం జగన్

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎమ్మెల్యే కోటా నుంచి శాసనమండలికి పోటీ చేసే ఏడుగురు అభ్యర్థులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి బిఫారాలను గురువారం అందజేసారు.రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికకు కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 6వ నోటిఫికేషన్ విడుదలైంది.మార్చి 13 వరకు నామినేషన్ల స్వీకరణ,14న పరిశీలన,16వ తేది నామినేషన్ల ఉపసంహారణకు తుది గడువుగా కమిషన్ పేర్కొంది,మార్చి 23వతేదిన పోలింగ్, అదే రోజు కౌంటింగ్ కుడా జరుగనుంది. మార్చి25వ తేదితో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. వైఎస్సార్సీ అభ్యర్థులుగా పెనుమత్స సురేష్, కోలా గురువులు, ఇజ్రాయిల్, మర్రి రాజశేఖర్, జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత, చంద్రగిరి యేసురత్నంలను సిఎం జగన్ ప్రకటించారు. గురువారం వీరు నామినేషన్ దాఖలుచేసే ముందు సిఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.అభ్యర్థులు ఏడుగురు సిఎం జగన్‌ను కలుసుకున్న తరువాత వారిని అభినందించిన ఆయన బిఫారాలను అందజేసారు. అనంతరంవారు మండలి ప్రాంగణానికి చేరుకుని ఎన్నికల అధికారికి నామినేషన్‌లు దాఖలుచేసారు.నామినేషన్ సందర్భంగా అభ్యర్థులతో ప్రభుత్వ సలహాదారులు సజ్జల, మంత్రి అంబటి, ఎంపీలు అయోధ్య రామిరెడ్డి పిల్లి సుభాష్‌చంద్రబోస్, లావు శ్రీకృష్ణదేవరాయలు,నందిగం సురేష్, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి,నంబూరి శంకర్‌రావు,ఉండవల్లి శ్రీదేవి,దూలం నాగేశ్వరరావు,ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,తలసిల రఘురామ్,జంగా కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు జంతర్‌మంతర్ వద్ద యధావిధిగా కవిత దీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి ,హైదరాబాద్, మార్చి9:** మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో భారత్ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం ఢిల్లీలో నిర్వహించ తలపెట్టిన దీక్షకు పోలీసులు అనుమతిచ్చారు. జంతర్ మంతర్ వద్ద దీక్షకు సాంకేతిక కారణాలతో పర్మిషన్‌రద్దు చేస్తున్నట్లు మధ్యాహ్నం పోలీసులు కవితకు సమాచారం అందించారు. దీంతో జాగృతి ప్రతినిధులు పోలీసులతో సంప్రదింపులు జరపగా... చర్చల అనంతరం దీక్షకు ఒకే చెప్పారు. ఈ మేరకు మౌఖికంగా అనుమతి ఇచ్చారు. పోలీసుల అనుమతి లభించడంతో జంతర్ మంతర్ వద్ద కవిత దీక్ష యధావిధిగా జరగనుంది.

## వార్డు, గ్రామ సచివాలయాల్లో 13,995 పోస్టులు ఖాళీ

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వార్డు,గ్రామ సచివాలయాల్లో 13,995 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని భర్తీ చేసేందుకు సన్నాహకాలను ప్రారంభించింది. వార్డు, గ్రామ సచివాలయాలను మరింత బలీయంగా తీర్చిదిద్దే క్రమంలో ఆయా విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని భావిస్తోంది.అంతేకాకుండా ఇప్పటి వరకు జాబ్‌చార్ట్ ఖరారు కానీ పోస్టులకు విధులపై దశాదిశను నిర్దేశనం చేయనున్నది. సాంఘిక సంక్షేమం పరిధిలోని సంక్షేమం-విద్య సహాయకులను ఎలా వినియోగించుకోవాలో నిర్ణయించే దిశలో చర్యలుచేపట్టింది. వ్యవసాయం, ఉద్యానం,విద్యుత్తు,అంగన్‌వాడీ పోస్టుల జాబ్ చార్టులను సిద్ధం ≫2

## నైపుణ్యాభివృద్ధి స్కాంలో మరో కీలక నిందితుడు భాస్కర్ అరెస్టు

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కుంభకోణంలో మరో కీలక నిందితునిగా ఉన్న సీమెన్ ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు లిమిటెడ్ మాజీ ఉద్యోగి జివిఎస్ భాస్కర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఆయన నివాసంలో సిఐడి అదుపులోకి తీసుకుంది. అనంతరం ఆయన్ని కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకుని వస్తున్నారు.విజయవాడలోని సిఐడి కోర్టులో ఆయనను హాజరు పరుస్తారు., జివిఎస్ భాస్కర్‌తో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు 8 మందిని సిఐడి అరెస్ట్‌చేసింది. ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచేసి రూ.371కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లించినట్లు ఆరోపణ ≫2



గురువారం మదనపల్లెలో చేనేతలతో మాట్లాడుతున్న నారాలోకేష్

## టిడిపి అధికారంలోకి రాగానే చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం

### జిఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతాం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్

**మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేనేత సమస్యలు అన్నీ పరిష్కారం చేయడంతో పాటు జిఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. నారాలోకేష్ చేపడు తున్న యువగళం పాదయాత్ర గురువారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెకు చేరింది. యువగళం పాదయాత్ర ఉదయం రూరల్ మండలంలోని కాశీరావుపేట నుంచి సిటిఎం మార్గం ద్వారా పట్టణ సమీపంలోని దేవతానగర్ వరకు సాగింది. మార్గమద్యంలోని సిటిఎం వద్ద 500 కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా అక్కడ శిలాఫలకాన్ని ప్రారంభించారు.

అనంతరం ఎనుములవారిపల్లె వద్ద చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సదస్సులో నారాలోకేష్ కార్మికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా సమస్యలతో పాటు వారు చెల్లిస్తున్న పన్నులు, జిఎస్‌టి, పెన్షన్, మగ్గాలకు విధిస్తున్న పన్ను, ముడిసరుకుల ధరలు, సబ్సిడీలపై అడిగితెలుసుకొన్నారు. అనం ≫2

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!

**ఆర్.బోగేశ్వర్‌రెడ్డి /అనంతపురం**

రాష్ట్రంలో ఈ నెల 13న జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఐక్య సంఘటన ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఐక్య సంఘటన ద్వారా అధికార వైఎస్సార్సీ అభ్యర్థులను ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఓడించాలని సరికొత్త వ్యూహరచన చేస్తున్నారు. ఎపిటిఎఫ్, ఎస్‌టియు, యుటిఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల కింద పని చేసే ఉపాధ్యా ఓట్లు చీలకుండా ఆ ఓట్లు అన్ని టిడిపి, పిడిఎఫ్, ఏపిటిఎఫ్ (257) పక్షాన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ఆ ఓట్లు పడే విధంగా ఐక్య సంఘటన ఏర్పాటు చేసేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు ఓ కొలిక్కి తీసుకొచ్చి అందరి ఆమోదంతో నిర్ణయాన్ని బహిరంగంగా ప్రకటించాలని ముఖ్యులు భావిస్తున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిడిఎఫ్ నాయకులు సమాలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు కూడా ఈ చర్చల్లో కీలక పాత్ర వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్య సంఘటన ఏర్పాటు అయితే మొదటి రెండవ ప్రాధాన్యత ఓట్లు ఓ పథకం ప్రకారం వేసే విధంగా ప్లాన్ రూపొందించి ప్రచారం చేయాలని నేతలు భావిస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నికల్లో టిడిపి సానుభూతి పరులు మొదటి ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థులకు వేయాలని ఓ ప్రతిపాదన.

అలాగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో పిడిఎఫ్ అనుకూల ఓటర్లు మొదటి ఓటును పిడిఎఫ్ అభ్యర్థికివేసి రెండవ ఓటును టిడిపి అభ్యర్థికి వేయాలని ప్రతిపాదన. ఇదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగేఎన్నికల్లో రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి మద్దతు దారులు, పిడిఎఫ్ మద్దతు దారులు రెండవ ఓటును ఏపిటిఎఫ్ (257) అభ్యర్థికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ≫2

టిడిపి వామపక్ష ప్రయత్నాలు ఫలించేనా?

పిడిఎఫ్ అభ్యర్థులకు జనసేన మద్దతు

ఏపిటిఎఫ్ అభ్యర్థులకు టిడిపి మద్దతు

వైఎస్సార్సీ ఒంటరి పోరాటంలో నెగ్గుకొస్తుందా?

ఈ నెల 13న ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

## నాపై చర్యలొద్దు.. సిబిఐని ఆదేశించండి

### హైకోర్టులో ఎంపి అవినాష్‌రెడ్డి పిటీషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి9:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని ప్రశ్నించిన సిబిఐ నిజానిజాలే లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ కేసులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి వైఎస్ అవినాష్ శుక్రవారం ఉదయం 11 గంటలకు సిబిఐ ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అవినాష్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. తనను సిబిఐ అధికారులు విచారించే సమయంలో ఆడియో,వీడియో చిత్రీకరణ జరిపేలా ఆదేశించాలని పిటీషన్‌లో ఆయన కోరారు. తీవ్రమైన చర్యలు తీసుకోకుండా సిబిఐని ఆదేశించాలని అవినాష్‌రెడ్డి పిటీషన్‌లో పేర్కొన్నారు. విచారణ సందర్భంగా తనతో పాటు న్యాయవాదిని కూడా అనుమతించాలని, సిబిఐ నమోదు చేసిన వాంగ్మూలం ప్రతిని ఇచ్చేలా ఆదేశించాలని ఆయన కోరారు. 160 సిఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారు కాబట్టి సిబిఐ ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్‌లో అవినాష్‌రెడ్డి కోరారు. దస్తగిరి అక్కడ... ఇక్కడ విని చెప్పిన మాటల ఆధారంగానే సిబిఐ విచారణ కొనసాగుతోందని,నాకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోయినప్పటికీ ఈ కేసులో నన్ను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు.

వివేకా హత్య కేసులో దర్యాప్తు అధికారి పనితీరు పక్షపాతంగా ఉందని, వివేకా హత్య ఎలా జరిగిందో ముందుగానే నిర్ణయించుకుని అదే కోణంలో విచారణ చేస్తున్నారని, తప్పుడు సాక్ష్యాలు చెప్పేలా విచారణాధికారి కొందరిపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. విచారణలో చెప్పిన విషయాలను కూడా విచారణ అధికారి మార్చేస్తున్నారని ఆయన పిటీషన్‌లో వెల్లడించారు.




అహ్మదాబాద్‌లో గురువారం భారత్, ఆస్ట్రేలియా నాలుగవ టెస్ట్ మ్యాచ్‌కు వచ్చిన ఉభయ ప్రధానులు మోడీ, ఆల్బెనీస్

# ఒకరిద్దరి చేతుల్లోనే దేశ సంపద

## భారీ బహిరంగసభలో చత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ భగేల్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి పాలనతో దేశ సంపద ఒకరిద్దరి చేతుల్లోకి వెళ్లిందని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ విమర్శించారు. నిరంకుశ పాలన నుంచి పేదలు, రైతులు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విముక్తి కలగాలని తెలిపారు. ప్రజా సంక్షేమ తెలంగాణ ఏర్పాటు దిశగా కాంగ్రెస్‌పార్టీ అడుగులు వేస్తోందన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్ర 23వ రోజు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం కొనసాగింది. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ భారీ బహిరంగ సభలో ఛత్తీస్ ఘడ్ సిఎం భూపేష్ భగేల్, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్, ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలో సిఎం భూపేష్ భగేల్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినా నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధిఅవకాశాలు లభించలేదన్నారు. కెసిఆర్ కుటుంబానికి మాత్రం తెలంగాణలో ఉపాధి లభించిందని ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనకు బిఆర్ఎస్ పార్టీ మోడల్‌గా మారిందన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో రైతులకు మద్ధతు ధర కల్పించి వారి జీవితాల్లో కాంగ్రెస్ వెలుగులు నింపిందన్నారు. దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రాల్లో అధికారంలోకివస్తే అన్ని వర్గాల ప్రజలకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే మాట్లాడుతూ సోనియాగాంధీ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ ఇస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్లేందుకు సోనియా తెలంగాణ ఇచ్చారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అన్యాయాలు, అక్రమాలే కనిపిస్తున్నాయన్నారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో కెసిఆర్‌లు ఇద్దరూ దొందూ దొందే అని ఎద్దేవా చేశారు.

# విశ్వనగరంగా విజయవాడ

≫అవగాహన కల్పించే పలు అంశాలతో అందుబాటులో ఉంటుందన్నారు.కులరహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారన్నారు.రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకొల్పేందుకు బాబా సాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు. రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్టీ,ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.రా ష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 15శాతం వరకు కేసులు తగ్గాయన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నేరవేరుస్తుందన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటు దన్నారు. డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ప్లానింగ్ ఎక్స్ అఫిషియో సెక్రటరి జి.విజయ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ హర్షవర్దన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జి,సృజన,విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేడు హైదరాబాద్‌లో బిజెపి భరోసా దీక్ష

**హైదరాబాద్ మార్చి 9 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మహిళా గోస- బిజెపి భరోసా పేరుతో మరో దీక్షకు సిద్ధమైంది. సిఎం కెసిఆర్ పాలనలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంతో పాటు గత తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ కుటుంబం మహిళలకు చేసినమోసాలను, ద్రోహాన్ని తెలంగాణ సమాజంతో పాటు యవత్ దేశానికి తెలిసేలా చేయడమే లక్ష్యంగా ఈ దీక్ష చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. గురువారంన గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మహిళా మోర్చా నేతలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా గోస బిజెపి భరోసా దీక్ష చేయాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతితో పాటు మహిళా మోర్చా నాయకులంతా ఈ దీక్షలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 2014 నుండి కెసిఆర్ కుటుంబమే అధికారంలో ఉందన్నారు.
అంతకుముందు యుపిఏ హయాంలో కెసిఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. కానీ ఏ రోజు మహిళా బిల్లుపై నోరు మెదపలేదన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లుపైగానీ, మహిళా సమస్యలపైగానీ స్పందించలేదన్నారు.



రాష్ట్రపతి ముర్ముకు విమానాశ్రయంవద్ద స్వాగతం పలుకుతున్న పంజాబ్ సిఎం మాన్, తదితరులు

# సందడే సందడి..

≫ వచ్చేసారు. మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ జట్టుకి మోడీ స్టేడియంలో ఉన్నపుడే ఆసీస్ ఫస్ట్ వికెట్‌తీసే ఛాన్స్ వచ్చింది. కానీ వికెట్ కీపర్ కెఎస్‌భరత్ ఆవికెట్‌ను చేజార్చాడు. ఫాస్ట్‌బౌలర్ ఉమేష్ యాదవ్ బౌలింగ్‌లో ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ని భరత్ నేలపాలుచేసాడు. దాంతోమోడీ నిరాశతో స్టేడియం బయటికి వెళ్లిపోయారు. మ్యాచ్‌కి ముందు భారత ఆటగాళ్లను ప్రధానిమోడీకి కెప్టెన్ రోహిత్‌శర్మ పరిచయం చేయగా రోహిత్‌కి టీమిండియా టెస్టు క్యాప్‌ని మోడీ అందచేసారు. కాగా స్టేడియంకు వచ్చిన ఇద్దరుప్రధానులను బిసిసిఐ ఘనంగా సత్కరించింది. బిసిసిఐ తరపున అధ్యక్షుడు రోజర్‌బిన్నీ ఆసీస్ ప్రధానికి ప్రత్యేక మెమోంటోను అందచేసారు. బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రధాని మోడీకి జ్ఞాపికను అందించారు. ఇరుదేశాలమధ్య 75 ఏళ్ల స్నేహబంధానికి గుర్తుగా ఇరువురుప్రధానులు గురువారం మోతేరా స్టేడియంలో సందడిచేసారు. మ్యాచ్‌కు ముందు ఇరుదేశాలప్రధానులు ఇరుజట్ల కెప్టెన్లకు కెప్టెన్సీ టోపీలను అందచేసారు. రెండుజట్లలోని సభ్యులను ఇరుదేశాల ప్రధానమంత్రులకు జట్టు కెప్టెన్లు పరిచయంచేసారు.

# చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం

≫తరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో చేనేతలకు అభివృద్ధి శూన్యం అన్నారు. 50ఏళ్లు నిండిన ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. మూడు సంవత్సరాల 9నెలల జగన్ పాలనలో చేనేతల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి పూర్తిగా విస్మరించారన్నారు. చేతగాని ప్రభుత్వంలో చేనేతలు పడుతున్న కష్టాలు కళ్లారా చూస్తున్నామన్నారు. నేతన్న నేస్తం పేరుతో కార్మికులకు కడుపుకొడుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా 90శాతం మంది కార్మికులకు అనర్హత పేరుతో నేతన్న నేస్తానికి మంజూరు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 12లక్షల మంది చేనేతలు ఉంటే కేవలం 86వేలమందికి మాత్రమే నేతన్ననేస్తం ఇవ్వడం పట్ల ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే కార్మికుల కోరిక మేరకు నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు బ్రాండ్ ఉండేలా గుర్తింపు తెస్తామన్నారు. గతంలో చంద్రబాబునాయుడ ఇచ్చిన పథకాలన్నీ జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ముఖ్యంగా చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలు భూ కబ్జాలకు పాల్పడుతూ దోచుకోవడమే పనిగా పెట్టుకొన్నారన్నారు. డీజల్, పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర ధరలు ఆకాశానంటుతున్నాయన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీలు, వాల్మీకి భోయలు, పాల ఏకరి సంఘం నాయకులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఎస్‌టి రిజర్వేషన్ కోసం పోరాడుతున్న వాల్మీకుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే అందరి సమస్యలు చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపి అభ్యర్థి గంటా నరహరి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువతరాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, టిడిపి నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు, రాటకొండ బాబురెడ్డి, డిఆర్.తులసీప్రసాద్, బోడిపాటి శ్రీనివాస్, ఎస్ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్, మార్పూరి సుధాకర్‌నాయుడు, భవాని ప్రసాద్, మోడెం సిద్దప్ప,పఠాన్‌ఖాదర్‌ఖాన్ అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13,995 పోస్టులు ఖాళీ

≫ చేస్తోంది. ఆ దిశలో ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంలోనే ఖాళీగా ఉన్న సుమారు 15 వేల పోస్టుల్లో పశుసంవర్ధకశాఖ సహాయకుల పోస్టులు 4,765,ఉద్యానశాఖ సహాయకుల పోస్టులు 1496,ఎనర్జీ అసిస్టెంట్లు 1127 పోస్టులు,మహిళా పోస్టులు 1,092, గ్రామ సర్వేయర్ అసిస్టెంట్లు 982, పంచాయతీ అసిస్టెంట్లు 731,సంక్షేమ-విద్య అసిస్టెంట 543,వార్డు సౌకర్యాల అసిస్టెంట్ 459,వార్డు ప్లానింగ్ సెక్రటరీ 436 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ ఖాళీలన్నింటిపైన ప్రభుత్వం దృష్టి పెట్టింది.వీటన్నింటికి భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చే దిశలో చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.

# మళ్లీ అరెస్టు

≫ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తన సహచరుడిని జైలులోనే ఉంచాలన్న ఏకైక లక్ష్యంతోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కేంద్రం అరెస్టులుచేయిస్తోందని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించారు. మనిష్ సిసోడియాను ముందు సిబిఐ అరెస్టుచేసింది. ఆనాటికి సిబిఐ ఎలాంటి ఆధారాలు సేకరించలేకపోయింది. దాడుల్లోకూడా ఆయనవద్ద ఎలాంటి నగదును రాబట్టలేక పోయింది. అయితే శుక్రవారం ఆయన అరెస్టుకేసులో బెయిల్ పిటిషన్ విచారణకు వస్తోంది. మనీష్ శుక్రవారం ఎట్టిపరిస్థితుల్లోను విడుదలవుతారన్న నమ్మకం కేజ్రీవాల్ వ్యక్తంచేసారు. అందువల్లనే గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేసారని కేజ్రీవాల్ ఆరోపించారు.

# భాస్కర్ అరెస్టు

≫ లున్నాయి,ఈ స్కామ్‌లో జివిఎస్‌భాస్కర్ ప్రధాన పాత్రను పోషించారని సిఐడి దర్యాప్తులో వెల్లడించింది. టిడిపి ప్రభుత్వం సీమెన్స్ కంపెనీ ముసుగులో డొల్ల కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం రూపకల్పనలో భాస్కర్ కీలకంగా వ్యవహరించినట్లు అభియోగం.సీమెన్స్ ఇండియా లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న సుమన్ బోస్‌తో కుమ్మకై అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి.ఈ తంతు అంతా భాస్కరే నడిపారని సీఐడీ అభియోగం,ఇక ప్రాజెక్ట్ వ్యయాన్ని థర్డ్‌పార్టీ పరిశీలన నెపంతో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్(సీఐటీడీ)కు నివేదించారు.ఇక్కడ కుడా భాస్కర్ సహా నిందితులతో కలిసి అనుకూల నివేదిక తెప్పించుకున్నారని సిఐడి అభియోగం, భాస్కర్ తన కుట్రను నడిపేందుకు వీలుగా భార్య అపర్ణను ఏపీఎస్ఎస్‌డీసీగా తీసుకున్నారు. ఆమెద్వారా స్కామ్ నడిపించారు. ఈ స్కామ్‌లో ప్రధాన నిందితుడిగా ఉన్న గంటా సుబ్బారావుతో భాస్కర్ స్కామ్ నడిపించారని సీఐడీ వాధిస్తోంది. ప్రస్తుతం నోయిడా నుంచి భాస్కర్‌ను సిఐడి విజయవాడ తరలిస్తుంది. ఇదే కేసులో మూడు రోజుల కితమే ఇదే కేసులో సిఐడి మాజీ ఐఆర్డీఎస్ ఆఫీసర్ అర్జా శ్రీకాంత్‌ను విచారణకు రావాలని ఆదేశించింది.దాంతో ఆయన నేడు విచారణకు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!

≫ జరిగే ఎన్నికల్లో టిడిపి మద్దతు దారులు మొదటి ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి నాగరాజుకు ఓటు వేయాలని ప్రతిపాదిస్తున్నారు. అదే విధంగా పిడిఎఫ్ మద్దతు దారులు మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజుకు వేసి, రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయ, వామపక్ష నాయకులు టిడిపి ముఖ్యులతో చర్చిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు ఏ మేరకు సక్సెస్ అయి ఐక్య సంఘటన ఏర్పడుతుందో వేచి చూడాలి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన తరహాలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు ఇటీవల కాలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపిటిఎఫ్(257) అభ్యర్థులకు అధికారికంగా మద్దతు ప్రకటించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానానికి ఎపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న డా.వేపాడ చిరంజీవిరావుకు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ స్థానానికి ఏపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న ఎల్‌సి.రమణారెడ్డికి టిడిపి మద్దతు ప్రకటిస్తున్నట్లు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల చిత్తూరులో జరిగిన సమావేశంలో ఎల్‌సి రమణారెడ్డికి టిడిపి నాయకుల సమక్షంలోనే మద్దతు ప్రకటించారు. అదే విధంగా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపిటిఎఫ్ (257) తరుపున పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసరెడ్డికి కూడా టిడిపి బహిరంగంగానే మద్దతు ప్రకటించింది. ఈ విధంగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా టిడిపి సన్నాహాలు చేస్తోంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన ఏర్పడేందుకు వ్యతికిస్తున్న సందర్భాలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా అనంతపురం, కడప, కర్నూలు జిల్లా ఓటర్లు ఉన్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల్లో కొంత ప్రతిష్టంభన ఏర్పడుతున్నట్లు తెలియ వచ్చింది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో కొందరు ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఐక్య సంఘటన ఏర్పాటు ప్రతిపాదనకు వ్యతిరేకిస్తున్నట్లు తెలియ వచ్చింది.
ఎన్నో ఏళ్ల పోరాట చరిత్ర ఉన్న ఏపిటిఎఫ్ ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓ రాజకీయ పార్టీకి బహిరంగంగా మద్దతు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నట్లు తెలిసింది. ఈ విధంగా టిడిపి, పిడిఎఫ్ ఏపిటిఎఫ్ మధ్య ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పాటు అయ్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నార అక్కడక్కడ ప్రతిష్టంభన ఏర్పాడుతోంది. చర్చల ద్వారా కొలిక్కి తీసుకురావాలని టిడిపి, వామపక్ష పార్టీల నతేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే సినీ నటుడు పవన్‌కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలరాదన్న కారణంతో రాష్ట్రంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ కూడా ఒక ప్రకటనలో ప్రకటించడం గమనార్హం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పడితే ప్రతిపక్షాలు సక్సెస్ అయినట్లేనని ఇది అధికార వైసీపీకి పెద్ద షాక్ లాంటిదేనని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నెల 13వ తేదిన రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు, తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు మొత్తం ఐదు చోట్ల ఎన్నికలు జరుగు తున్నాయి. ఈ ఐదు స్థానాల్లో అధికార వైసిపి ఒంటరి పోరుకు సిద్ధమై తమ అభ్యర్థులను బరిలోదించి ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఇందుకు వైఎస్సార్సీ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని ఒకవైపు వైఎస్సార్సీ జోరుగా ప్రయత్నాలు చేస్తుంటే.. ! ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల కుండా ఐక్య సంఘటన ద్వారా సత్తా చాటాలని టిడిపి, జనసేన, వామపక్ష పార్టీలు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయ ఓటర్లు ఎవరివైపు మొగ్గ చూపుతారో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

**10-3-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
తదియ రా.08-20; చిత్త తె.06-01
వర్జ్యం మ.01-28 ల 03-07
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ లాభం. శుభ కార్యాల కోసం అధిక ధనం ఖర్చు చేస్తారు.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగం లభిస్తుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు ఆర్థిక లాభాలుంటాయి.

**సింహం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తవుతాయి.

**కన్య:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ సౌఖ్యం. ఉన్నతాధికారులతో సహనంతో ప్రవర్తించండి.

**ధనుస్సు:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మానసిక ఆందోళన.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

| SINGAM KUIL VIOLET THURSDAY DrawDate on:09/03/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:177 | DAY - KUIL SERIES Dr No:177 |
| 1st Prize Rs.100000/- 252816 | 1st Prize Rs.100000/- 189935 |
| 2nd Prize Rs.7000/- 56013 | 2nd Prize Rs.7000/- 38894 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06006 08264 22223 44736 44898 | 05292 10976 19143 25240 40050 |
| 69987 75552 83297 92522 95621 | 44000 49793 59404 91762 96430 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0876 2234 4039 4090 6365 6953 8826 | 1324 1540 1944 4135 5093 5714 8899 |
| 8874 9359 9822 | 9409 9694 9726 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1156 1647 3951 4840 5571 5959 6066 | 0399 0703 1700 2994 3826 3834 4347 |
| 6082 7343 9993 | 8272 8587 9882 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0211 1330 2882 4613 6335 7745 9008 | 0115 1592 3358 4871 6241 8287 9259 |
| 0238 1658 2891 4669 6474 7762 9282 | 0118 1623 3414 4919 6279 8321 9288 |
| 0350 1686 2898 4767 6665 7766 9435 | 0288 1749 3441 5049 6294 8356 9484 |
| 0483 1734 3103 4790 6744 7801 9580 | 0342 1816 3510 5072 6305 8449 9494 |
| 0621 1815 3275 4791 6745 7844 9693 | 0587 1952 3987 5082 6353 8474 9522 |
| 0636 1862 3288 4792 6747 8004 9694 | 0635 1966 4103 5134 6385 8680 9554 |
| 0660 1987 3299 4867 6776 8006 9794 | 0645 2242 4159 5201 6484 8690 9654 |
| 0737 2106 3307 4940 7130 8103 9850 | 0742 2301 4189 5324 6767 8697 9880 |
| 0862 2168 3329 5079 7356 8425 9875 | 1015 2358 4379 5570 6786 8749 9903 |
| 1056 2233 3501 5516 7358 8432 9933 | 1127 2363 4392 5588 6984 8759 9997 |
| 1070 2523 3534 5582 7421 8464 | 1214 2496 4419 5653 7073 8781 |
| 1081 2544 3610 5596 7429 8482 | 1304 2756 4512 5837 7253 8871 |
| 1109 2600 3690 5605 7431 8514 | 1358 2851 4567 5839 7316 8909 |
| 1195 2664 4025 6007 7465 8597 | 1421 2940 4789 5974 7367 8940 |
| 1303 2866 4068 6325 7498 8811 | 1457 3057 4869 6233 7602 9211 |

| ROSA DEAR PLATINUM THURSDAY DrawDate on:09/03/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:177 | DAY - DEAR SERIES Dr No:177 |
| 1st Prize Rs.100000/- 451748 | 1st Prize Rs.100000/- 637392 |
| 2nd Prize Rs.7000/- 68884 | 2nd Prize Rs.7000/- 39865 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02383 10417 11520 13991 32016 | 16113 25226 26316 31286 37529 |
| 35975 44460 47123 60989 98790 | 78177 81867 83980 87397 94776 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0985 1845 2450 2591 4316 4786 5341 | 0957 2633 2957 4105 4139 4650 6131 |
| 7357 7832 9375 | 7587 9310 9785 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0145 2538 3006 4035 4736 7226 8553 | 0133 0475 3778 4066 4567 6082 6513 |
| 9913 9949 9986 | 8017 9066 9533 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1570 2785 5130 6670 7634 9557 | 0120 1784 3602 5136 6722 8146 9373 |
| 0144 1577 2922 5329 6712 7650 9560 | 0181 2053 3616 5187 6765 8275 9515 |
| 0301 1734 2951 5362 6863 8029 9605 | 0294 2116 3634 5460 6809 8296 9519 |
| 0547 1819 3214 5673 6906 8265 9615 | 0337 2189 4058 5580 6837 8419 9561 |
| 0592 2106 3236 5696 6914 8341 9628 | 0686 2332 4079 5663 7015 8558 9622 |
| 0705 2115 3579 5852 6939 8380 9629 | 0703 2436 4152 6041 7193 8651 9702 |
| 0736 2211 3768 5883 7026 8502 9638 | 0723 2615 4187 6121 7243 8680 9852 |
| 0793 2314 3806 5958 7127 8519 9768 | 0740 2663 4203 6185 7341 8733 9898 |
| 0835 2447 3832 5989 7137 8982 9789 | 0748 2927 4354 6324 7378 8819 9904 |
| 1012 2475 3860 5997 7138 9069 9960 | 0785 2947 4536 6411 7428 8941 9972 |
| 1164 2551 3912 6112 7165 9153 | 0965 3013 4587 6468 7488 9070 |
| 1350 2597 4340 6233 7436 9222 | 0994 3147 4609 6539 7623 9141 |
| 1423 2610 4436 6384 7455 9303 | 1046 3318 4674 6555 7632 9318 |
| 1433 2675 4495 6448 7507 9424 | 1049 3359 4794 6585 7925 9351 |
| 1555 2783 5058 6549 7579 9527 | 1077 3375 4841 6638 8131 9359 |

| THANGAM VAIRAM GAME THURSDAY DrawDate on:09/03/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:177 | DAY - VAIRAM SERIES Dr No:36 |
| 1st Prize Rs.100000/- 156324 | 1st Prize Rs.50000/- 469587 |
| 2nd Prize Rs.7000/- 37848 | 2nd Prize Rs.7000/- 58467 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10656 36440 44718 64743 67735 | 01241 12338 15739 35542 37162 |
| 67979 78863 87501 88898 91375 | 42848 42898 43984 46532 71302 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3499 3953 4178 4787 7287 7956 9256 | 0109 3322 3457 4520 4904 4995 6484 |
| 9424 9631 9916 | 6624 7683 7697 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3469 4099 4156 4336 5579 5898 6251 | 1250 2759 4414 4772 5534 6047 6553 |
| 6984 7922 8464 | 7018 7040 7689 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0119 2079 3507 4421 5510 7025 8913 | 0031 1191 2999 4392 5381 6921 8809 |
| 0164 2222 3692 4530 5774 7028 8926 | 0126 1233 3010 4393 5637 6943 9262 |
| 0268 2267 3710 4651 5833 7039 9132 | 0236 1572 3159 4404 5670 7083 9278 |
| 0548 2329 3719 4756 5837 7257 9206 | 0244 1627 3423 4436 5812 7170 9510 |
| 0550 2425 3774 4831 5992 7430 9281 | 0248 1698 3605 4443 5900 7176 9642 |
| 0608 2491 3884 4968 6052 8068 9575 | 0258 1839 3630 4456 5966 7274 9659 |
| 0614 2603 3894 5056 6101 8111 9616 | 0397 1977 3646 4700 5986 7384 9672 |
| 0835 2699 4026 5105 6137 8166 9761 | 0589 2141 3654 4847 6051 7650 9894 |
| 0894 2743 4114 5137 6222 8179 9812 | 0645 2252 3808 4925 6232 7878 9949 |
| 1073 2917 4131 5235 6271 8188 9894 | 0713 2400 3833 4930 6449 7956 9988 |
| 1180 3260 4166 5387 6467 8260 | 0937 2462 4017 4935 6540 8001 |
| 1324 3344 4172 5403 6508 8330 | 0974 2677 4061 4973 6547 8019 |
| 1413 3379 4264 5411 6816 8364 | 1137 2756 4211 5047 6621 8097 |
| 1928 3436 4278 5462 6956 8484 | 1170 2781 4337 5183 6893 8654 |
| 2078 3473 4330 5484 6987 8772 | 1180 2836 4372 5204 6906 8718 |

| NALLANERAM MANI GAME THURSDAY DrawDate on:09/03/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:177 | DAY - MANI SERIES Dr No:36 |
| 1st Prize Rs.50000/- 335112 | 1st Prize Rs.50000/- 578418 |
| 2nd Prize Rs.7000/- 10463 | 2nd Prize Rs.7000/- 18045 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06472 28037 43292 49669 54988 | 13880 46735 53549 60000 62678 |
| 60881 75658 77013 85882 91462 | 64399 82504 86020 99199 99254 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0561 1242 6293 6927 7407 7607 7651 | 1289 1798 3249 3683 5462 6437 7736 |
| 9220 9228 9617 | 7879 8682 9124 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1047 1173 2346 7223 7653 8118 8121 | 1749 2317 3524 4779 4825 6452 6489 |
| 8129 8232 8675 | 8027 9134 9759 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 1933 3772 4905 6593 7952 9330 | 0147 1516 3056 5037 6929 8301 9133 |
| 0243 1962 3840 4993 6708 8054 9448 | 0226 1576 3176 5558 7010 8427 9177 |
| 0313 1994 3913 5141 6772 8080 9572 | 0256 1638 3713 5805 7086 8447 9236 |
| 0364 2046 4116 5145 7016 8146 9647 | 0657 1660 3810 5990 7417 8471 9241 |
| 0544 2228 4127 5374 7144 8152 9775 | 0722 1682 3875 6047 7476 8659 9316 |
| 0629 2249 4214 5462 7153 8154 9871 | 0781 2036 3878 6123 7543 8676 9459 |
| 0644 2580 4252 5535 7498 8235 9879 | 0790 2127 3968 6209 7575 8775 9775 |
| 0851 2614 4336 5582 7518 8352 9959 | 0928 2181 4200 6296 7685 8780 9841 |
| 0946 2672 4365 5646 7573 8385 9977 | 0945 2401 4342 6332 7733 8820 9928 |
| 1189 2841 4397 6027 7706 8421 9999 | 1010 2668 4510 6454 8015 8865 9991 |
| 1258 2939 4436 6160 7734 8477 | 1075 2699 4541 6628 8049 8899 |
| 1502 3302 4472 6298 7769 8879 | 1109 2712 4726 6706 8053 9024 |
| 1547 3479 4579 6326 7870 8901 | 1221 2804 4750 6823 8097 9060 |
| 1656 3639 4640 6568 7913 9012 | 1308 2891 4829 6864 8177 9079 |
| 1711 3709 4832 6584 7923 9153 | 1384 2966 4880 6895 8190 9122 |

| KUMARAN VISHNU FIRE THURSDAY DrawDate on:09/03/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:177 | DAY - VISHNU SERIES Dr No:177 |
| 1st Prize Rs.50000/- 844335 | 1st Prize Rs.50000/- 662646 |
| 2nd Prize Rs.7000/- 22712 | 2nd Prize Rs.7000/- 48424 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14485 15282 17587 45824 55523 | 00401 05222 15332 25082 25722 |
| 72179 74633 89246 98951 99840 | 31149 44716 54229 84951 87486 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0907 3051 4206 4560 5464 6967 7659 | 1390 1707 2645 3181 4053 4678 5273 |
| 8253 9220 9621 | 6559 7872 7897 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0249 2314 3477 3513 3557 4925 5379 | 0294 1919 2751 4435 4919 5295 5677 |
| 6655 7013 7294 | 6604 8326 9360 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0059 1744 2839 3850 5500 6825 8462 | 0186 1487 3229 4274 5439 6809 9018 |
| 0149 1894 2876 3915 5526 6896 8521 | 0262 1551 3269 4381 5572 6830 9131 |
| 0169 2058 2902 4157 5543 7103 8630 | 0310 1830 3428 4428 5600 6833 9181 |
| 0189 2145 2960 4232 5546 7188 8947 | 0476 1857 3680 4484 5639 6851 9208 |
| 0317 2148 2977 4356 5689 7226 9244 | 0554 1942 3685 4536 5676 6983 9257 |
| 0485 2233 3081 4475 5701 7349 9274 | 0590 2148 3718 4555 5809 7199 9271 |
| 0817 2526 3098 4497 5742 7669 9436 | 0680 2154 3752 4796 5824 7205 9282 |
| 0876 2540 3140 4557 5809 7794 9753 | 0704 2313 3872 4821 5984 7332 9420 |
| 0987 2542 3207 4585 5841 7866 9958 | 0715 2540 3887 4830 6017 7557 9774 |
| 1023 2606 3438 4682 6018 7890 9973 | 0889 2547 3963 4978 6050 7822 9844 |
| 1254 2627 3495 4868 6024 8125 | 0927 2702 4100 5010 6279 7833 |
| 1533 2644 3582 4897 6087 8202 | 1081 2713 4126 5052 6338 7987 |
| 1568 2781 3594 4904 6520 8365 | 1249 2721 4163 5099 6449 8349 |
| 1591 2802 3713 5127 6618 8373 | 1298 2814 4187 5149 6469 8551 |
| 1617 2836 3734 5172 6778 8422 | 1333 2826 4218 5265 6641 8898 |

| SWARNALAXMI LION SILVER THURSDAY DrawDate on:09/03/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:177 | DAY - LION SERIES Dr No:36 |
| 1st Prize Rs.50000/- 173834 | 1st Prize Rs.50000/- 315130 |
| 2nd Prize Rs.7000/- 51245 | 2nd Prize Rs.7000/- 94392 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16381 16789 27320 38449 49131 | 15586 26531 37355 37944 48546 |
| 51808 62914 73712 84894 95640 | 59301 59930 61926 72648 83930 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0784 1036 1094 3787 4611 5870 5895 | 2022 2309 3169 3295 6014 7302 7827 |
| 6269 8057 8373 | 7831 8353 8414 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0624 1177 3003 4236 4810 4963 5354 | 1937 2218 3061 3101 4830 8341 9351 |
| 7137 8190 8285 | 9628 9781 9959 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1178 2879 4925 5898 7379 8944 | 0028 1413 3506 4947 6572 8220 9297 |
| 0024 1317 3148 5011 5986 7734 9057 | 0064 1521 3517 4971 6643 8287 9307 |
| 0244 1574 3368 5018 6006 7884 9066 | 0165 1603 3730 5146 6784 8322 9525 |
| 0270 1628 3571 5115 6198 8003 9075 | 0557 1906 3774 5228 7167 8361 9600 |
| 0500 1721 3830 5120 6305 8039 9345 | 0583 2334 3876 5360 7196 8382 9626 |
| 0680 1878 3904 5246 6327 8092 9363 | 0712 2397 4058 5515 7220 8453 9627 |
| 0707 1915 3996 5282 6606 8110 9537 | 0754 2554 4239 5533 7230 8470 9868 |
| 0768 2190 4035 5346 6663 8145 9606 | 0796 2789 4311 5723 7356 8534 9960 |
| 0802 2207 4123 5381 6712 8187 9634 | 0800 2956 4322 5940 7419 8663 9980 |
| 0876 2353 4462 5579 6803 8648 9786 | 0910 3033 4424 6142 7482 8717 9994 |
| 0936 2421 4517 5654 6841 8652 | 0963 3065 4538 6332 7548 8837 |
| 0938 2483 4535 5701 7013 8699 | 1058 3292 4716 6365 7724 8954 |
| 0943 2583 4637 5736 7115 8761 | 1117 3336 4763 6380 7813 9007 |
| 0986 2600 4691 5738 7267 8783 | 1231 3393 4881 6421 7847 9046 |
| 1014 2795 4913 5844 7312 8854 | 1335 3471 4942 6505 7852 9262 |

# ఎవర్‌గ్రీన్ రంగం ఇంజినీరింగ్

**- సృజనాత్మకతతో అపార ఉపాధి అవకాశాలు**

**- వెల్లూరు విట్ డీన్ ఆచార్య రమేష్‌బాబు**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజ అవసరాలు తీర్చేలా విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని వెల్లూరు( తమిళనాడు)లోని విట్ స్కోప్ డీన్ ఆచార్య కె.రమేష్‌బాబు సూచించారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం' రీసెంట్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటింగ్ టెక్నాలజీస్' అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఆచార్య రమేష్‌బాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది ఎవర్‌గ్రీన్ రంగంగా నిలుస్తుందన్నారు. ఈ కోర్సు దశాబ్దాల నుంచి మనుగడ సాగిస్తుందన్నారు. విద్యార్థులు, నైపుణ్యంను, సృజనాత్మకతను పెంపొందించు కోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అనేది నిరంతరం ఉంటుందని దానిలో వచ్చే మార్పులను అవగాహన చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోడైతే కంప్యూటర్ సైన్స్‌లో ఉన్నతంగా రాణించవచ్చునన్నారు. ప్రస్తుతం ఉన్న ఐఓటి, బ్లాక్‌చైన్, బయో ఇన్ఫర్‌మేటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ వంటి కోర్సులకు అధికంగా డిమాండ్ పెరుగుతుందన్నారు. వాటిపై నాలెడ్జ్ సాధించిన వారికి అపార ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. వీటిల్లో వచ్చే వేతనాలు సైతం అత్యధికంగానే ఉంటాయని పేర్కొన్నారు. దీనికి కారణం వ్యాపార, ఉత్పత్తి రంగాల్లో రోజుకో క్రొ ఆవిష్కరణ వస్తుందన్నారు. కొత్త కొత్త ఉత్పత్తి వినియోగదారుల ముందు ఉంటోందని పేర్కొన్నారు. వీటి తయారీ వెనుక ఎంతో శ్రమ, పరిశోధన ఇమిడి ఉంటాయని వాటికి సంబందించిన రీసెర్చ్ అ ండ్ డెవలప్‌మెంట్ నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ మానవ మేథస్సుతోనే సాంకేతికత వృద్ధి చెందుతుందని అవసరాలకు తగినట్లుగానే సాంకేతికతను వినియోగించుకోవాలని సూచిం చారు. వాటికి బానిసలుగా కాకూడ దన్నారు. వర్సిటీలో విద్యనబ్యసిస్తున్న విద్యార్థులు ఉద్యో గాలతో వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నా మన్నా రు. అందులోబాగంగా నిరంతరం ఆయా రంగా ల్లో నిష్ణాతులైన వారిని ఆహ్వానించి సదస్సులు నిర్వహిస్తున్నామని, వాటిపై అవ గాహన పెంచుతున్నా మన్నారు. ఇటువంటి కార్యక్రమా లను విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఏదైనా కష్టపడితే సాధించవచ్చు అంటారు కానీ అందులో ఇష్టం కూడా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఆదిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించి ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలి

**- ఓటర్ స్లిప్‌తోపాటు గుర్తింపు కార్డు తప్పనిసరి - ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ - రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి**



**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో :** ప్రిసైడింగ్ అధికారులు ఈనెల 13వ తేదిన జరిగే శాసనమండలి ఎన్నికల నిర్వహణకి సంబంధించి నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ప్రిసైడింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులకు నిర్వహిస్తున్న రెండవ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రిసైడింగ్ అధజకారులు ఎన్నికల నిర్వహణకు సంబంధజంచిన మెటీరియల్‌లోని అంశాలను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలోనే అధికారులు తమకున్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల మెటీరియల్ తీసుకుని వెళ్లే సమయంలో వారికి అందిస్తున్న మెటీరియల్‌ని రిసెప్షన్ కౌంటర్‌లోనే సరి చూసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రిసైడింగ్ అధికారులతోపాటు ఇతర సిబ్బంది సైతం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్లలోనూ మైక్రో అబ్జర్వర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది ముందురోజే పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారన్నారు. కాబట్టి వారు వారి పోలింగ్ కేంద్రాల్లోనే ఉండాలని, ఎక్కడ బయట తిరగరాదని తెలిపారు. ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఎక్కడ ఉంచాలో చూసుకోవాలని అక్కడ తగిన వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉదయం ఏడున్నర గంటలకల్లా పోలింగ్ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాలకు పంపాలని అభ్యర్థులకు చెప్పడం జరిగిందన్నారు. అంతకు ముందే పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని విధాలా సన్నద్ధమై ఉండాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు వచ్చాక వారికి బాలెట్ బాక్సులు చూపించి, ఖాళీగా ఉందని ధ్రువీకరించి, డిక్లరేషన్‌లో వారితో సంతకం తీసుకుని సీల్ చేయాలన్నారు. ఈ నెల 13వ తేది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఆ రోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత వచ్చే ఓటర్లను అనుమతించాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో అంతలోపు క్యూలో నిలబడి ఉన్న ఓటర్లకు టోకెన్లు ఇచ్చి వారికి మాత్రమే ఓటింగ్‌కు అనుమతించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా, ఎలోటు వేయాలో తెలిపే పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లుఓటర్ స్లిప్పుతోపాటు ఎన్నికల కమిషన్ గుర్తింపు కార్డును కూడా తప్పనిసరిగా తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఓటు వేయడం కోసం రెండు కాంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్స్ ఒకటే ఉంటుందన్నారు. ఓటర్ కంపార్ట్‌మెంట్‌కి వెళ్లి తనకు నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యత క్రమంలో అంకెలు వేసి, బ్యాలెట్ పేపర్‌ను సక్రమంగా మడిచి బ్యాలెట్ బాక్సులోకి వేయాల న్నారు. ఓటు పోలింగ్ కేంద్రంలోని వచ్చే టప్పుడు తనతోపాటు సెల్‌ఫోన్ తీసుకు రాకూడదని తెలిపారు. పిఓ ఇచ్చిన పెన్‌తో బ్యాలెట్ పేపర్‌లో ప్రాధాన్యత అంకెలను వేసి తిరిగి ఆ పెన్నును అధికారికి అప్పగించేలా సిబ్బంది తగిన జాగ్రత్త వహించాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సీలింగ్, ఇతర మెటీరియల్ ప్యాకింగ్ చేసుకోవాలన్నారు. అలాగే బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్ అకౌంట్, పిఓ డైరీ, సక్రమంగా సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్లు ఎన్ని ఉన్నాయి..? ఎన్ని వాడారు.. వాడనివి ఎన్ని పరిశీలించి బ్యాలెట్ పేపర్ అకౌంట్‌తోపాటు సరి చూసుకోవాలన్నారు. పిఓ డైరీ సక్రమంగా పూరించి ఉండాలన్నారు. ఫార్మాట్‌లన్ని సక్రమంగా పూరించాలన్నారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్, ఎన్నికల శిక్షణ అధికారి నరసింహారెడ్డి, ఎన్నికల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, డిఆర్‌ఓ గాయత్రిదేవి, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డీఓలు ఏ.నిశాంత్‌రెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రగతికి ఆర్థిక క్రమశిక్షణ దోహదం

**- ఏఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** ఆయా దేశాల అభివృద్ధిలో ఆర్థిక ప్రగతే కీలకంగా ఉంటుందని, ఆర్థిక క్రమశిక్షణ కలిగిఉంటే ఏదేశమైనా అభివృద్ధిలో పయనిస్తుందని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో' 75ఏళ్ళ భారతదేశ ఆర్థిక వ్యవస్థ -ఆర్థికవృద్ధి- పంపిణీ సమన్యాయం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ నేటి సమాజంలో సామాజిక సమన్యాయం చూడాలంటే అది కేవలం ఆర్థిక సమన్యాయంతోనే సాధ్యమౌతుందన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాన్ని పెంపొందిండానికి పటిష్టమైన ఆర్థిక విధానం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన నిష్పత్తిలో కనీస అవసరాలను పెంపొందించడమే సమన్యాయ పంపిణీ లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఇటువంటి ప్రక్రియ విఫలం చెందితే దాని దుష్పరిణామాలు సమాజంపై పడతాయన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్తలు జాన్‌రాల్స్, రాబర్ట్ నాజిక్‌లు స్వేచ్ఛాయుత ఆస్తిహక్కు సమన్యాయం పంపిణీలో ఒక భాగమేనని అభిప్రాయపడ్డట్లు పేర్కొన్నారు.

భారతప్రభుత్వం ఎగుమతులను పెంచి దిగుమతులను తగ్గించుకోవడం ద్వారా కోవిడ్ కారణంగా క్షీణించిన దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు చేసిన ప్రయత్నాలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని వివరించారు. కీలకోపన్యాకులుగా పాల్గొన్న భువనేశ్వర్‌లోని బిర్లా గ్లోబల్ వర్సిటీ పూర్వ వీసి ఆచార్య సుధాకర్ పాండా మాట్లాడుతూ ఆర్థిక ప్రణాళికల అమలుతోనే భారతదేశ అభివృద్ధి మెరుగుపడుతూ వస్తున్నదన్నారు. కరోనా వంటి సమయంలో దేశంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి విద్యా వైద్య, ఆర్థిక రంగాల్లో తన సత్తాను చాటిందన్నారు. 75ఏళ్ళ నుంచి ప్రభుత్వాలు ఆర్థిక ప్రణాళికలను రూపొందిస్తూ అభివృద్ధి సాధిస్తూ వచ్చాయనా న్నరు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పంచవర్ష ప్రణాళికలను రూపకల్పన చేశారని గుర్తుచేస్తూ అందులో వ్యవసాయం, పరిశ్రమలు వంటి వాటిని అభివృద్ధి చేసుకుంటూ వచ్చారన్నారు. ఇందిరాగాంధీ హయాంలో బ్యాంకులను సామాన్యులకు అందుబాటులో ఉంచాలని జాతీయీకరణ చేశారన్నారు. ఎన్‌డిఏ హయాంలో వాజ్‌పేయి, మోడిలు మేక్‌ఇన్




బిర్లా గ్లోబల్ వర్సిటీ పూర్వ వీసి ఆచార్య సుధాకర్ పాండాను సన్మానిస్తున్న ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, జన్‌ధన్ యోజన వంటి వాటిని అమలుచేశారన్నారు. సదస్సు డైరెక్టర్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి, సిడిసి డీన్ ఆచార్య కమిడి మధుబాబు మాట్లాడుతూ సదస్సులో ఎంచుకున్న లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, పాలకమండలి సభ్యులు ఆచార్య సరస్వతీ రాజుఅయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చెన్నాయుడు సమావేశంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం



**కర్నూలు న్యూసిటీ, మార్చి 9, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన అచ్చెంనాయుడు సమావేశంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం ఏర్పడిందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఈసందర భ్ంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చెంనాయుడు మాట్లాడుతూ పట్టభద్రుల తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని ఖచ్చితంగా గెలిపించాలని ఆయన కోరారు. జిల్లాల వారిగా పర్యటనలు నిర్వహించి ముఖ్యమైన నాయకులు కలిసి వారి అభిప్రాయాలు సేకరించి దిశనిర్దేశనం చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ముందుండి సహకరించాలని జగన్ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత ్సరాలు అయినా ఇంతవరకు ఎన్నో వాగ్దానాలు నేరవేర్చలేదని ఈ విషయాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం నింపి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయానికి దోహదపడేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులకు, యువతను మోసపూరిత వాగ్దానాలుచేసి మభ్యపెట్టిందన్నారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిటి నాయుడు, ఎన్‌ఎండి ఫరూక్, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, మాజీ ఎమ్మెల్యేలు బిసి జనార్థన్‌రెడ్డి,బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి, ఏరాసు ప్రతాపరెడ్డి, జయనాగేశ్వర్‌రెడ్డి, అకెపోగు ప్రభాకర్, గౌరుచరితారెడ్డి, తిక్కారెడ్డి, సుజాతమ్మలు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతో వైసీపీకి కనువిప్పు కలగాలని పేర్కొన్నారు.



గురుదక్షిణామూర్తి ఉత్సవం దృశ్యం

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు

## పారవశ్యంలో భక్తులు

### కిట కిట లాడిన ఆలయం

**శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్వితత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:** ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్,శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజ రైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# టిటిడికి ఐడిబిఐ బ్యాంకు బ్యాటరీ వాహనం విరాళం



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు... వడ్డీకాసుల వేంకన్న దర్శనార్థమ్ కలియుగవైకుంతమ్ తిరుమలకు వచ్చే వృద్ధులు, దివ్యాంగ భక్తుల రవాణాకు వీలుగా బ్యాటరీ వాహనాన్ని ఐడిబిఐ బ్యాంకు విరాళంగా అందించింది. ఆ బ్యాంకు ఛైర్మన్ రాకేష్‌శర్మ 7.67లక్షల రూపాయలు విలువైన 6 సీట్లు కలిగిన బ్యాటరీ వాహనాన్ని ఆలయం ముందుకు తీసుకువచ్చారు. ఈ వాహనానికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఐడిబిఐ బ్యాంకు ఛైర్మన్ శర్మ పూజలు చేశారు. అనంతరం వాహనతాళాలను డిఐ జానకిరామిరెడ్డికి అందజేశారు.

# 'శోభకృత్' ఉగాదికి దివ్యదర్శనం టోకెన్లు!

**- ఎలాంటి దర్శన టిక్కెట్లు లేకుండా కాలినడక భక్తులకే అవకాశం**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దాదాపు మూడుసంవత్సరాల క్రిందట కరోనా వైరస్ లాక్‌డౌన్‌తో ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని దర్శనార్థమ్ కాలినడకన విచ్చేసే భక్తులకు రద్దయిన "ఎదివ్యదర్శనం"టోకెన్లు పునరుద్దరించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇందుకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తూ, ఆఫ్‌లైన్‌లోగానీ,ఆన్‌లైన్‌లో గానీ ఎలాంటి దర్శన టిక్కెట్లు,టోకెన్లు లేకుండా తమ మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వచ్చే భక్తులకు ఈ టోకెన్లు అవకాశం కలగనుంది. ఇప్పటికే రోజువారీగా ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 25వేలు, ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో రద్దీలేని రోజుల్లో రోజుకు 15వేల సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు, వారాంతం, రద్దీరోజుల్లో రోజుకు 25వేల టోకెన్లు కేటాయిస్తున్నారు. ఈ టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులు తమ దర్శన సమయానికి రెండు గంటల ముందు తిరుమలకు చేరుకుంటే నాలుగైదు గంటల్లోపే ఏడుకొండలస్వామి దర్శనం సంతృప్తిగా చేసుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇదేగాక ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు,సిఫార్సులేఖలపై ఆఫ్‌లైన్‌లో ఏరోజుకారోజువి 300 రూపాయలు ప్రత్యేక దర్శన టిక్కెట్లు, వృద్ధులు, దివ్యాంగులకు దర్శన టోకెన్లు తదితరాలు కలిపి మరో ఐదువేలమంది వరకు భక్తులు వస్తున్నారు. ఇవేవీ కూడా దొరకని సామాన్యభక్తులకు ,తమ కష్టాలు తీరాయనో, తమ ఆపదలు తొలగిపోయాయని ముడుపుకట్టి కాలినడకన వచ్చే భక్తులకు ప్రత్యేకంగా ఎలాంటి దర్శన టోకెన్లుగానీ, టిక్కెట్లు లేనివారికి"ఎదివ్యదర్శనం"టోకెన్లు జారీచేయాలనేది టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలోచన. దీనివల్ల సామాన్యభక్తులు మరికొంతమంది వరకు అదనంగా ఈ దివ్యదర్శనంలో స్వామివారిని దర్శించుకునే వీలుకలుగుతుంది. వీరికి వైకుంతమ్ 1 క్యూకాంప్లెక్స్‌లోనుంచి ప్రవేశం కల్పిస్తారు.

**దివ్యదర్శనం"పై పలువురు భక్తుల ఆసక్తి!** 2020 వ సంవత్సరానికి ముందు (కరోనా వైరస్ లాక్‌డౌన్‌కు ముందు)పరిస్థితుల్లో తిరుమలకు వచ్చే భక్తులకు పలురకాలుగాదర్శనాల టిక్కెట్లు అమలయ్యేవి. అంతేగాక ఈ టిక్కెట్లపై లడ్డూప్రసాదాల జారీ కూడా రకరకాలుగా ఉండేది. దీనివల్ల కంపార్టుమెంట్లలో గంటలుగంటలు సామాన్యభక్తులు వేచివుండేవారు. వీరికి అప్పట్లో 4 లడ్డూలను 70రూపాయలకే అందించిన సందర్భాలు ఉన్నాయి. ఇంకా కాలినడకన వచ్చిన "ఎదివ్యదర్శనం"టోకెన్లు కలిగిన భక్తులకు 40రూపాయలకే 2లడ్డూలు అందుకున్నారు. అంతేగాక దర్శన సమయం కూడా కొండపైకి చేరుకున్న రెండుమూడుగంటల్లోపే ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శనం చేసుకునేవారు. ఈ దివ్యదర్శనంలో భక్తులు కేవలం లడ్డూలకోసమే నడచివచ్చేవారనే విమర్శలు అప్పట్లో వెల్లువెత్తాయి. అయితే చివరకు టోకెన్లు రద్దుచేసినా కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య మాత్రం తగ్గలేదు. ఆ తరువాత టిటిడి పాలకమండలి తీసుకువచ్చిన సంస్కరణలు, మార్పులతో తిరుమలకు వచ్చిన అన్ని దర్శనాల భక్తులకు ప్రతిఒక్కరికీ ఒక ఉచితలడ్డూ అందజేయాలని నిర్ణయం తీసుకుని ప్రస్తుతం అమలవుతోంది.అయితే కరోనా లాక్‌డౌన్ తరువాత ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అన్ని దర్శనాలు పున:ప్రారంభించడం, దేశవిదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఈ నేపథ్యంలో దివ్యదర్శనం టోకెన్లు జారీచేయాలని పలువురు భక్తులు "ఎడయల్ యువర్ ఇఒ"కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా సానుకూలంగానే స్పందించారు. సామాన్యభక్తులకు వీలైనంత వరకు సాధ్యమైన సదుపాయాలు కల్పించే దిశగానే ఆయన పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతున్నారు. ఈ సమయంలో టోకెన్లు జారీపై సమగ్ర నివేదిక తయారుచేసి, విధివిదానాలు ఖరారుచేస్తామని వెల్లడించారు. ఎలాంటి దర్శనం టిక్కెట్లు, టోకెన్లు లేకుండా తిరుమలకు వచ్చేభక్తులకే ఈటోకెన్లు జారీచేసేలా టిటిడి యాప్‌లో సాఫ్ట్‌వేర్ రూపొందించే దిశగా చూస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా 22వతేదీ తెలుగునూతన సంవత్సరం శోభకృత్ ఉగాది పర్వదినం ముందుగానీ ఆ రోజునుంచిగానీ అమలయ్యే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో ఎలక్షన్లు అన్నీ సెలక్షన్లే!

**- అధికారులు వైఎస్సార్సీ అనుచరులుగా మారిపోయారు**

**- కనీసం ఎమ్మెల్సీ ఎన్నికలైనా పారదర్శకంగా జరగనివ్వండి**

**-కలెక్టర్‌కు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి వినతి**




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 9 ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు జరిగిన ఎన్నికలను ఎలక్షన్లుగా కాకుండా కేవలం సెలక్షన్లుగా చేసుకుని గెలిచామని జబ్బలు చరుచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గతంలో తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలు,తరువాత జరిగిన పార్లమెంట్ ఉప ఎన్నిక,అలాగే టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో వేలాది దొంగ ఓట్లు సృష్టించి,రిగ్గింగ్ చేసుకుని గెలిచారని దుయ్యబట్టారు.సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు వైసిపి ప్రభుత్వానికి తాము సహచరులమని మరచిపోయి అనుచరులుగా మారిపోయారని ఆరోపించారు.గతంలో వైఎస్ఆర్ సిఎంగా ఉన్న సమయంలో ఈ విధంగా చేసినందుకే ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు జైలుకు వెళ్లారు.ఆ సంఘటన ఇప్పుడు పునరావృతం అవుతుందని అన్నారు.గతంలో పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ పక్క జిల్లాల నుండి వేలాది మంది దొంగ ఓటర్లను బస్సుల్లో తిరుపతిలో దింపి అధికారులను,పోలీసులను వారి తొత్తులుగా మార్చుకుని ఏ విధంగా అయితే దొంగ ఓట్లు వేసుకుని గెలిచారో,అదే పరిస్థితి నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొనసాగుతోంది.దీనికి నిదర్శనమే ఖాళీ స్థలంలో 10 ఓట్లు నమోదు,వైసిపి కార్యాలయంలో 36 దొంగ ఓట్లు,ఒకే ఓటరు కానీ..అతనికి తండ్రులు 11 మంది.ఇలా చిత్ర విచిత్రంగా ఆటో డ్రైవర్లు,తోపుడు బండ్లపై కూరగాయలు అమ్మేవారు కూడా పట్టభద్ర ఓటర్లేనని ఎద్దేవా చేశారు.ఎలాగైనా ఎమ్మెల్సీ స్థానాలన్నీ తామే కైవసం చేసుకోవాలని అధికార పార్టీ అడ్డదారులు తొక్కడం సిగ్గుచేటన్నారు.రాష్ట్రంలో ఐపిసి సెక్షన్లు పనిచేయడం లేదని,కేవలం వైసిపి సెక్షన్లు మాత్రమే పని చేస్తున్నాయన్నారు.వాలంటీర్లు ప్రజల కోసం కాకుండా కేవలం వైసిపి నాయకుల కోసం జగనన్న సైన్యంలా పనిచేస్తున్నారని మండిపడ్డారు.దొంగ ఓట్లను నిర్మూలించి,దానికి సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నేడు కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తామన్నారు.ప్రజలకు ఇవి చేశాం,రాష్ట్రంలో పెట్టుబడులు,కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని ఓట్లు అడగాలి.కానీ చేసింది చెప్పుకోవడానికి ఏమీ లేదు కాబట్టే ఈ విధంగా అధికార వైసిపి అడ్డదారుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని ఛీత్కరించారు.

వార్త

ప్రతిభ, ప్రావీణ్యం, మేధస్సు అనేవి ఎప్పటికయినా బయటపడతాయి.

-సిమ్మన్స్

# ప్రజారోగ్య రక్షణ అందరి బాధ్యత!

ఏవరిగోల వారికి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే కొందరు నేతలు రాజకీయాల్లో మునిగితేలుతున్నారు. దేశంలో డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతో పాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా తెలుగు రాష్ట్రాలతోసహా అనేక ప్రాంతాల్లో హెచ్3ఎం2 అనే కొత్తరకం వ్యాధి విస్తరిస్తున్నది. విషజ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లునొప్పుల లక్షణాలతో కొన్ని వారాలపాటు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. కొవిడ్ తరహాలోనే ఇదికూడా తుంపర్ల ద్వారా వ్యాపించే వైరస్ అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వల్పస్థాయిలో మ్యుటేషన్‌లు జరగడంతో కేసులు వస్తున్నాయని ప్రధానంగా రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఇది సోకే ప్రమాదం ఉన్నదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే స్వైన్‌ఫ్లూ ఇతర వ్యాధులతోపోలిస్తే ఈ వ్యాధి ప్రభావం ఎక్కువని నిరంతరం దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు, వికారం, వాంతులు, గొంతునొప్పి, విరేచనాలు దీనిలక్షణాలని వారు పేర్కొంటున్నారు. కొవిడ్ తీవ్రతతగ్గడంతో దేశంలో అధికశాతం ప్రజలు మాస్కులు వాడడం లేదని ఈ కారణంగా ఈవ్యాధి వ్యాప్తి చెందడానికి అవకాశం ఉందని వారంటున్నారు. ఇక కొవిడ్ తగ్గినట్టుగా కన్పించినా క్రమేపీ విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. గత మూడు వారాలుగా కొవిడ్ కేసులు పెరిగినట్లు అధికార వర్గాలే వెల్లడించాయి. గత మూడు వారాలుగా దేశంలో కొవిడ్ కేసులు దాదాపు పంతొమ్మిదివందలకు పైగా నమోదైనట్లు అధికార రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. వారవారానికి పెరుగుతున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో మళ్లీ కొవిడ్ నిబంధనలను అమలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి. ఈ నెల పదినుండి వెయ్యి జ్వర నిర్ధారణ శిబిరాలను నిర్వహించాలని రెండువందలమొబైల్ క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నది. ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. కేన్సర్ విస్తరణ ఆందోళనకరంగా తయారవుతున్నది. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరూ అని తేడాలేకుండా అందరూ బలైపోతూనే ఉన్నారు. ఆశక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. అన్నిటికంటే ఇటీవల పెరిగిపోతున్న హృద్రోగ సమస్యలు ఇరవైఏళ్ల యువకుల ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. కొవిడ్‌ను తగ్గించుకోవడానికి వాడిన మందుల ప్రభావంతో ఈ గుండెజబ్బులు వస్తున్నాయని కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నో కొత్త మందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాల్ చేస్తూ ఎప్పటికప్పుడు కొత్తకొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. అవి ఎందుకు వస్తాయో, ఎలావస్తాయో చెప్పలేని పరిస్థితి. ఇక సీజన్ మారినప్పుడల్లా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల రోగాలు ప్రబలిపోతున్నాయి. ఈ వ్యాధులు సోకిన లక్షీప్రసన్నుల సంగతి ఎలావున్నా మధ్య తరగతి, ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించే వారి పరిస్థితి దారుణంగా ఉంది. ఒకటి, రెండు రోజులు కాదు. వారాలా తరబడి ఇంటికే పరిమితం కావాల్సి వస్తున్నది. ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్3 ఎం2 వ్యాధి జ్వరం, గొంతునొప్పులతో అల్లాడిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని చెప్పొచ్చు. పెద్దపెద్ద రోగాల సంగతి అటుంచి చిన్నవ్యాధులకు వాడే సూదిమందు, మందు బిళ్లలు కూడా ప్రభుత్వ వైద్యశాలలో దొరకడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి కొంతమేరకు మెరుగ్గా కన్పించినా దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రధానంగా మారుమూల గ్రామాల్లో ఆందోళనకరంగానే ఉంది. అవసరం మేరకు సిబ్బంది ఉండరు. డాక్టర్లు ఉండరు. సమీక్షలు లేవు. పర్యవేక్షణలు లేవు. దీనికితోడు పారామెడికల్ సిబ్బంది కొరత అన్నీ కలిపి గ్రామీణ రంగంలో ప్రజారోగ్యాన్ని పతనాంచుకు చేరుస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో కూడా పనిచేయించుకోలేని స్థితిలో పాలకులు ఉన్నారనేదివాస్తవం. అసలు నిబంధనల ప్రకారం మౌలిక వసతులు, ప్రజారోగ్యవిషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల్లో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నట్లు వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చలేం. గతంలో గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వారికి సోకుతున్న వ్యాధుల గురించి వివరాలు సేకరించి కొన్ని మందులు కూడా ఇచ్చేవారు. ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి సిబ్బంది కూడా గ్రామాలకు వెళ్లే పరిస్థితిలో లేరు. చాలావరకు పట్టణాలకు, వాటి పరిసర ప్రాంతాలకు పరిమితమయ్యారు. అందుకే వ్యాధుల తీవ్రత గూర్చి ప్రభుత్వానికి సమగ్రమైన సమాచారం లేకుండాపోతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. రోగులకు సకాలంలో చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ జ్వరాలకు మూలకారణాల్లో ప్రధానమైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంచినీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పంచాయతీరాజ్, పురపాలక శాఖలు పారిశుద్ధ్య విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అంతేకాదు ప్రజారోగ్యం సంరక్షణ బాధ్యత పాలకులపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదు.



అంబేద్కర్

పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.



బెంజమిన్ డిజ్రాయిలీ

# ప్రజావాక్కు



## ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ)చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతనసవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ధరలననుసరించి కేంద్రప్రభుత్వం ప్రకటించినట్టు రాష్ట్ర ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వెంటనే డిఏ, ఇతర బకాయిలు, రాయితీలు చెల్లించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## సెట్ పరీక్షలను వాయిదా వేయాలి

ఇటీవలికాలంలో ఒకే తేదీలలో అనేక రకాల పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ విధానం వల్ల అష్టకష్టాలు పడి దరఖాస్తులకు ఫీజులు చెల్లించిన అభ్యర్థులు అన్ని పరీక్షలకు హాజరు కాలేక ఏదో ఒకపరీక్షకు మాత్రమే హాజరవుతూ విభిన్న అవకాశాలను ఉన్నపలంగా కోల్పోతున్నారు. ముఖ్యంగా జాతీయస్థాయి పరీక్షలకు తేదీలు ప్రకటించక ముందే రాష్ట్రస్థాయి పరీక్షల తేదీలను ఆయా సంస్థలు ప్రకటించడం వల్ల ఒకే తేదీలలో అనేక పరీక్షలు నిర్వహించాల్సి రావడం అనేది ఆయా పరీక్షల నిర్వహణకు ప్రధాన అవరోధంగా సుస్పష్టంగా కనిపిస్తుంది. ఈ కోవలోనే ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్షలతేదీలను జాతీయస్థాయిలో నిర్వహించే జాతీయ అర్హతా పరీక్ష నిర్వహణ తేదీలు వెలువడక ముందే ప్రకటించడం వల్ల నేడు సెట్, నెట్‌పదవ ఫేస్ పరీక్షలు సరిగ్గా ఈ నెల 14, 15 తేదీలలో ఏకకాలంలో జరగనున్నాయి.

-జె.జె.సి.పి. బాబూరావు, హైదరాబాద్

## వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మన దేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులుచేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం.

సి.రాధాకృష్ణ, కర్నూలు

## కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటుచేసుకునేలా చూడాలి. అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు వంటి చోట్ల వ్యర్థజలాన్ని అక్కడే శుద్ధి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి. మ్యాన్‌హోళ్ల వంటి వాటిని శుభ్రం చేయడానికి బండికూట్ వంటి రోబోలను విరివిగా వినియోగించాలి. బయో టాయిలెట్లు వంటి సాంకేతికతను ఆచరణలోకి తేవాలి. అందుకు ప్రభుత్వాలుతగినంత నిధులు కేటాయించాలి. అలాగే సఫాయి కర్మచారీల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి, వారికి తగిన జీవనోపాధి కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతర రాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు. ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. పాలకులు కల్లబొల్లి కబుర్లు చెప్పడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## కొత్త పంచాయతీలకు గూడు కరవు

కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటు కేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలాఅంగన్‌వాడీ సెంటర్‌లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేనా?

**ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం**

మల్లాడి శ్రీనగేష్

బాలల భవిష్యత్తు, అభివృద్ధి తరగతి గదిలోనే నిర్మించబడుతుంది. కనుక దానికి సంబంధించిన నైపుణ్యాలను ఉపాధ్యాయులకు ఏర్పరచాలని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. బాలల్లో పెంపొందించాల్సిన శారీరక మానసిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని అభ్యసన ప్రక్రియలు రూపొందించడం, దీనికితోడు కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో విద్యతో పాటు వినోదం, ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థి సంచరించడానికి, విద్యను అభ్యసించడానికి కావాల్సిన మరిన్ని భద్రత అంశాలు జోడించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, భవిష్యత్తరాల బాగోగులు సమాజంపైనే ఆధారపడి ఉంటుందని అందరికీ తెలుసు. ఎందుకంటే ఒక ఉపాధ్యాయుడు అన్ని విషయాలలో కేంద్రీకరించడం కష్టతరం. ఉపాధ్యాయులను సమాయత్తం చేయడానికి, పాఠశాలలు, ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగించేలా చూడడానికి ముందస్తు ప్రణాళికలు, అదనపు నిధులు చాలా అవసరం. ఇవన్నీ సమపాళ్లల్లో సమకూరితే, పిల్లల్లో ప్రజ్ఞ, వికాసం, చింతన, సాంఘిక, ఉద్వేగ వికాసం వంటి విషయాలలో ప్రేరణ ప్రభావంతోపాటు మార్గదర్శకత్వంలో పిల్లల సామర్థ్యాలను, అభిరుచులను గుర్తించి వారి సామర్థ్యాలను వెలికి తీయడానికి తగిన వ్యూహాలను పాఠశాల యాజమాన్యాలు రచించుకోవాలి. బడిఈడు పిల్లలనందరిని బడివైపు మళ్లించడానికి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, ఆడపిల్లలు, దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వసతులుఏర్పాటుకు కృషి చేయడం అందుకు పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడం వంటి ముఖ్యమైన అంశాలు పాఠశాల యాజమాన్యమే కాదు సమాజంలోని అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. పిల్లల ఆరోగ్యసంక్షేమం, పాఠశాలలో ఎక్కువ వనరులను సమకూర్చి అన్ని పాఠశాలల అభ్యసనా సామర్థ్యాలను పరిపుష్టి చేయడానికి ఒక చక్కని వాతావరణం ఏర్పాటు చేయడం. అనగా అన్ని పాఠశాలల చైల్డ్ ఫ్రెండ్లీ పాఠశాలలుగా తీర్చి దిద్దబడడానికి సమాజం బాధ్యత ప్రధానమైనది. అంతేకాక చదువు విషయంలో బాలురు లేదా బాలికలు అనే వివక్ష లేకుండా అందరికీ పాఠశాల విద్య అందేలా తల్లిదండ్రులను ఒప్పించడంలో, బాలల చదువు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడంలో సమాజంలో అందరితోపాటు స్థానిక సంస్థల పాత్ర కూడా ప్రధానమైనది. దీనితోపాటు పిల్లలు పాఠశాలలో చేరిన తర్వాత వారు తప్పక పాఠశాలకు వెళ్లేలా అజమాయిషీ చేయడం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, సురక్షిత వాతావరణాన్ని సమకూర్చడం అందరి బాధ్యత. పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రులు, సమాజం, ఉపాధ్యాయులు, ప్రభుత్వం అందరూ ఉమ్మడిగా కలిసి పనిచేయాలి. పిల్లలను పాఠశాలకు పంపించడమేకాదు వారికి కావలసిన సౌకర్యాలు సమకూర్చడంతోపాటు పిల్లల అభ్యసన కూడా ప్రధాన బాధ్యతగా గుర్తించి పాఠశాల ప్రతి విద్యార్థి తగరతి వారీ విద్యా సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులతోపాటు వారి కృషికి తల్లిదండ్రులు, సమాజం, యువత తమవంతు సాయాన్ని, పాత్రను తప్పక పోషించాలి. పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి విద్యార్థుల తరగతివారీ అభ్యసనా సామర్థ్యాలు సాధించడానికి సమాజం, తల్లిదండ్రుల పాత్ర చాలాప్రధానమైనది. ఎందుకనగా నాణ్యమైన విద్యఅంటే అందరికీ సమాన స్థాయిలో ఎటువంటి వివక్ష లేకుండా అనగా కుల, మత, వర్గ, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద గ్రామ, పట్టణ, సామాజిక వ్యత్యాసం,



దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడం కోసం ప్రతిపాఠశాల ఒక ప్రత్యేక ప్రణాళికతో కృషిచేయాలి. ఈ ప్రయత్నంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీలో భాగస్వాములైన తల్లిదండ్రులు, సమాజం కూడా తమప్రాంత పిల్లల చదువుపట్ల, పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి తప్పనిసరి చేయాలి. ఎందుకనగా పిల్లల భవిష్యత్తు పాఠశాల సమాజంపైననే ఆధారపడి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం బాలల విద్యలో సమాజం, తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనదని, దానికి పాఠశాలయాజమాన్య కమిటీ, తల్లిదండ్రులు, స్థానిక సంస్థలు ఒక ప్రధాన భూమిక వహించాలని ఇది చట్టపరమైన నిబంధనగా చట్టంలో సెక్షన్ 21, 22లో ప్రధానంగా పొందుపరిచారు. విద్యాహక్కు చట్టం పాఠశాల యాజమాన్య కమిటీలో పాఠశాల అధికారులు, పిల్లల తల్లిదండ్రులు లేదా వారి సంరక్షకులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని వారిలో 50 శాతం మంది మహిళలు, తల్లిదండ్రులు, బలహీనవర్గాలకు సంబంధించిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలఅభివృద్ధికి కృషిచేయాలని, పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సక్రమంగా వెచ్చించడం వంటి విషయాలు ప్రధాన బాధ్యతగా చట్టంలో పేర్కొన్నారు. అంతేకాక పాఠశాలను, పిల్లలకు స్నేహపూరిత వాతావరణంలో ఉండేలా ప్రయత్నించడం, నాణ్యమైన విద్యనందించేలా పాఠశాల యాజమాన్యంతో కలిసి పనిచేయడం తద్వారా పిల్లలకు తరగతి, వయసు వారీ విద్యాసామర్థ్యాలను సాధించేలా తల్లిదండ్రుల పాత్రచాలా కీలకమైనది. అందుకు అందరూ తమతమ పాత్రలను సమతూకంతో పోషించినప్పుడే పాఠశాలలు అనుకున్న ఫలితాలు సాధించడానికి వెసులుబాటు కలుగుతుంది. ఆడపిల్లల చదువును ప్రోత్సహించడం, బాల్యవివాహాలను అరికట్టడం, ప్రతి బడిఈడు గల బాలుడు, బాలిక తప్పక పాఠశాలలో చేరేలా చేయడం, అందరూ చదువు సంపదలను సరిసమానంగా అందుకునేలా సమాజం తనప్రధాన బాధ్యతగాగుర్తించి తగిన కృషిచేయడం సమాజం బాధ్యతగా గుర్తించాలి. పాఠశాలల్లో చేరిన విద్యార్థులు బడిమానకుండా పాఠశాలకు హాజరు అవుతున్నారా లేదా అన్న విషయాన్నీ సమాజ పెద్దలు గ్రామపంచాయతీ, యువత పాఠశాల యాజమాన్య కమిటీలతో కలిసి పర్యవేక్షించాలి. హాజరుతోబాటు విద్యార్థుల చదువు, ఆరోగ్యం, వారి భద్రత కూడా పర్యవేక్షించాలి. ఇదే కాకుండా పాఠశాల పరిశుభ్రత, మంచినీరు, కావలసిన వసతులున్నాయా అనే విషయాలను పర్యవేక్షించాలి. తద్వారా పిల్లల హాజరు పెరగడం, చదువు నిరంతరంగా సాగించడం వలన సమాజ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతిని గురించి అజమాయిషీ చేయడం వలన పాఠశాల ఒక నాణ్యతా దృక్కోణంలో పయనించడానికి దోహదపడుతుంది. పాఠశాల ప్రగతి సాధించడానికి కావలసిన భౌతికపరమైన వసతుల ఏర్పాటు అందుకు ప్రభుత్వ యాజమాన్యాలతో నిరంతరం చర్చించడం, పాఠశాల వార్షిక అభివృద్ధి ప్రణాళిక ద్వారా సరిపడినన్ని వనరులను సమకూర్చడం, గ్రామంలో ఉన్న పిల్లల రక్షణ ఒక ప్రధాన బాధ్యతగా గుర్తించి తమవంతు సహకారాన్ని అందించాలి. సమాజం బాలలకు ఓ రక్షణ వలయంగా ప్రతిక్షణం కాచి కాపాడాలి. సామాజిక గ్రంథాలయాలను ఏర్పరచి అనగా పుస్తక పఠన, డిజిటల్ గ్రంథాలయాలను వినియోగించుకునేలా యువతను, పిల్లలను ప్రోత్సహించాలి. పాఠశాల నిర్వహణలో, పిల్లలకు అందించే చదువు, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం. ●

# అవినీతి, అభివృద్ధి కవల పిల్లలా?

ఐ.పి.రావు

బ్రిటిష్‌వారుపోయి, దేశంలోప్రజలు సంతోషంగా, సమాన అభివృద్ధి చెందుతారు అని ఆశించిన మన స్వాతంత్య్ర సమర యోధుల ఆశయం తొలి రెండు దశాబ్దాల కాలంలో ఆడియాశలు అయ్యాయి. తొలితరం పాలకులు కాలంలోనే అవినీతి పురుడుపోసుకుని, నేడు బుసలు కొడుతూ భారతదేశ భవిష్యత్తును బెంబేలెత్తిస్తుంది. దేశ సంపద సమానంగా దేశ పౌరులకు అందాలని, సమసమాజ స్థాపన జరగాలని, సామ్యవాద దేశంగా భారత్ ఆవిర్భవించాలని మనరాజ్యాంగ నిర్మాతలు కలలుకంటే, నేడు కేవలం ఒక శాతంవ్యక్తుల చేతుల్లో దాదాపు సగం సంపద కేంద్రీకృతమై ఉండుట దేనికి సంకేతమో నేటిపౌరులు, పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా రాజకీయ వ్యవస్థలో అవినీతి తారాస్థాయికి చేరింది. ప్రజాస్వామ్యానికి వెన్నుముక ఎన్నికలు. పారదర్శకంగా ఎన్నికలు జరిగి, స్వచ్ఛమైన సేవాదృక్పథం కల వారు నాయకులుగా ఎన్నికై, ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందివ్వాలి. అదిపోయి స్వార్థం, లాభం కోసం నేడు రాజకీయాలు వ్యాపారమయం అయిపోయాయి. చివరికి సంపాదనే ధ్యేయంగా రాజకీయాలు మారుతున్నాయి. లాలూప్రసాద్ యాదవ్, జయలలిత, శశికళ, చౌతాల ఇలాఅనేక మంది రాజకీయ నాయకులు పీకల్లోతు అవినీతి కేసుల్లో ఇర్కున్నవారే. నేటి పార్లమెంటు, వివిధ శాసనసభ, మండలి సభ్యులు, మంత్రులు అనేకులు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు. దీనిలో భాగంగా అన్ని సంస్థలు శాఖలు రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తినికోల్పోయి, రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారుతూ, అనేక అక్రమాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. సమస్త వ్యవస్థలను అధికార పార్టీలు, నేతలు తమకు అనుకూలంగా మార్చుకొనుట గమనార్హం. శాసన, కార్యనిర్వాహణశాఖలు అవినీతిలో గత దశాబ్దాలుగా అవినీతిలో మునిగిపోయాయి. ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలు, పేద, మధ్యతరగతి వారికి సంక్షేమ పథకాలు అమలు చేసే క్రమంలో, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారు. ఇక వివిధ రంగాల అభివృద్ధి చేసే క్రమంలో రోడ్లు, రవాణా, పోర్టులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వంటి సందర్భంలో రాజకీయ నాయకులు విపరీతమైన అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆర్థిక అవినీతి అనకొండలుగా మారుతూ అభివృద్ధి మాటున అవినీతికి పాల్పడుతున్నారు. వీరికి కొంతమంది అధికారులు కూడా కొమ్ముకాస్తున్న వైనం మనలను విస్తుపోయేటట్లుచేస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో భారత్‌లో నూటికి దాదాపు సగం మంది పేద మధ్యతరగతి ప్రజల బతుకుల పరిస్థితి ఏమిటిఅనేది బిలియన్ల డాలర్ల ప్రశ్న. ఒకవిధంగా చెప్పాలంటే భారత ప్రజల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ఆశయాలు, ప్రభుత్వాలు విధి విధానాలను పరిరక్షించే బాధ్యత దాదాపు న్యాయస్థానాలే పరి శీలించేస్థాయి కొనసాగుతుంది. అనగా ప్రజల సమస్యలను తీర్చ వలసిన కోర్టులు, ఇటీవల ప్రభుత్వాలు, పనితీరును సమీక్షించే పనిలో ఉన్నాయి. అనగా ప్రభుత్వాధినేతలు తమకు ఇష్టమైన రీతిలోపరిపాలన చేయడం, నియంతలుగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం జరుగుతుంది. ఈ విధంగా రాజకీయ, వివిధ వ్యవస్థలు అవినీతి నిలయాలుగా మారి, ప్రజలను, ప్రకృతిని పట్టిపీడిస్తున్నారు. ఇదే అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన వారికి చైనా, దక్షిణ కొరియా, హంగేరి వంటి దేశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. 2010లో బ్రిటన్‌వచ్చిన అవినీతి చట్టం చక్కని ఫలితాలు ఇస్తుంది. మనదేశంలో అనేక చట్టాలు, నిఘా సంస్థలు ఉన్నా, చట్టాల్లోని కొన్ని సదుపాయాలను ఆసరాగా తీసుకుని అవినీతిపరులు కాలర్ ఎగరేసుకుంటూ బహిరంగంగా తిరుగు తున్నారు. ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు, బెయిల్‌పై బయటకు వస్తుంటే ఊరేగింపుగా ఆహ్వానం పలకడం పట్ల సర్వత్రా ఆశ్చర్యంగా ఉంది. అసలు ఈ సమాజం ఎటుపోతుందో అనే ప్రశ్న ప్రజాస్వామ్యవాదులకు అంతుబట్టడం లేదు. ముఖ్యంగా ఈ అవినీతి జాడ్యం పారద్రోలాలంటే ప్రజల్లో విద్య, చైతన్యస్థాయిలు పెరగాలి. చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి. కఠినంగా శిక్షలు వేయాలి. ప్రజలు వాస్తవాలు గ్రహించాలి. వ్యక్తిపూజకు స్వస్తిపలకాలి. అప్పుడు మాత్రమే ఈ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించగలం. పారదర్శకంగా పాలన అందించాలి. జవాబుదారీతనం పెరగాలి. కార్యనిర్వాహక శాఖలు రాజ్యాంగబద్ధంగా పనిచేయాలి. ఎలక్షన్ కమిషన్ అంటే శేషన్ అనే పదం ఎలాగుర్తుందో ఆ మాదిరిగా అన్నివ్యవస్థలు పని చేయాలి. శాసన, కార్యనిర్వాహక, న్యాయ, మీడియా వంటి శాఖలు రాజ్యాంగ బద్ధంగా, మంచి ఆశయాలతో పనిచేసినప్పుడే మనదేశం లో ప్రజల బతుకులు మారి, ఆదర్శ భారతావని మనముందు సాక్షాత్కరిస్తుంది. ఆ రోజు కోసం అందరూ కలిసి పనిచేయడమే మన భుజస్కంధాల మీద ఉన్న ప్రస్తుత కర్తవ్యం. ●

# ఖనిజ నిక్షేపాలు వరమా? శాపమా!

ఫిరోజ్‌ఖాన్

బ్యాటరీల తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్ ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనులశాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండోస్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఎపి, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో ఐదు బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయాప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథిమయ్ అయినా, ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికితీయాలంటే ప్రకృతి పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికితీయడానికి ప్రయత్నిస్తే జోషిమట్ లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బనఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభ, నష్టాలను బేరీజువేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలివియా వంటిదేశాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనులశాఖ అంచనా వేసినట్లు జమ్మూకాశ్మీర్‌లో 59లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏమేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురునిల్వలను కొనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్‌పాట్ కొట్టినట్లే భారతదేశం పరిస్థితి ఉండబోతున్నదనే వాదన ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్దఎత్తున సహజ నిక్షేపాలను కొనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్నిచూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా సరైన ప్రణాళికలు లేకుండా మరి కొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేకరంగాల్లో వెనుకబాటుకు గురయ్యాయి.



గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, బోత్సువాన, రువాండ లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కొనుగొన్నారు. వీటివల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో అనేక వ్యతిరేక ఉదాహరణలు సైతం కనిపిస్తాయి. సహజ ఖనిజ నిక్షేపాలే కొన్నిదేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్నది వాస్తవం 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణంగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా, అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్దఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఒక దశాబ్దం తర్వాత అంటే 1970–77మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకుముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతమవడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో 1922లో వెనిజులాలో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. ఈ రెండు దేశాల్లోనూ ఇతర రంగాలు అభివృద్ధి చెంది ఉండకపోవడం, అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ ఆయిల్ రంగంవైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థికవ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తిస్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో డచ్ డిసీజ్ లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి డచ్‌డిసీజ్ లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యూఏఈ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్‌లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా పూర్తిస్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది. ఆ నిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుండా సరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, లాభాలను విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి. అంతేకాకుండా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపర్చాలి. అవినీతికి ఆస్కారమివ్వొద్దు. అప్పుడే అన్ని పరిస్థితులను ఎదుర్కొనేలా దేశ ఆర్థిక వ్యవస్థను తయారు చేయవచ్చు. లేకుంటే ఆ సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలే దేశానికి శాపంగా మారుతాయి. ●

## అన్ని రంగాల్లోనూ మహిళా భాగస్వామ్యం పెరగాలి

**వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ శ్రీనివాసులు**



6 లో..



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# 23 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత



- బియ్యం విలువ మార్కెట్ లో రూ.40 లక్షలు పై మాటే
- స్పెషల్ బ్రాంచ్ ప్రత్యేక నిఘా
- అక్రమ దందా పై ప్రభుత్వం ఉక్కుపాదం

**మండపేట మార్చి 8, ప్రభాత వార్త :** పేదలకు ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతుంది. అక్రమార్కులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కేసులు నమోదు చేస్తుంది. తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం నుంచి కాకినాడ వైపు రేషన్ బియ్యం లోడు తో వెళుతున్న పది చక్రాల లారీని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మెయిన్ రోడ్డు లోని ఎస్.మలుపు దాటిన తరువాత స్పెషల్ బ్రాంచ్ అధికారులు దాడిచేసి అదుపులోకి తీసుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ సీహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని జిల్లా పౌరసరఫరాలశాఖకు అప్పగించారు.

- మిగతా 6 లో..

## జగన్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదు

**• సిటీ మాజీ ఎమ్మెల్యే కొండబాబు**



**కాకినాడ సిటీ, మార్చి 8,(ప్రభాతవార్త) :** జగన్ రెడ్డి పాలనలో మహిళల పరిస్థితి ఘోరాతి ఘోరంగా మారిందిని, మహిళలపై దాడులు ఎక్కువయ్యాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారు మహిళలతో జూమ్ ద్వారా ముఖాముఖి సమావేశ%శీ% నిర్వహించారు. మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మహిళలు చంద్రబాబుకు వివరించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు విగ్రహానికి వనమాడి కొండబాబు

⏭ తరువాయి 6లో..



## వైసీపీ ప్రభుత్వం ద్వారానే మహిళా సాధికారత సాధ్యమయ్యింది

**ఎంపీ చింతా అనురాధ**

**అల్లవరం, మార్చి 08, ప్రభాత వార్త :** రాష్ట్రంలో మహిళా సాధికారత కేవలం వైసీపీ ప్రభుత్వం తోనే సుసాధ్యమైందని అమలాపురం ఎంపీ చింతా అనురాధ అన్నారు. మహిళల సంక్షేమం కోసం వారి ఆర్థిక స్వావలాంబన సాధించే దిశగా ముందుకు సాగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతర కృషి చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అల్లవరం మండలం మొగళ్లమూరులోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు శ్రీమతి చింతా అనురాధ పలువురు మహిళా

- మిగతా 6లో..

## తక్షణమే షట్టర్ గేట్ల మరమ్మత్తుకు 50లక్షల నిధులు విడుదల

**కలెక్టర్ శుక్లా**



**అమలాపురం కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త :** కాలువల మీద ఉండే షట్టర్ గేట్లకు ఏ విధమైన రిపేర్లు చేయకపోవడంతో మరమ్మతులకు గురై సాగునీరు సక్రమంగా సరఫరా కాని పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా 11 లాకులకు సంబంధించి రిపేర్లకు పనులకు గాను కలెక్టర్ నిధి నుంచి 50 లక్షల రూపాయలు తక్షణమే కేటాయించి వివిధ కాలువల మీద ఉన్న షట్టర్స్ మరమ్మత్తుల కోసం కేటాయించడం జరిగిందని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో వారబంది పద్ధతి అమలు ద్వారా సాగునీరు సరఫరా చేస్తున్నప్పటికీ వీటిలో అల్లవరం మండలం కొమరగిరిపట్నం వద్ద మొదటి దశలో ఉప్పు నీటిని పంట కాలువలోనికి రాకుండా అడ్డుకు నేందుకు అవసరమైన టైడల్ రెగ్యులేటర్ డామేజ్ షట్టర్లు తొలగించి నూతన షట్టర్లు ఏర్పాటు చేయుట కొరకు రూ 5 లక్షలు, రెండో దశలో రూ 4.99 లక్షలు, రాజోలు పరిధిలోని డామేజ్ గేట్లు తొలగించి నూతన గేట్లు ఏర్పాటుకు రూ 3.75 లక్షలు రావులపాలెం మండలం పొడగట్లపల్లి వద్ద డామేజ్ షట్టర్లు స్థానం లో కొత్త షట్టర్ గేట్లు ఏర్పాటుకు రూ 4.95 లక్షలు,ఐ పోలవరం మండలం టి.కొత్తపల్లి వద్ద డామేజ్ షట్టర్లు తొలగించి నూతన షట్టర్లు ఏర్పాటుకు రూ 5 లక్షలు, అయినాపురం -వాడపర్రు ఛానల్ లాకు షట్టర్లు మార్పుకు రూ ఐదు లక్షలు, కొత్తపేట మండలం పలివెల లాకు వద్ద రిపేర్ల కొరకు రూ 6.50 లక్షలు, ముక్తేశ్వరం సెక్టారులో షట్టర్లు ఏర్పాటు, రిపేర్లకు రూ 5 ఐదు లక్షలు, చింతల్లంక - అన్నంపల్లి లాక్ షట్టర్ల రిపేర్లకు రూ 5 లక్షలు, కొత్తపేట సెక్షన్లో లాకుల రిపేర్ల కొరకు మరో రూ 5 లక్షలు,

⏭ తరువాయి 6లో..

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

- ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే కన్నబాబు
- కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

6 లో..




## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న ప్రముఖ దర్శకులు బోయపాటి శ్రీను, సినీ ప్రముఖులు

**ఆత్రేయపురం, మా ర్చి 8( ప్రభాతవార్త ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం ప్రముఖ దర్శకులు బోయపాటి శ్రీను తదితరులు దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామిని దర్శించిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వామి వారి ఫోటో

⏭ తరువాయి 6లో..



# 23 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

ఏంఎస్ఓ టి.సుబ్బరాజు ఆ బియ్యాన్ని పరీక్షించిన తరువాత రేషన్ బియ్యం గా నిర్ధారించారు. అనంతరం తూకం వేసిన 910 బియ్యాన్ని మండపేట గోదాముకు తరలించారు. ఆ లారీలో సుమారు రూ.40 లక్షల విలువైన దాదాపు 23 టన్నుల రేషన్ బియ్యం ఉండవచ్చునని అధికారులు నిర్ధారించారు. మండలం లో రెండు రోజుల వ్యవధిలో రెండు వాహనాలను సీజ్ చేసి సుమారు 30 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారుల పనితీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**లారీ సీజ్.., డ్రైవర్ అరెస్ట్** : రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని ఆలమూరు పోలీసులు సీజ్ చేసి డ్రైవర్ బత్తుల ధనరాజును అరెస్ట్ చేశారు. అక్రమ బియ్యం రవాణా సూత్రదారులపై ఆరా తీస్తున్నారు. ఈమేరకు స్థానిక ఎస్ఐ ఎస్.శివ ప్రసాద్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీ ప్రభుత్వం ద్వారానే మహిళా సాధికారత సాధ్యమయ్యింది

ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అనురాధ కేక్ కట్ చేసి, మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ అనురాధ మాట్లాడుతూ మహిళలు ఆది శక్తికి మారుగా నిలిచి, సర్వం తామై ఈ ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఆడవాళ్ళు వంటింటికే పరిమితం అన్న మాటను అందరూ మర్చిపోయే లాగా చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని పేర్కొంటూ ఎంపీ గారు మహిళల శక్తిని కొనియాడారు. మహిళలకు భరోసా కలిపించి వారి జీవితాల్లో సమూల మార్పులు తీసుకువచ్చే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారనన్నారు. మహిళల భద్రత కోసం దిశ చట్టం, దిశ పోలీస్ స్టేషన్లు, దిశ యాప్ వంటి కార్యక్రమాలను చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హితకారిణి సమాజం చైర్మన్ కాశీ బాలముని కుమారి, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డీ గంగా, ఎంపీటీసీ పులుసుగంటి రాజేశ్వరి, సర్పంచ్ లు రాపాక విజయలక్ష్మి, బర్రె సీతారత్నం, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## తక్షణమే షట్టర్ గేట్ల మరమ్మత్తుకు 50లక్షల నిధులు విడుదల

వెరసి 11 లాకు షట్టర్ల రిపేర్లకు గాను సుమారు 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. వారబంది విధానం ద్వారా సాగునీరు సరఫరా చేయాలంటే ఈ కాలువలు పై ఉన్న లాకులకు మరమ్మత్తులు అవసరమని భావించి ఈ మేరకు నిధులు తక్షణమే కేటాయించడం జరిగిందన్నారు .ఈ మరమ్మత్తు పనులను 3 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి వారాబంధి వంతుల వారీగా రైతాంగానికి పకడ్బందీగా సాగునీరు సరఫరా చేసి సాగునీటి ఎద్దడి సమస్యలను పూర్తిగా అధిగమించడం జరుగుతుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక ప్రకటన లో తెలియజేశారు.



## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**యానం మార్చి 8, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సభకు ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ సభలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఎం కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రగతిని సాధించాలని అన్నారు. పుదుచ్చేరి ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి రెయ్యి శ్రీనివాస్, ఎస్పి రఘునాయగం తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి గంగమ్మ ఆలయానికి శంకుస్థాపన చేసిన ఆలయ ధర్మకర్తలు

**యానం మార్చి 8, ప్రభాతవార్త:** నియోజవర్గం యానం బైపాస్ ఉన్న బాలయోగి వారధి వద్ద వెలసిన దొడ్డి గంగమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయ ధర్మకర్తలు కోన రామచంద్రరావు భవానీ దేవి దంపతులు మరియు సూరిబాబు సత్య చంద్రావతి దంపతులచే బుధవారం ఉదయం 9:30 కు శంకుస్థాపన చేశారు. ప్రముఖ వాస్తు సిద్ధాంతి పెద్దింశెట్టి రామస్వామి మరియు కోన అప్పారావు మాస్టారు ఆధ్వర్యంలో కోణంబట్ల శ్రీరామచంద్రమూర్తి శర్మ, సాయి సతీష్ చే ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యానం కాపు సంఘం ప్రెసిడెంట్ కాటంశెట్టి వెంకట రామమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోన వివిహెచ్ సత్యనారాయణ( కొండబాబు)కవల గణపతి రావు, గొర్రెల శ్రీనివాస్, కోన సుబ్బారావు, వేగిస్న భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న ప్రముఖ దర్శకులు

# బోయపాటి శ్రీను, సినీ ప్రముఖులు

అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచందనం రూపంలో వెలిసిన శ్రీ స్వామివారిని దర్శించుకోవడం మహాభాగ్యంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఏడు శనివారాలు దర్శించుకోవడం వల్ల భక్తులు కోరిన కోర్కెలు నెరవేరుతాయని, తాను సినిమాహిట్ అయిన అనంతరం తిరిగి దర్శనానికి వస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజుల పర్యవేక్షణలో ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు వాడపల్లి వెంకట సత్యసాయి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్, ఇతర అర్చకులు వేద పండితులు సిబ్బంది సినీ దర్శకులు బోయపాటి శ్రీనును సత్కరించి స్వామి వారి ఫొటో బహుకరించారు. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయ ఆ వరణలో విలేకరులతో మాట్లాడుతున్న ప్రముఖ దర్శకులు బోయపాటి శ్రీను. ప్రముఖ సినీ దర్శకులు బోయపాటి శ్రీనుకు స్వామి వారి ఫొటో బహుకరిస్తున్న ఆలయ సిబ్బంది, అర్చకులు.

# టిడిపి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**ముమ్మిడివరం మార్చి 8 ప్రభాతవార్త** : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ముమ్మిడివరంలో బుధవారం శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలందరికీ మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు శుభాకాంక్షలు తెలిపారు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మహిళలతో మాట్లాడారు తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డ్వాక్రా సంఘాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని మహిళల రక్షణకు ప్రతిష్టమైన పోలీస్ శాఖను ఏర్పాటు చేస్తామన్నారు గర్భవతి అయిన మహిళలు ప్రసవం అయ్యేవరకు ఆసుపత్రిలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి 24 గంటలు వైద్యుల పర్యవేక్షణ ప్రభుత్వ సిబ్బంది ఆశా వర్కర్లు హెల్త్ అసిస్టెంట్ల ద్వారా సేవలు అందిస్తామన్నారు ఒకటో తరగతి నుండి డిగ్రీ వరకు మహిళలకు ఏ విధమైన ఫీజులు లేకుండా ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో విద్యను అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో దాసరి జగదీశ్వరి పొన్నమండ రామలక్ష్మి మెండి కమల బొక్క రుక్మిణి దివి మహాలక్ష్మి కొండేటి వెంకటలక్ష్మి పెదపూడి రుక్మిణి కుడిపూడి మల్లేశ్వరి చింతలపూడి ధనలక్ష్మి రంకిరెడ్డి నాగమణి లతోపాటు పలువురు మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు...టీడీపీ



**అమలాపురం, మార్చి 8,ప్రభాతవార్త** : మహిళలపై దాడులలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని,సిఎం జగన్ పాలనలో మహిళలకు భద్రత కరువైందని జిల్లా తెలుగు మహిళా ధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విజయలక్ష్మి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జూమ్ ద్వారా నియోజకవర్గ మహిళలతో సమావేశం జరిగినది.ముందుగా మహిళా నాయకులు జ్యోతి ప్రజ్వలన తో సమావేశం ప్రారంభించిన విజయలక్ష్మి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో చంద్రబాబు నాయుడు మహిళా కార్యకర్తలు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్తూ తెలుగుదేశం పార్టీ మహిళా పక్షపాతి అని,మహిళలకు టిడిపి ఎల్లప్పుడూ రక్షణంగా నిలుస్తుందని అన్నారు.గూడూరు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఉన్న అమలాపురం టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు వీడియో కాల్ ద్వారా సమావేశానికి వచ్చిన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఇంచార్జ్ ఆనందరావు సహాయంతో 160మంది మహిళా కార్యకర్తలకు, నాయకులకు చీరలు పంపిణి చేసారు. రాష్ట్ర తెలుగుమహిళా ఉపాధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాకిరెడ్డి పూర్ణిమ,ఎంపీటీసీ దేశంశెట్టి నాగ రత్నకుమారి,జిల్లా మహిళా ప్రధానకార్యదర్శి అధికార జయవేంకట లక్ష్మి,నియోజకవర్గమహిళా అధ్యక్షురాలు గెల్లా మీనకుమారి,తెలుగుయువత అధ్యక్షులు గొలకోటి చిన్న,నియోజకవర్గం తెలుగురైతు అధ్యక్షులు వేగిరాజు వెంకటరాజు, పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు,తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్,మాజీ జడ్పీటీసీ వేగిరాజు ప్రమీల,మాడ మాధవి,పేరూరి విజయలక్ష్మి,గెద్దాడా సత్యవతి, సీత,తదితర మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లోనూ మహిళా భాగస్వామ్యం పెరగాలి

## వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ శ్రీనివాసులు




**అంబాజీపేట, మార్చి 08, ప్రభాతవార్త** : విద్య,వ్యాపార, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాలతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని, సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం, ఉద్యాన విశ్వవిద్యాలయం అధిపతి డాక్టర్ బి. శ్రీనివాసులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పరిశోధన స్థానంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్, టైం స్కేల్, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ మహిళా సిబ్బందికి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలు కుటుంబ వ్యవహారాల్లో గృహిణిగా వెలకట్టలేని సేవలందిస్తూ తమ సంతానాన్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో మహిళలు ఎంతో కీలక%శీ%గా వ్యవహరిస్తున్నారన్నారు.స్థానిక పరిశోధన కేంద్రంలో సేవలందిస్తున్న మహిళా ఉద్యోగులు, సిబ్బందికి డాక్టర్ శ్రీనివాసులు చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు, డాక్టర్ వి.గోవర్ధనరావు,డాక్టర్ వి. అనూష, డాక్టర్ జి. కోటేశ్వరరావు,బి.నీరజ,ఎ. కిరీటి, సీనియర్ అసిస్టెంట్ సిహెచ్.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

### గజ్జనపూడి నుంచి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి

## నైవేద్యానికి బియ్యం తరలింపు



**ప్రత్తిపాడు మార్చి 08 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి చెందిన మంతిన సుబ్రమణ్య కృష్ణంరాజు పొలంలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట పండించిన ధాన్యాన్ని ఆడించి ఆరు టన్నుల బియ్యాన్ని తిరుమల తిరుపతి వెంకటేశ్వర దేవస్థానం నకు పంపినారు. ఈ బియ్యాన్ని వెంకటేశ్వర స్వామి వారి నైవేద్యానికి పంపినట్లు ఆయన తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానమునకు సమర్పించుకోవడం తన పూర్వజన్మ సుకృతిని ఆయన తెలియజేశారు.దీంతో గజ్జనపూడి గ్రామ ప్రజలు కృష్ణంరాజుకు అభినందనలు



## జగన్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదు

మహిళలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు జగన్‌రెడ్డిని నమ్మి ఓటేసి మోసపోయారన్నారని, రాష్ట్రంలో మహిళలు ఆర్థిక, మానసిక హింసికు గురౌతున్నారని, జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మి మహిళలు ఓటేశారని, అది మరిచిన జగన్ రెడ్డి నేడు మహిళలను టార్గెట్ చేసి హింసిస్తున్నారని, పెంచిన నిత్యవసర వస్తువుల ధరలతో మహిళలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, జగన్ చేస్తున్న మోసాల్ని రాష్ట్రంలో మహిళామనులు అందరూ గ్రహిస్తున్నారని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహిళలు ప్రభుత్వ తోడపాటుతో ఆర్థికంగా ఎలా నిలదుక్కుకున్నారో, నేడు జగన్ రెడ్డి పాలనలో ఆర్థికంగా ఎలా కుదేలవుతున్నారో మహిళలే బహిరంగంగా మాట్లాడుతున్నారని, జగన్ ప్రభుత్వంలో మహిళల పరిస్థితి ఘోరాతి ఘోరంగా మారిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షురాలు చిక్కాల సత్యవతి, కలగా శివరాణి, మల్లిపూడి నాగ దీపిక, తుమ్మల సునీత, మీసాల సునీత, గుజ్జు దుర్గ, అంబటి క్రాంతి, బంగారు సూర్యావతి, కొల్లు కుమారి, కోపనాతి నాగకుమారి, దేవు జయలక్ష్మి, ఆయేషా, వడిసెల దాలమ్మ, నల్లూరి తులసి, మూగు చిన్ని, రిక్కా లక్ష్మి, డబ్బేరు జగదాంబ, కోమటి మసేనమ్మ, లీలావతి, కరకవలస పద్మావతి, లంకా నాగమణి, సత్య, రామలక్ష్మి, బుర్రా అప్పలనరసిమ్మ, కుమారి, వల్లపు సౌజన్య, తలారి వెంకటలక్ష్మి, దూడ పావని, రాధా, వాసపుల్ల కుమారి, రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

**కాకినాడ రూరల్, మార్చి 8,(ప్రభాతవార్త)** : మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని కాకినాడ పార్లమెంటరీ సభ్యురాలు వంగా గీత, ఎమ్మెల్యే కన్నబాబు తెలిపారు. రమణయ్యపేట ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లాలో పలు నియోజకవర్గాల నుంచి పదవులు నిర్వహిస్తున్న మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేకు కట్ చేసి అందరికీ స్వీట్లు అందజేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి,గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ దేశంలో మరే రాజకీయ పార్టీలకు లేనీ మహిళా శక్తి రాష్ట్రంలో వైసిపి పార్టీ కల్గి ఉందని తెలిపారు. సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ మహిళలు ఆర్థిక పురోగతి చెందేందుకు అమ్మఒడి వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. పలువురు మహిళలు మహిళా సాధికారత గురించి, ప్రసంగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూడ చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, జోనల్ ఇంచార్జ్ జమ్మలమడక నాగమణి, సిటీ వైసిపి పార్టీ అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, దూనబోయిన అరుణ, వర్ధినిడి సుజాత, బందిల వీరిష, నల్ల రాణి, ఎన్ వి సుజాత, రేఖా రెడ్డి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సురభి గోరక్ష దీక్ష యాగం

**ముమ్మిడివరం మార్చి 8 ప్రభాతవార్త** : లోక కళ్యాణార్థం గోఘోషనివారణకు విశ్వ గోశాంతి కోసం స్వదేశీ గోమయంతో లక్ష పిడకలు తయారుచేసి స్వచ్ఛమైన 250 కేజీల ఆవు నెయ్యి తో సురభి గో రక్ష దీక్ష యాగం నిర్వహించారు మండలం చిన్న కొత్తలంక గ్రామంలోని శ్రీ పట్టాభి రామస్వామి గణపతి విజయ దుర్గమ్మ వారి ఆలయంలో హైదరాబాదుకు చెందిన సీఎం మహి వరాహ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ హొమం జరిగింది బ్రహ్మశ్రీ మహికిరణ్ శర్మ ఆధ్వర్యంలో 10 రోజులపాటు ఈ హొమం నిర్వహించనున్నారు ఈ సందర్భంగా కిరణ్ శర్మ మాట్లాడుతూ గోమాతకు ఒక్కసారి ప్రదక్షణ నమస్కారం చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని వైద్యశాస్త్రంకు నయం కానీ రోగాలు సైతం గో మూత్రంతో నయం చేయవచ్చు అన్నారు బుధవారం తెల్లవారుజామున మురమళ్ళ శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి సన్నిధి నుండి అఖండ జ్యోతిని తీసుకువచ్చి ఈ హొమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోత్తూరి ఉమారాణి పిటివి వర్మ పి వీణరాణి పచ్చమట్ల సీతామహాలక్ష్మి శ్రీదేవి దుర్గా మహేశ్వరి జ్యోతి పితాని రామచంద్రరావు పెద్దిరెడ్డి సత్య గోపాలకృష్ణ ఈవీ రామరాజు విశ్వనాథ వర్మలతో పాటు పలువురు పాల్గొన్నారు





## రామంకు విశ్వంభరి కళా క్షేత్రం వారు ఘన సత్కారంలి

**కొత్తపేట మార్చ్08 ప్రభాతవార్త:** డాబిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట కు చెందిన పెద్దింటి రామం కు విశ్వకళా చైతన్య భారతి బిరుదు దక్కింది,ఇటీవలకాలంలో రామం అనేక సూక్ష్మ కళాఖండములు తయారుచేయడం కోవిడ్ సమయంలో ప్రజాసేవ చేయడంలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల 82 వరల్డ్ రికార్డులు రామం సొంతచేసుకున్నారు,వాటితో పాటుగా హైదరాబాద్ కు చెందిన విశ్వకళ మూవీ మేకర్స్ వారు త్యాగరాయ కళాక్షేత్రం లో సినీనటుడు పృద్వీరాజ్, విశ్రాంత కలెక్టర్ లక్ష్మీకాంత్,సినీ డైరెక్టర్ గోపాలకృష్ణ చేతులమీదుగా రామంకు విశ్వకళా చైతన్య భారతి బిరుదును ప్రధానం చేశారు,ఈ సందర్భంగా రామంను పలువురు అభినందించారు.

## శ్రీ సరస్వతి దేవి ఆలయం వద్ద షెల్టర్ ప్రారంభోత్సవం



**అనపర్తి మార్చి 8 ప్రభాతవార్త :** అనపర్తి శ్రీ సరస్వతి దేవి ఆలయం వద్ద పంచాయితీ ఉప సర్పంచ్ చిర్ల వీరరాఘవ రెడ్డి ఆర్థిక సహాయంతో 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి . ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్), ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ (బుజ్జి), సర్పంచ్ వారాకుమారి, ఉప సర్పంచ్ చిర్ల వీర రాఘవరెడ్డి, పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల రమణ,చిర్ల వీరరాఘవరెడ్డి గారి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ యువత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**అమలాపురం కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త :**విశ్వబ్రాహ్మణ యువత కోసూరి చిదంబరాచారి( చిన్న) ,బొల్లోజు మనీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సుధీర్ హాస్పటల్ నందు వందమంది పేదలకు వెయ్యి రూపాయలు విలువచేసే రక్త పరీక్షలు, ఉచిత డాక్టర్ వై సుధీర్ కుమార్ గారి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కటోజు సన్నాయి దాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుపాటి వేణుగోపాల్ ,రాష్ట్ర స్వర్ణకార సంఘ సహాయ కార్యదర్శి చేబ్రోలు చంద్రశేఖర్ ,జిల్లా విశ్వబ్రాహ్మణ సహాయ కార్యదర్శి చేబ్రోలు గంగా నాగేశ్వరరావు ,తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం కార్యనిర్వహణ కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ ,ఓడూరి సాయికిరణ్ ,స్వర్ణకార సంఘం అధ్యక్షులు తాళబత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి సిడిపిఓగా దేవమణి

**రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాత వార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓగా ఎల్. దేవమణి. విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ సిడిపిఓగా పనిచేసిన పి.మణెమ్మ అన్నమయ్య జిల్లా పిడి కార్యాలయానికి బదిలీ అయ్యి, అక్కడ నుంచి డిప్యూటేషన్ పై శ్రీకాకుళం పిడి కార్యాలయంలో విధుల్లో చేరారు. అల్లూరి జిల్లా డుంబ్రిగూడ ప్రాజెక్టు పరిధిలో గ్రేడ్ -1, సూపర్ వైజర్ గా విధులు నిర్వహించిన ఎల్ దేవమణి ప్రమోషన్ పై రాజవొమ్మంగి సిడిపిఓగా వచ్చి విధుల్లోకి చేరడం జరిగింది.

# సమాజంలో ఉత్తమ మార్పుకే కళాకారుల తపన

- ముగిసిన రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు
- విజేతలను ప్రకటించిన ఎమ్మెల్యే దొరబాబు
- స్వామి వారి శ్రీ పుష్పయాగం
- భారీ అన్న సమారాధన

**యు.కొత్తపల్లి, మార్చి 8 (ప్రభాతవార్త) :** సమాజంలో పెనవేసుకుపోయిన దురాచారాలను ఎత్తి చూపుతూ, వాటిని విడనాడే విధంగా ప్రజలలో ఉత్తమమైన మార్పు తీసుకువచ్చేందుకు నాటక రంగ కళాకారులు నటన ప్రదర్శిస్తుంటారని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని కొండవరంలో వేంచేసి ఉన్న పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటిక పోటీలు ముగిసాయి. దీనిలో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కళాపరిషత్ నాటిక పోటీలకు సంబంధించి ఎమ్మెల్యే పెండెం దొరబాబు విజేతలను ప్రకటించారు. ఉత్తమ నాటిక ప్రదర్శనగా పల్నాడు జిల్లా సాతులూరు కు చెందిన నడింపల్లి వెంకట సుబ్బారావు మెమోరియల్ వారిచే ప్రభంజనం, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా తొలి తిరుపతికి చెందిన శృంగార వల్ల ఆర్ట్స్ వారిచే కబ్జా, ఉత్తమ దర్శకత్వం కబ్జా, ఉత్తమ రచనలో సంకల్పంలో రావి నాగేశ్వరరావు, ఉత్తమ నటుడు ప్రభంజనంలో సూర్య, ఉత్తమ నటి ప్రభంజనంలో మాధవి తో పాటు పలు విభాగాల్లోని కళాకారులను ఎంపిక చేసి శాలువాలు, పూలమాలలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఉత్సవాలలో భాగంగా స్వామి అమ్మవార్ల శ్రీ పుష్పయాగ కార్యక్రమాన్ని



నిర్వహించారు. మహిళా భక్తులు భారీ స్థాయిలో శ్రీ పుష్పయాగ కార్యక్రమములో పాల్గొన్నారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండెవరం నుండే కాకుండా ఇసుకపల్లి, నవ ఖండ్రవాడ తదితర గ్రామాల నుండి సుమారు 5 వేల మంది భక్తులు హాజరయ్యి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ



కార్యక్రమాలను వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ, కళాపరిషత్తు చైర్మన్ మేడిశెట్టి శ్రీరాములు, కొత్తపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ మారిశెట్టి సత్తిబాబు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో నిర్వహించినట్లు వారు తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించిన

## ఐఎస్‌టిఎస్ ఉమెన్స్ కళాశాల



**రాజానగరం మార్చి 8 (ప్రభాత వార్త)** తూర్పు గోనగూడేం ఐ ఎస్ టి ఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమమునకు ముఖ్య అతిథిగా జేఎన్టీయూ మహిళా సాధికారిక విభాగ అధిపతి స్వరూపారాణి పాల్గొని ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అందుకు గల ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరచుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ శ్రీమతి అనూష రెడ్డి మాట్లాడుతూ నైపుణ్యాలను అభివృద్ధి పరచుకుని మరియు అన్ని రంగాలలో ముందుకు వెళ్లడానికి ఉన్న అవకాశాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకుంటూ ఆన్లైన్ గల అనేక కోర్సులను నేర్చుకుని ఉద్యోగ అర్హతలు సాధించాలని తెలియజేశారు మహిళా దినోత్సవ సందర్భంగా తమ కళాశాలలో చదివే ఇద్దరు పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ లను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజశ్రీ రావు మాట్లాడుతూ సాంకేతిక రంగాలలో మహిళలు సాధించిన పురోగతిని ఉదహరించి విద్యార్థులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమములో కన్వీనర్ శ్రీమతి బాల కుమారి,శ్రీ సింధుజ, కళాశాల అధ్యాపక, అధ్యపకేతర మహిళా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆవు దూడకు శస్త్ర చికిత్స

**ముమ్మిడివరం మార్చి 8 ప్రభాతవార్త :** ముమ్మిడివరం గాంధీ బొమ్మ సెంటర్లో బుధవారం తెల్లవారుజామున రోడ్డుపై వెళ్తున్న ఆవు దూడను ఆర్టీసీ బస్సు డీ కొనటంతో తీవ్రంగా గాయపడింది అది చూసిన వెంకటకృష్ణ అనే వ్యక్తి 1962 కాల్ చేయగా వైయస్సార్ సంచార పశు వైద్య అంబులెన్స్ అక్కడ చేరుకుని వైద్యులు సిహెచ్ పద్మజ అంబులెన్స్ పైలెట్ సురేష్ ఆ దూడకు అత్యవసర చికిత్స అందించారు కొంతసేపటికి ఆ దూడ స్పృహలోకి రావడంతో అంబులెన్స్లో సమాచారం అందించిన వ్యక్తి ఇంటికి తరలించి వైద్య సేవలు కొనసాగించారు.

# కార్మికుల ఆరోగ్య భద్రతకై భద్రత నియమాలు పాటించాలి జిల్లా పరిశ్రమల అధికారి రాధాకృష్ణ

### దొడ్ల డైరీలో 52 భద్రతా వారోత్సవాలు మహిళా దినోత్సవ వేడుకలు

**శంఖవరం మార్చి 8 ప్రభాతవార్త :** కర్మాగారాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు కార్మికులు వారి ఆరోగ్య పరిరక్షణకై భద్రత నియమాలను పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా పరిశ్రమల శాఖ ప్రధాన అధికారి డి రాధాకృష్ణ పేర్కొన్నారు మండలంలోని చందుర్తి గ్రామంలో గల దొడ్ల డైరీలో 52వ భద్రతా వారోత్సవాలు మరియు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్లాంట్ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా పరిశ్రమల అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ తప్పిదాలు చిన్నపాటి నిర్లక్ష్యాలు కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటాయని కర్మాగారాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు కార్మికులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కర్మాగారంలో పనిచేస్తున్న మహిళలచే కేక్ కట్ చేయించారు అనంతరం వారికి శు



భాకాంక్షలు తెలియజేశారు ప్లాంట్లో నిర్వహించిన పలు సాంస్కృతి కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ప్లాట్ మేనేజర్ సదాశివం హెచ్ ఆర్ మేనేజర్ సుధాకర్ భద్రతాధికారి ఆనందరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి



**ముమ్మిడివరం మార్చి 8 ప్రభాతవార్త :** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం డ్వాక్రా మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంచాలకులు వి శివశంకర్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలు రాజకీయ సామాజిక అభివృద్ధి రంగాల్లో సావలంబన సాధించాలన్నారు ఈ సందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహిళలలో సంఘటితశక్తి అపారమైనదని గ్రూపుల ద్వారా వ్యాపారాలు కుటీర పరిశ్రమలు స్థాపించి ఉన్నత స్థితికి ఎదగాలన్నారు ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన మహిళా సిబ్బందిని సత్కరించారు సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కే తులసి ఏపీ డి ఎం జిలాని డీపీఎం కృష్ణవేణి విజయ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సఖినేటిపల్లి,మార్చి 8, ప్రభాత వార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అంతర్వేది పాలెం మద్యగ్రూపు ఎంపిపి పాటశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి.మహిళా ఉపాధ్యాయులకు వ్యక్తృత్వ,పాటల పోటీలు నిర్వహించి,బహుమతుల ప్రధానం చేశారు.సభాధ్యక్షులు,ఎమ్ ఈ ఓ నల్లి మనోహరం మాట్లాడుతూ మహిళా శక్తి సమాజానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ ఎమ్ సుజాత, ఉపాధ్యాయినులు భాగ్యలక్ష్మి, నిర్మల,అంజలి,రజియా,బషీర్ బేగం,చైతన్య దీప్తి,కల్యాణి,వివిధ సంఘాల నాయకులు గుబ్బల శ్రీనివాస్,ఘంటా శ్యామ్ సన్,కే.బాల కృష్ణ,సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# చలో మచిలీపట్నం విజయవంతం చేయాలి : జనసేన

**అమలాపురం, మార్చి 8,ప్రభాతవార్త :**చలో మచిలీపట్నం విజయవంతం చెయ్యాలని జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శెట్టి బత్తుల రాజబాబు పిలుపునిచ్చారు. మార్చి 14 వ తేదీ జరగబోయే జనసేన పార్టీ 10వ ఆవిర్బవ సభకు సంబంధించి జనసేన యువ నాయకుడు పిండి రాజా ముద్రించిన పోస్టర్స్‌ను ఇంచార్జ్ రాజబాబు చేతులు మీదుగా ఆవిష్కరించారు.జనసేన పార్టీ స్థాపించి 10 వ సంవత్సరం కావడంతో చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభ జరగనుందని లక్షలాది మంది జనసైనికులు, వీర మహిళలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సందాడి శ్రీనుబాబు, కార్యదర్శి చిక్కాల సతీష్, సీనియర్ నాయకులు సుధా చిన్న, ఆకుల బుజ్జి, ముత్తాబత్తుల శ్రీను,గండి స్వామి, మోకా బాలయోగి, ఏం. డి షరీఫ్, దంగేటి



శ్రీహరి, తూము రమేష్, పొనకల ప్రకాష్, గోళ్ళ కమల,గోకరకొండ లక్ష్మణరావు, కరీమ్ బాబా, కుంపట్ల రమేష్,పినిశెట్టి సురేష్,షఫి తదితరులు పాల్గొన్నారు.



## సేవకులకు సిఎం జగన్ ఫాలోవర్స్ సన్మానం

**అమలాపురం,మార్చి 8,ప్రభాతవార్త** : అందిస్తున్న సేవకులను మరింత ప్రోత్సాహం కలిగించే విదంగా పలువురు సేవాకార్యకర్తలను సీఎం జగన్ ఫాలోవర్స్ సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దివ్యాంగుల గౌరవ అధ్యక్షులు, వైసీపీ నాయకులు ఒంటెద్దు వెంకన్న నాయుడు తమ ఇంటి వద్ద జనకల్యాణ్ క్షేత్రస్థాయి సేవకులకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.వారి సేవలకు గాను సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జల్లి సుజాత, హేమంత్ , జనకళ్యాణ్ శ్రీనివాస్ ,పెట్టా సత్యనారాయణ, మోరం నాని, అడపా తేజ, భీమనాదం లక్ష్మణరావు, మోరం రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి జనసేన నాయకులు ఆర్థిక సహాయం



**యు.కొత్తపల్లి, మార్చి 8 (ప్రభాతవార్త)** : మండలంలోని ఉప్పాడ శివారు కొత్త పట్నానికి చెందిన చదువుకుంటున్న విద్యార్థి మైల మహేంద్ర ఇటీవల ఆడుకుంటూ ప్రమాదవశాత్తు పాఠశాల పై నుండి పడి మృతి చెందాడు. తన తండ్రి మైల భూలోక్ ను బుధవారం విష్ణు హాస్పిటల్ అధినేత, జనసేన నాయకులు పిల్లా శ్రీధర్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో కంబాల దాసు, పల్లెటి బాపన్న దొర, వంక కొండబాబు తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిహుండీలలెక్కింపు



**కోరుకొండ మార్చి 8 (ప్రభాతవార్త)** స్వయంభూ కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తీర్థ మహోత్సవాల సందర్భంగా వచ్చినహుండీల లెక్కింపును బుధవారం నిర్వహించారు. హుండీల ఆదాయం 23 లక్షల 77 వేల 736 గాతేలింది. దీనిలో హుండీల ఆదాయం 12 లక్షల 66 వేల 691 రూపాయలు కాగా, కళ్యాణముల టిక్కెట్లకు, కట్నములు, దర్శనం టికెట్లు, లడ్డు, కొబ్బరి చెక్కలు, చెప్పుల స్టాండ్లు, తలనీలాలు, షాపులు, అన్నదానం, వాటికి వచ్చిన ఆదాయం 11 లక్షల ఆరువేల627 రూపాయలుగా తేలింది ఏదేమైనా గతి ఏడాది కంటే ఈ సంవత్సరం ఆదాయం మెరుగుపడింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఆలయ కమిటీ, భక్తులు పాల్గొన్నారు.

## మహిళా ప్రజా ప్రతినిధులకు సత్కారం



**అంబాజీపేట, మార్చి 08, ప్రభాతవార్త** : అంతర్జాతీయ మహిళా దినోత్సవంను సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా ప్రజాప్రతినిధులను మండల పార్టీ ఆధ్వర్యంలో ముక్కామల లో బుధవారం ఘనంగా సత్కరించారు. జడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు బుడితి సత్యనారాయణమ్మ, వనచర్ల విజయదుర్గలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోనూ భాగస్వామ్యం కావాలని, నేడు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా మహిళలు బాగం పంచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఏఎంసీ చైర్మన్ వేటుకూరి వెంకటరాజు, వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, నాయకులు బండారు మల్లిబాబు, మైలా ఆనందరావు, ఉందుర్తి నాగబాబు, చింతపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లిలో మహిళలకు సన్మానం

**అమలాపురం రూరల్ , మార్చి 8, (ప్రభాతవార్త)**: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న అమలాపురం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ తో పాటు పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి, ఆంధ్ర సేవా రత్న కరాటం ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ప్రసన్నతోపాటు పలువురు మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటం మనోహర్, అబ్బిరెడ్డి సోమేశ్, కరాటం రాంబాబు, గణపతి తదితరులు పాల్గొన్నారు. శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి ఆధ్వర్యంలో బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలను ఘనంగా సన్మానించారు. అలాగే 15 మంది చేనేత మహిళా కార్మికులకు నూతన వస్త్రాలు అందించారు. పారిశుధ్య కార్మికులకు కూడా నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిచ్చిక శ్యామ్, బళ్ళ వివేకానంద, చింతపట్ల గంగ సత్యనారాయణ పాల్గొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఆర్ వివిఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ డిపోలో మహిళా దినోత్సవం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ ఆర్ సుప్రియ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలంతా



ఉద్యోగంతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఐదుగురు ఉత్తమ మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్లు సిహెచ్ ఎస్ఎన్ మూర్తి, భాస్కరరావు, కేడిఎంఎస్ కుమార్, కె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. బండారులంక విజయదుర్గ మహిళా శక్తి సంఘానికి మంజూరైన రూ 10లక్షల రుణంతో ఏర్పాటు చేసిన కంపెనీని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివ శంకర్ ప్రసాద్, హార్టికల్చర్ జేడీ మల్లిఖార్జున్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ కుమార్, డిపిఎం అన్నపూర్ణ, ఏపీఎం రమణలు పరిశీలించారు.

## యూనియన్ సంయుక్త కోశాధికారిగా రాజశేఖర్

**బిక్కవోలు ప్రభాత వార్త మార్చి 8:** బిక్కవోలు మండల మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ నెలవారి సమావేశం బలబద్రపురం కె.ఆర్.కె ట్రస్ట్ లో జరిగింది ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కర్రి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 30 మంది విలేకరులతో ఈ సమావేశం నిర్వహించామని ఈ సమావేశంలో యూనియన్ క్రమశిక్షణకు వ్యతిరేకంగా వ్యవహరించిన ముగ్గురు పాత్రికేయులను యూనియన్ నుంచి తప్పించడం జరిగిందని అదేవిధంగా ఇంతకుముందే యూనియన్ లో చేరుతామని అభ్యర్థన పెట్టుకున్న పాత్రికేయులపై సభ్యుల ఆమోదం కై ప్రతిపాదించగా సభ్యులందరూ ఏకతాటిపై ఆమోదం తెలపడంతో యూనియన్ లోకి కొత్తగా పదిమంది వచ్చి చేరాలని ఆయన తెలిపారు అనంతరం యూనియన్ అధ్యక్షులు ఎం వి వి ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ మా యూనియన్ లో 25 మంది ఉండగా ముగ్గురిని యూనియన్ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన కారణంగా తీసివేయడం జరిగిందని కొత్తగా పదిమంది విలేకరులు మా యూనియన్ లో చేరారని వారితో కలిపి ఇప్పుడు మా యూనియన్ సంఖ్య 32 కు పెరిగిందని ఆయన అన్నారు అనంతరం కొత్తగా ఎన్నికైన సంయుక్త



కోశాధికారి రాజశేఖర్ ని యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఎంతో అభిమానంతో సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్న యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు మనసా వాచా కర్మణా యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని యూనియన్ క్రమశిక్షణ ను అతిక్రమించకుండా ప్రవర్తిస్తానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు పలివేల ప్రసాద్, కార్యదర్శి రేవు సురేష్ బాబు, కోశాధికారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిలు రఘు, కొవ్వూరు సురేష్ రెడ్డి, మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మాయిల ఆత్మ స్వీయ రక్షణకు కర్ర సాము దోహదం



**ఆత్రేయపురం, మా ర్చి 8( ప్రభాతవార్త )** : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి శ్యామ్ జాదూ గర్ మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అమ్మాయిలకు నిర్వహించిన జిల్లా స్థాయి కర్ర సాము పోటీలలో విజేతలకు స్థానిక మ్యాజిక్ హౌస్ లో రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. నిరంజన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై దాడులు అరికట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని దానికి అందరి సహకారం ఉంటే ఈ దాడులను పూర్తిగా అరికట్టవచ్చు అని అన్నారు. విజేతలుగా సీనియర్ విభాగంలో శాన్వి (రావులపాలెం), వీరవేని (ఆలమూరు), జాహ్నవి,(ర్యాలి) మహాలక్ష్మి (గన్నవరం) జూనియర్ విభాగంలో (ఆలమూరు) వివక్త దేవి (మామిడి కుదురు మండలం) శైలజ (ర్యాలి), సన్విత (రావులపాలెం) ప్రత్యేక బహుమతి నీలిమ (ఆలమూరు), వాసంతి (సూర్య రావు పేట) నిలిచారని నిర్వాహకుడు శ్యామ్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.కార్య క్రమం లో ఆత్రేయపురం సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సుధాకర్, గెడ్డం వెంకట్రావ్, అబ్బులు, లక్ష్మిఅన్నపూర్ణ శ్యామ్, తేజశ్రీ, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## కడియపులంకలో మహిళా దినోత్సవం

**కడియం, మార్చి8(ప్రభాతవార్త)** : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంకలో మహిళా పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఆ గ్రామపంచాయతీ 13 వార్డు సభ్యురాలు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బోడపాటి రాజేశ్వరి ఈ కార్మికులను పూలమాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతలో ఈ మహిళలు చేసే కృషి ఎనలేనిదన్నారు. ఇంటిని శుభ్రం చేసినట్లుగానే వీధులను, రోడ్లను శుభ్రం చేసే వీరిని ఎంత సత్కరించుకున్న తక్కువేనన్నారు. ముఖ్యంగా ఈ కార్మికలలో ఓ మహిళకు ఇటీవల సుమారు లక్ష రూపాయలు విలువైన బంగారు ఆభరణం దొరికితే గ్రామపంచాయతీ పాలవర్గంగా ద్వారా పోగొట్టుకున్న వారికి



అందజేసి నిజాయితీని నిరూపించుకున్నారు. అలాగే కరోనా సమయంలో వీరు చేసిన కృషి ఎనలేనిదని రాజేశ్వరి కొనియాడారు.

## ఆధ్యాత్మికతను సంతరించుకున్న కె.జగన్నాధపురం

**అయినవిల్లి, మార్చి 8 ( ప్రభాత వార్త )** : అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం గ్రామంలో బుధవారం ఆధ్యాత్మికత సంతరించుకుంది.స్థానిక షిరిడి సాయిబాబా వారి ఆలయ ఆవరణలో గల అయ్యప్ప స్వామి వారి పుట్టినరోజు, ఆలయ 10వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు మల్లాది మల్లిబాబు మాస్టారు,కంచర్ల నారాయణరావు గురుస్వామి నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ బ్రాహ్మణత్వంలో



రుద్రాభిషేకాలు,ప్రత్యేక పూజలు,భజన, భారీ అన్న సమారాధన కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.భక్తులు వేలాదిగా తరలి వచ్చి అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పులవర్తి ఆంజనేయులు, గంగుమళ్ళ శ్రీనివాస్, వీవర్స్ సొసైటీ మాజీ అధ్యక్షులు ములికి విఘ్నేశ్వరుడు,అల్లక శ్రీరామచంద్రమూర్తి,నల్లా శ్రీనివాసరావు,నల్లా వెంకట సుబ్బారావు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అందుల పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

**అమలాపురం, మార్చి 8,ప్రభాతవార్త** : ఐడిఏ అమలాపురం ఆధ్వర్యంలో కోనసీమకు చెందిన మహిళా దంతవైద్యులచే స్థానిక బాయిస్ అందుల పాఠశాలలో ఉచిత దంత వైద్యశిబిరం



నిర్వహించారు. స్థానిక మహిళా దంతవైద్యులు ఇందులో పాల్గొని విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి టూత్పేస్టు,బ్రష్ లు పంచిపెట్టారు.నోటి శుభ్రత పై అవగాహన కల్పించి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.అనంతరం వారికి దుస్తులు పంచిపెట్టారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా దంత వైద్య రాలు సుధారాణి,డాక్టర్ అమృతవల్లి, డాక్టర్ శృతి,డాక్టర్ దీప,డాక్టర్ భాను,డాక్టర్ పండిత, డాక్టర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నప్రసాద ట్రస్ట్ కు రూ.50వేలు విరాళం



**అయినవిల్లి, మార్చి 8 ( ప్రభాత వార్త )** : అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంకు చెందిన కల్వకొలను ఆదినారాయణ(తాతాజీ) సతీసమేతముగా బుధవారం అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని శ్రీ విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్ట్ కు రూ.50,000లు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు.విరాళాలు ఇచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రముతో సత్కరించి, శ్రీ స్వామి వారి చిత్రపటంను అందజేశారు.



## గత 6 సం గా వేతనాలు పెంచలేదంటూ మంత్రి విశ్వరూప్ కి వినతి

**అమలాపురం కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త** : సర్వ శిక్షాభియాన్ లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులుగా (పార్ట్ టైం ఇనస్ట్రక్టర్) గత 10సంవత్సరాలు గా పనిచేస్తున్నామని మాకు 6 సంవత్సరాలుగా వేతనాలు పెంచకపోవడం తో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ కి వినతి పత్రం అందించారు. బుధవారం మంత్రి విశ్వరూప్ ని కలసిన పార్ట్ టైం ఇనస్ట్రక్టర్ లు వారు వేసిన చిత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా వారు కొన్ని డిమాండ్ లను విన్నవించారు. పార్ట్ టై టీచర్ కి బదులు ఫుల్ టైం టీచర్లగా పరిగణిచాలి, మినిమం టై స్కేల్ ఇవ్వాలని. 2021 నాడు నేడు పనులలో భాగంగా పి. గన్నవరం జిల్లా పరిషత్ పాఠశాలలో సిఎం ఓపెన్ చేసిన పైలన్ పనులకు బిల్లులు నేటికి అందలేదన్నారు. పాశర్లపూడి బాడవ లో పనిచేస్తున్న క్రాఫ్ట్ జయబాల ఉపాధ్యాయురాలిని తిరిగి విధుల్లో కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కె. రాంమోహన్, బళ్ళ జ్యోతి, యు. అంబికా,విజయకుమార్, బివిస్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి నిరసన సెగలి

**కొత్తపేట మార్చ్08 ప్రభాతవార్త** : కొత్తపేట మండలం వానపల్లి సత్యమాంబ నగర్ లో మస్కపల్లి త్రిమూర్తులు అధ్వర్యంలో అగ్నికుల క్షత్రియులు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. మంగళవారం కాలువ గట్టునా అనుకుని ఉన్న పిష్ మార్ట్ ను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తొలగించడంపై లిరాష్ట్ర మత్యకార సంక్షమ సమితి కార్యదర్శి మస్కపల్లి త్రిమూర్తులు మాట్లాడుతూ...లి స్థానిక శాసన సభ్యుల సహకారంతో పిష్ మార్ట్ కి సంబంధించి రుణాలు మంజూరు చేసి. వారే అక్కడ నిర్మించాలని సూచించి మరలా అధికారపార్టీ నాయకుల అండదండలతో వారే ధ్వసం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మా సామాజికవర్గం పట్ల స్థానిక ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తమా వైఖరి మార్చుకోకపోతే త్వరలో కొత్తపేట నియోజకవర్గం అగ్నికుల క్షత్రియుల నాయకులు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అగ్నికుల క్షత్రియుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps


# మహిళలు నడుపుతున్న థియేటర్..



ఆ జిల్లా వాసుల ముప్పై ఏళ్ల కల అది. దానిని నిజం చేశారు. అక్కడి మహిళలు! పైసా పైసా కూడబెట్టి పొదుపు చేసిన సొమ్ముతో వాళ్లు నడుపుతున్న బెలూన్ థియేటర్.. కుమురం భీం జిల్లా వాసుల రంగుల కలని ఎలా నిజం చేసిందో తెలుసుకోవాలంటే ఈ మహిళా విజయం గురించి తెలుసుకోవాల్సిందే..

కుమురంభీం జిల్లావాసులకు మూడు దశాబ్దాలుగా ఒక్క సినిమా థియేటర్ కూడా లేదు. అందుకే వాళ్లకి వినోదం చాన్నాళ్లుగా అందని ద్రాక్షే అయ్యింది. ఒకవేళ సినిమా చూడాలనుకుంటే పక్కజిల్లాకి వెళ్లాల్సిందే. అలాంటిది అక్కడి ప్రజలు ప్రస్తుతం ఆధునిక సదుపాయాలతో, ఎసి చల్లదనంలో సినిమా చూస్తున్నారంటే అదంతా అక్కడి స్వయం సహాయక సంఘాల మహిళల గొప్పదనమే. పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ థియేటర్‌ని చూసి దర్శకుడు రాజమౌళి సైతం మురిసిపోయారు. ఇదంతా ఎలా సాధ్యమైదంటే.. 'ఇక్కడ ఏళ్లుగా సినిమా థియేటర్ లేదన్న విషయాన్ని గ్రహించిన పిక్చర్ టైమ్ సంస్థ ఆ లోటు తీర్చాలనుకుంది. మామూలుగా అయితే థియేటర్ నిర్మాణానికి చాలా సమయం పడుతుంది. బదులుగా తేలిగ్గా, తక్కువ సమయంలో నిర్మించే బెలూన్ థియేటర్‌ని నిర్మించాలనుకున్నారు. అంతవరకూ బాగానే ఉంది. కానీ ఆసాఫాబాద్‌లో థియేటర్‌ని మీరే నిర్వహించాలని అధికారులు చెప్పినప్పుడు మొదట నమ్మలేకపోయాం. తర్వాత కంగారు పడ్డాం. కానీ అధికారులు ఇచ్చిన ధైర్యం మాలో ఉత్సాహాన్ని నింపింది. మేము పొదుపు చేసిన రూ.30 లక్షలతో 2022 జనవరిలో థియేటర్‌కి అంకురార్పణ జరిగింది. పిక్చర్‌టైమ్ సంస్థ రూ.20 లక్షల ఆర్థిక సహకారంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్నీ అందించింది. మార్చి 8న 'రాధేశ్యామ్' సినిమాతో మా బెలూన్ థియేటర్ ప్రారంభం అయితే ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో హౌజ్‌ఫుల్ కలెక్షన్లు వచ్చాయి. అంటారు సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి.

**అన్నీ మేమే అయి...** బెలూన్ థియేటర్.. వినడానికి కొత్తగా ఉంది కదూ! దీనిలో సదుపాయాలు కూడా అలానే ఉంటాయి. చూడ్డానికి గాలితో నిండిన పెద్ద బుడగలా ఉండే థియేటర్ సామర్థ్యం. 120 సీట్లు. హెచ్‌డి ప్రొడక్షన్‌తో పాటు 5.2 డాల్బీ డిజిటల్ సౌండ్, ఎసి, కుషన్ సిట్లూ ఉంటాయి. ప్రమాదాలకు తట్టుకునే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వీటిని రూపొందించారు. 'సినిమాని ఎలా డౌన్‌లోడ్ చేయాలో, దానిని ఎలా ప్రదర్శించాలో, అందుకు సంబంధించిన లైసెన్స్‌లు తీసుకోవడం, టిక్కెట్లు ఇవ్వడం వంటి విషయాలపై పిక్చర్ టైమ్ సంస్థ ప్రతినిధులు మాకు వారంరోజుల పాటు శిక్షణ ఇచ్చారు. థియేటర్ ఆవరణలో చిరుతిళ్ల దుకాణాలను మా సభ్యులతోనే ఏర్పాటు చేశాం. లాభాల్లో మాకు 60 శాతం వాటా. పిక్చర్ టైమ్ సంస్థ 40 శాతం తీసుకుంటుంది. ఏడాదిలో అన్ని ఖర్చులు పోను రూ.10 లక్షల ఆదాయం వచ్చింది. అంటే పెట్టుబడిలో 30శాతం వెనక్కి వచ్చేసింది. ఈ డబ్బుని మారుమూల గ్రామాల్లో ఉన్న పేద సంఘాల మహిళలకు స్వయం ఉపాధి రుణాలుగా ఇస్తూ, ఆర్థిక చేయూతనందిస్తున్నామని' అంటున్నారు ఈ థియేటర్‌ని నడుపుతున్న 30 మంది మహిళలూ ముక్తకంఠంతో!



**రాజమౌళి మెచ్చారు..** సినిమా అభిమానులని ఆకట్టుకుంటున్నఈ థియేటర్ గురించి తెలిసి దర్శకుడు రాజమౌళి దంపతులు ఇక్కడకు వచ్చారు. ఆ సదుపాయాలు చూసి మురిసిపోయారు. స్థానిక పంచాయతీ కూడా రూ.కోటి నిధులు కేటాయించడంతో శౌచాలయాలు, ప్రహరీ తదితర వసతులు అందుబాటులోకి వచ్చాయి. ❑

# ఉద్యోగంలో ఎదగాలా?



ఉద్యోగం ఆర్థిక వెసులుబాటు కలిగిస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. సంతోషాన్నీ, సంతృప్తినీ ఇస్తుంది. గుర్తింపు తెచ్చిపెడుతుంది. ఇన్ని లాభాలు చేకూర్చే ఉద్యోగంలో ఉన్న స్థితిలోనే ఉండిపోలేం కదా! మరింత ఉన్నతి సాధించే క్రమంలో ఈ సూత్రాలు పాటించమంటున్నారు కెరియర్ కౌన్సెలర్లు...

- తోటి ఉద్యోగులు మీలాగే ఉండాలని ఆశించొద్దు. ఒకరికి సలహాలివ్వాలని చూడొద్దు. మంచికి పోయినా పెడార్థాలు తీసేవారు ఉంటారని గుర్తుంచుకోండి. మీ వరకూ మీరు ఎంత నాణ్యమైన ఉత్పాదకతను ఇవ్వగలరో ఆలోచించి ప్రణాళికతో, నిబద్ధతతో పనిచేయండి.
- ఏ రంగంలోనయినా ప్రోత్సహించి సాయం అందించేవారితోబాటు నిరుత్సాహపరుస్తూ అవరోధాలు కలిగించేవారూ ఉంటారు. అలాంటివారి మీద కోపతాపాలు వద్దు. అప్రమత్తంగా ఉంటూ లక్ష్యం దిశగా సాగండి.
- ఉద్యోగం ఇష్టంగా కాకుండా భారంగా అనిపించిందంటే ఎదుగుదల మీద ధ్యాస తగ్గుతుంది. శారీరక, మానసిక ఆరోగ్యమూ దెబ్బతినే ప్రమాదముంది. కనుక చేసే పనుల్లో ఎప్పటికప్పుడు సులవైన మార్గాలు కనిపెట్టండి.
- సహోద్యోగులు లేదా పై అధికారుల విషయంలో మీకేదైనా అసంతృప్తి ఉన్నా.. ఆ విషయాలు చర్చకు పెట్టొద్దు. అవి చిలవలు పలవలై మీమీద సదభిప్రాయాన్ని పోగొడతాయి.
- ఎంత సమర్థంగా చేస్తున్నా ఒక్కోసారి ఆశించిన ఫలితం రాకపోవచ్చు. అడ్డంకులు ఎదురవ్వొచ్చు. మన నడిచే దారిలో మూళ్లూ రాళ్లూ ఎదురైనంతలో డీలాపడి వెనక్కెళ్లం కదా! ఉద్యోగమైనా అంతే. తెలివిగా దాటుకుంటూ ముందుకెళ్లాలి.
- ముందుగా లక్ష్యాలను నిర్దేశించుకుంటే వాటిని ఎలా చేరాలో స్పష్టత వస్తుంది. సునాయాసంగా గమ్యం చేరిపోతామని ఊహల్లో తేలిపోవద్దు. ఏవైనా ఆటంకాలూ ఎదురైనంతలో నిరాశచెందక పట్టుదలగా ప్రయత్నించాలి.
- పనిలో మూసవిధానానికి స్వస్తి చెప్పండి. లేదంటే ఎదుగుదల ఉండదు. ఎప్పటికప్పుడు ఇంకా కొత్తగా ఏం చేయొచ్చో ఆలోచించండి.
- తోటి ఉద్యోగులతో విభేదాలు వస్తే ఆ విషయాన్ని వారితోనే చర్చించండి. విషయం తేటతెల్లమవుతుంది. అంతే తప్ప తొందరపడి ఉద్యోగం మానేయొద్దు. అశాంతిని కొనితెచ్చుకోవద్దు. ❑





# అందమైన నర్తించే నగలు !





ఈ కాలపు అమ్మాయిల అభిరుచుల్ని ఆకళింపు చేసుకొని విభిన్న రకాలైన నగలు/యమాక్సెసరీస్‌ని రూపొందిస్తున్నారు డిజైనర్లు. ఇలా ప్రత్యేకమైన థీమ్స్‌తో రూపొందించిన ఆయా నగలు కూడా అతివల మనసు దోచుకుంటున్నాయి. ఈ క్రమంలోనే డ్యాన్సింగ్ థీమ్‌తో రూపొందించిన ఆభరణాలూ మగువల్ని నలుగురిలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించేలా చేస్తున్నాయి. బుట్టబొమ్మలా డ్యాన్స్ చేస్తున్నట్లుగా రూపొందించిన చెవిదిద్దులు, పెండెంట్స్, బ్రూచ్ పిన్స్, ఉంగరాలు, బ్రేస్‌లెట్ బ్యాంగిల్స్.. వంటివెన్నో ఆకర్షణీయంగా తయారుచేస్తున్నారు డిజైనర్లు. వీటిలోనూ రోజ్‌గోల్డ్‌తో పూత పూసినవి, రంగురంగుల రాళ్లు/ముత్యాలు/నవరత్నాలు.. వంటివి పొదిగినవి, క్లాత్ జ్యువెలరీ తరహావి.. ఇలా విభిన్న డిజైన్లలో రూపొందించిన ఈ నగలు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. అటు సంప్రదాయ దుస్తుల పైనే కాదు.. ఇటు ట్రెండీ అవుట్‌ఫిట్స్‌పైనా ఇట్టే నప్పుతోన్న ఈ నగల్ని ఇష్టపడని అమ్మాయి ఉండరంటే అతిశయోక్తి కాదు. అలాంటి కొన్ని స్టైలిష్ డ్యాన్సింగ్ జ్యువెలరీ పీసెస్‌పై మీరూ ఓ లుక్కేసేయండి ! ❑













# చేతిలో చెయ్యేసి..

జీవిత సగభాగమైన వారి హృదయంలో పూర్తి స్థానాన్ని పొందాలంటే భాగస్వామికి నూరేళ్లపాటు కలిసి నడుస్తానన్న భరోసానివ్వాలని చెబుతున్నారు నిపుణులు. జీవితమంతా తోడుగా నిలుస్తామని చేతిలో చేయ్యేసి చెప్పే ప్రయాణంతో అవతలివారి మనసును కొల్లగొట్టొచ్చంటున్నారు. ఒకరికొకరు మనసిచ్చి పుచ్చుకోవడంలో చేసుకొనే బాసలు, చెప్పుకొనే ఊసులు శాశ్వతం కావాలి. అప్పుడే ఆ ప్రేమ వందేళ్లైనా సజీవంగా ఉంటుంది. అలా జరగాలంటే ఇరువురి ప్రేమలోనూ నిజాయితీ ఉండాలి.

**ఆ ఇరువురూ..** ఎదుటివారికిచ్చిన మాటను తప్పకూడదు. జీవితభాగస్వామి నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. అంతేకాదు, వారిపట్ల ఉండే ప్రేమలో అంకితభావం నిండి ఉండాలి. ప్రతి అనుభవం, అనుభూతినీ కలిసి పంచుకుందామనుకొని ఒట్టేసుకుంటే చాలు. ఆ బంధం శాశ్వతమవుతుంది.

**కలిసి..** సంతోషంలో మాత్రమే భాగస్వామ్యాన్ని కోరుకోకూడదు. కష్టాలు, సమస్యలెదురయ్యే సందర్భాల్లోనూ ఒకరికొకరు తోడుగా నిలబడి పోరాడదామనుకోవాలి. అప్పుడే అవి వచ్చినంత వేగంగా దూదిపింజల్లా మాయమవుతాయి. అసలైన ప్రేమలో గౌరవం నిండి ఉంటుంది. మనసంతా నింపుకొన్నామని అనుకుంటే సరిపోదు. వారికిచ్చే గౌరవమర్యాదలోనే ఎంత ప్రేమను పంచుతున్నామో అర్థమవుతుంది. క్లిష్టమైన సందర్భాల్లో చేతిలో



చేయివేసుకొని ఒకరికొకరు ఎదుటివారి మనసుకు దగ్గరగా జరిగి, తోడుగా నిలిస్తే చాలు. ఆ ఇరువురినీ ఒంటరితనం బాధింది. ఎటువంటి సమస్యనైనా కలిసి ఛేదించగల ధైర్యం వస్తుంది. కష్టాలు రావడా నికి కూడా భయపడతాయి.

**ఇరువురూ...** అనారోగ్యాలు, ఆందోళన, ఒత్తిడి వంటివి దరిచేరకుండా ఇరువురూ కలిసి పోరాడదామనే లక్ష్యాన్ని ఒట్టుగా వేసుకోవాలి. వాటి కోసం జాగ్రత్తలను పాటించడానికి ఇద్దరూ సిద్ధపడాలి. ఆరోగ్యపరిరక్షణను సవాల్‌గా తీసుకోవడానికి భాగస్వామితో కలిసి అడుగులేయాలి. కలిసి ప్రయత్నిస్తే దేన్నైనా సాధించొచ్చని తెలుసుకోవాలి. ఒకరి చేయి మరొకరు వీడకుండా ఉంటూ.. నిండైన ఆరోగ్యం మన సొంతం అనుకొంటే, ఏ అనారోగ్యం దరికి రాదు. కలిసి వేసే ప్రతి అడుగూ సంతోషంతో నిండుతుంది. జీవిత భాగస్వామికి ఎప్పటికప్పుడు తాజాగా తీయని ప్రేమను అందించగలిగితే. ఆ ఇరువురి జీవితం నందనవనమవుతుంది. ఆ జంట అనుబంధం మాటలకందని భావమవుతుంది. ❑

## చెలి చిట్కా

బాదంపప్పు ఎక్కువకాలం తాజాగా ఉండాలంటే.. వాటిని నిల్వ చేసే డబ్బాలో రెండు మూడు చెంచాల పంచదార వేయండి.



## సూపీ నూడుల్స్

కప్పు, క్యాబేజి తురుము - అరకప్పు, క్యారెట్ - ఒకటి, ఉల్లిపాయ - ఒకటి క్యాప్సికమ్ - ఒకటి, పచ్చి బఠాణీలు-రెండు చెంచాలు, నీల్లు - లీటరు, సన్నగా తరిగిన వెల్లుల్లి పలుకులు - చెంచా, ఉప్పు - చెంచా, మిరియాలపొడి - చెంచా, మొక్కజొన్నపిండి - చెంచా, తరిగిన ఉల్లిపొరక - చెంచా.

**తయారీ విధానం :** పచ్చి బఠాణీలు, ఉల్లిపొరక తప్పించి మిగతా కాయగూరలు, వెల్లుల్లి పలుకులని కుక్కర్‌లో రెండు విజల్స్ వచ్చేంతవరకూ ఉడికించుకోవాల. కుక్కర్ మూత తీసి కాయగూర ముక్కలని వడకట్టి పక్కన పెట్టకోవాలి. కాయగూరలు ఉడికించిన నీటిలోనే పచ్చి బఠానీలు, నూడుల్స్, ఉప్పు, మిరియాలపొడి వేసుకుని ఉడికించుకోవాలి. కొద్దిగా నీల్లు తీసుకుని అందులో మొక్క జొన్నపిండి వేసి కలిపి ఉడుకు తున్న నూడుల్స్‌లో వేసు కోవాలి. కొద్దిగా చిక్కగా మార గానే కాయగూర ముక్కలు, ఉల్లిపొరక వేసుకుంటే సూపీ నూడుల్స్ సిద్ధం. ❑



# చదువులో లోపాలను సరిదిద్దండి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న :** మా అమ్మాయి చదువంటే భయపడిపోతున్నది. కళ్ళు పెద్దవి కడుపు చిన్నది అన్నట్టు ప్రవర్తిస్తోంది. అంటే ఐఐటిలో సీటు సాధించి గొప్ప ఇంజనీర్ కావాలని లక్ష్యం పెట్టుకున్నది. అయితే ఇంటర్ మొదటి సంవత్సరం పాస్ కావడమే కష్టం అన్నట్టు ఉంది. కాలేజీలో చెప్పేది అర్థం కావడం లేదని ఏడుస్తున్నది. మ్యాథ్స్, ఫిజిక్సు, కెమిస్ట్రీ మూడు కష్టంగా ఉన్నాయని అంటున్నది. పోనీ అలా అయితే గ్రూపు మార్చి ఆర్ట్సు సబ్జెక్టులు చదవమంటే ససేమిరా అంటున్నది. ఎలాగైనా ఐఐటిలో సీటు సాధించాలి అంటున్నది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రెండు కాలేజీలు మార్చిము. అయినా ఆమెలో మార్పు రావడం లేదు. రోజు కాలేజీ నుంచి ఇంటికి రాగానే ఏడుస్తోంది. ఇంట్లో అందరిపైన కోపం ప్రదర్శిస్తోంది. సరిగా అన్నం తినడం లేదు. రోజు రోజుకు చిక్కిపోతున్నది. చేతులు, కాళ్ళు, శరీరం చమటతో తడిచిపోయిచల్లబడుతున్నది. బరువు కూడ బాగా తగ్గి 38 కిలోలు ఉన్నది. ఇప్పుడు మరొక పేరున్న కాలేజీలో చేర్పించమని మొండికేస్తున్నది. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా దేవుని ఫోటోలు కనిపించినా, గుడి ముందు వెళ్లినా నోటితో గొనుగుతుంటుంది దేవుళ్లను తిడుతుంది. అది తప్పని చెపితే వారి వల్లనే కదా తనకు చదువు రావడం లేదని విమర్శలు చేస్తుంది. మాకు ఒకతే అమ్మాయి మేము వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నాము. నేను, మావారు డిగ్రీ వరకు చదువుకున్నాము. అయితే ఉద్యోగాలు దొరకనందున ఉన్న పొలం చూసుకుంటూ, పది ఆవులు పెంచుకుంటున్నాము. మేము బాగా చదవకపోవడంవల్ల ఉద్యోగాలు రాలేదని ఆమెను చక్కగా చదివిస్తే మంచి ఉద్యోగం వస్తుందని భావించాము. అందుకని చిన్నప్పటి నుంచి ఆమెకు మంచి లక్ష్యాలు ఎంచుకోమని చెప్పేవాళ్లము మేము ఆమెను డాక్టరు చేయాలని తలపోశాము. అయితే ఆమె ఇంజనీరు కావాలని లక్ష్యంగా పెట్టుకున్నది. దీంతో ఐఐటి లేదా ఎన్ఐటిలో సీటు సాంధించాలని లక్ష్యంగా పెట్టుకోమని చెప్పాము. అయితే ఇప్పుడు ఆమె ఆ లక్ష్యం సాధించలేనన్న భయం పెంచుకుని బాధపడుతున్నది. సానుకూలంగా ఆలోచించమని, ఓటమే విజయానికి పునాది అని ప్రేరణ కల్పించినప్పటికీ ఆమెలో మార్పు రావడం లేదు. ఆత్మవిశ్వాసం కృషి పట్టుదల లక్ష్యసాధనకు మూలమని చెప్పినప్పటికీ ఆమె ఆత్మన్యూనతతో కొట్టుమిట్టాడుతున్నది. ఇటీవల ప్రముఖ రచయితలు రాసిన పుస్తకాలు తెచ్చి ఇచ్చాము. అవి చదివి ధైర్యంగా ముందుకు వెళ్లమని చెప్పినప్పటికి ప్రయోజనం లేకపోతున్నది. రోజు రోజుకు చిక్కిపోతున్నందున ఆకలి వేయడానికి బరువు పెరగడానికి మంచి మందులు ఇమ్మని డాక్టరును కలిశాము. ఆయన అన్ని విని సైకాలజిస్టుకు చూపమని సలహా ఇచ్చారు. మానసిక ఒత్తిడివల్ల ఆకలి క్షీణించిందని చెప్పారు. అయితే ఏదో మందులు ఇచ్చి క్రమం తప్పకుండా వాడమన్నారు. చదువు రాకపోతే సైకాలజిస్టు ఏమి చేస్తారో నాకు అర్థం కావడం లేదు. ఈ దశలో మా అమ్మాయికి ధైర్యం రావాలంటే ఏమి చేయాలో సూచించండి. **- ఒక సోదరి, రాయచోటి**



**జవాబు:** అమ్మా మీ అమ్మాయి లక్ష్యం మంచిదే. మీ ప్రోత్సాహం కూడ మంచిదే. మీరే కాదు ప్రతి తల్లి, తండ్రి కూడ తమ పిల్లలను బాగా చదివించి గొప్పవారిని చేయాలని కలలు కంటారు. అయితే పిల్లలు శక్తి సామర్థ్యాలు, తెలివితేటలను సరిగా అంచనా వేయడంలో కొందరు విఫలమవుతుంటారు. సమాజాన్ని, తెలిసిన వారిని చూసి ఏలాని, చదువు లేదా వృత్తి, ఉద్యోగాలు గొప్పవనుకుంటారు. వాటిని పిల్లలపై రుద్దడానికి ప్రయత్నిస్తారు. పిల్లలు కూడా తమ స్థాయి తెలుసు కోకుండా లక్ష్యాలు నిర్దేశించుకుంటారు. ఇక కాలేజీలు, చదువు చెప్పే లెక్చరర్లు, టీచర్లు కొందరు గుడ్డిగా పాఠాలు చెప్పడానికి పరిమితం అవుతున్నారు. పాఠాలను అర్థమయ్యేలా చెప్పడం కంటే బట్టీ పట్టించడానికే ఎక్కువ శ్రమ పడుతుంటారు. దీనివల్ల చదువులో మూల సూత్రాలు అర్థం కాక చదివిన పాఠాలను అర్థం చేసుకోలేక పలువురు విద్యార్థులు ఇబ్బంది పడుతుంటారు. కొంతమందికి బట్టీపట్టడం సులభంగా ఉంటుంది. అయితే అలాంటి వారు కూడ ఉన్నత చదువులు చదివేటప్పుడు ఇబ్బందులు పడు తుంటారు. అయితే కొందరు మాత్రం తమ లోపాలను గుర్తించి, మూల సూత్రాలను తిరిగి నేర్చుకుని చదువులో రాణిస్తుంటారు. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమెలో ఉన్నత మైన లక్ష్యం ఉంది. అయితే ఆమెకు పాఠాలు సరిగా అర్థం కావడం లేదని తెలుస్తున్నది. దీనివల్ల ఆమెలో విసుగు, భయం, ఆందోళన, ఒత్తిడి పెరిగి పోతున్నది. ఒత్తిడివల్ల ఆకలి మందగించడం, నిద్రపట్టక పోవడం, ఏడవడం జరుగుతున్నది. అలాగే ఆమె దేవుళ్ళను చూసి గొనగడాన్ని బట్టి చూస్తే ఆమెలో అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ కూడ ఉన్నట్టు భావించాలి. కాబట్టి ముందు ఆమెకు కౌన్సెలింగ్ చేయించండి. అదే సమాయంలో మంచి లెక్చరర్ల ద్వారా చదువులో సమస్యలను తొలగించండి. చదువులో మెళుకువలను నేర్పించండి. దీంతో పాటు రోజు కొద్దిసేపు శారీరక వ్యాయామాలు చేయించడం మంచిది. సమతుల ఆహారం, సరిపడ నిద్ర, ఒత్తిళ్ళ నిర్వహణ కూడ అవసరమని గుర్తించండి. పాఠాలు అర్థమైతే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని గుర్తించండి. తరువాత లక్ష్యసాధన సులవు అవుతుంది. ❑

వ్యథ

# కాకా పురాణిక్

ఆధ్యాత్మికం

**సాయిబాబా** షిరిడీ గ్రామాన్ని విడిచి (దగ్గరనున్న ఒకటి, రెండు గ్రామాలకుతప్ప) ఎక్కుడకూ పోయినట్లు దాఖలాలులేవు. కానీ, ఇతర ప్రదేశాలలో జరిగే సంగతులు ఆయనకు తెలుసును. ఇతర సద్గురువులను గూర్చి కూడా తెలుసు. తెలియచేయటమేకాదు, భౌతిక రూపాలు మాత్రమే వేరు అని సాయి తెలియచేస్తారు. ధోపేశ్వర్‌లో కాక పురాణిక్ అనే మహనీయుడు ఉండేవాడు. డాక్టర్ పండిత్ ఆయన భక్తుడు. పండిత్ ఒకసారి షిరిడీకి వచ్చి సాయి బాబాకు త్రిపుంద్ర రేఖలు దిద్ది, కంఠానికి చందనం పూసాడు. సాయికి అంతకు ముందు ఎప్పుడూ అలా చేయలేదు. అలా చేయనివ్వటానికి కారణాన్ని దాదా కేల్కర్ అడగగా 'నేను (పండిత్) బ్రాహ్మణుడను, బాబా ముసల్మాన్ కదా ఎలా పూజించటం అని సంకోచించకుండా, తన గురవైన కాక (పురాణిక్)గా భావించి పూజించాడు. అని సాయి చెప్పాడు. హరి వినాయక్ సాతే పూనాలో ఉన్నత ప్రభుత్వోద్యోగిగా ఉన్నాడు. ఆ సమయంలో కాకా పురాణిక్ పూనాకు వచ్చి, దేవ్ అనే భక్తుని ఇంట్లో ఉన్నాడు. సాఠే, కాకా పురాణిక్‌ను తన గృహానికి విచ్చేయమని కోరాడు. తీరుబడి లేనందువల్ల రాలేనని సున్నితంగా చెప్పారు కాక పురాణిక్. సాఠే ఆఫీసుకు వెళ్ళాడు. వెంటనే కబురు వచ్చింది కాకా పురాణిక్ నుండి సాఠేకు. ఆ కబురు విన్న వెంటనే కాకా పురాణిక్ తన గృహానికి వచ్చేందుకు రవాణా సౌకర్యాన్ని కలుగచేశాడు. సాఠే గృహానికి చేరాడు. కాకా పురాణిక్ కేదా వేంచేశారు. సాఠే ముక్కుసూటి మనిషి, అందరితోను సూటిగా మాట్లాడతాడు. 'హమహారాజ్, ఉదయం అడిగితే నేను రాలేనని చెప్పారు గదా! ఇంతలో మనసు మార్చుకుని వచ్చారు. కారణం ఏమిటి? అడిగాడు సాఠే కాకా పురాణిక్‌ను. సాఠే ఇంట్లో తగిలించి ఉన్న సాయిబాబా ఫోటోను చూపిస్తూ, కాకా పురాణిక్ 'నేను మీ ఇంటికి వచ్చి, నిన్ను చూసేదాక, మీరు (సాయిబాబా) నన్ను నిలువనీయలేదు' అన్నారు. కాక పురాణిక్ మాఘ శుద్ధ త్రయోదశినాడు (ఫిబ్రవరి చివరిలో) శరీరాన్ని విడిచారు. ఆ సద్గురువులను స్మరించి, తరించెదము గాక!



**- యం.పి.సాయినాథ్**







ఈవెంట్ పిక్స్: హోలీ వేడుకల్లో సినీ సెలబ్రిటీలు

# ‘మీటర్’ టీజర్ లాంచ్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ మీటర్... నూతన దర్శకుడు రమేష్ కదూరి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న విడుదల కానుంది.. టీజర్‌ను ప్రముఖ దర్శకుడు బాబీ విడుదల చేశారు. ఈసందర్భంగా దర్శకుడు బాబీ మాట్లాడారు.. నిర్మాత చెర్రీగారు చాలా క్లాస్‌గా కన్పిస్తారుగానీ, లోపల మాసన మీటర్ ఉందన్నారు. మా అసోసియేషన్ రమేష్‌పై నమ్మకం ఉంచి ఈసినిమా ఇచ్చిన చెర్రీ, మైత్రీ



మూవీ మేకర్స్ కిరణ్ అబ్బవరంకు ధన్యవాదాలు అన్నారు. ఈసినిమాతో కిరణ్ అబ్బవరంకు మాస్ మీటర్‌ను సెట్ చేస్తుందన్నారు. టీజర్ చూస్తుంటే పక్కా మాస్ కమర్షియల్ మీటర్ అన్పిస్తోందన్నారు. ఈసినిమా యూనిట్ అందరికీ ఆల్‌దిబెస్ట్ అన్నారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, చిన్నపుడు ఎలాంటి సినిమాలు చూసి థియేటర్‌లో విజిల్స్ కొట్టి గోఎల చేశానో అలాంటి సబ్జెక్టు ఉన్న సినిమా అన్నారు. ఒక యంగ్ హీరోని నమ్మి ఇంత పెట్టుబడి పెట్టటం చిన్న విషయం కాదన్నారు. నన్ను నమ్మి ఇంత పెట్టుబడి పెట్టిన నిర్మాత చెర్రీగారికి ధన్యవాదాలు అన్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తీశారన్నారు..ఈచిత్రం అందరినీ ఆకుట్టకునేలా ఉంటుందన్నారు. నిర్మాత చెర్రి, మైత్రీ మూవీ మేకర్స్ సిఇఒ చిరంజీవి, హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తున్నారు. సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు..

# గౌతమ్ కార్తీక్ ‘ఆగస్టు 16, 1947’

దేశ స్వాతంత్ర్యం గురించి ఇప్పటి వరకు ఎవరూ చెప్పని షాకింగ్ కథతో ఏఆర్ మురుగదాస్ ప్రొడక్షన్ ఆగస్టు 16, 1947 సినిమాను ప్రేక్షకులముందుకు తీసుకువస్తోంది. గౌతమ్ కార్తీక్ హీోగా వర్పుల్‌బుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఏఆర్ రెహమాన్ ప్రొడక్షన్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలపై ఏఆర్ మురుగదాస్, ఓం ప్రకాష్ బట్, నర్సీరామ్‌చౌదరి సంయుక్తంగా నిర్మించిన



చిత్రమిది.. ఏప్రిల్ 7న ఆగస్టు 16, 1947 చిత్రాన్ని ప్రేక్షకులముందుకు ఈచిత్రాన్ని తీసుకువస్తున్నట్టు నిర్మాతలు తెలిపారు. తమిళంతోపాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు భాషల్లో ఈసినిమాను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ప్రేక్షకులను స్వాతంత్ర్యం వచ్చిన సమయానికి ఈసినిమా తీసుకువెళ్తుందని, యూనిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని నిర్మాతలు తెలిపారు.పోన్‌కుమార్ దర్శకత్వం వహించారు.. గౌతమ్ కార్తీక్ సరసన రేవతి నటించారు.. హీరోయిన్‌గా ఆమెకిది తొలి చిత్రం.. ఈసందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలోని ఒక పల్లెటూరిలో జరిగే కథతో రూపొందించిన హిస్టారికల్ సినిమా అని

# పాట విజయం సంతోషాన్నిచ్చింది

ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ పలానా అబ్బాయి పలానా అమ్మాయి.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు.. శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. నాగశౌర్య, మాళవిక నాయర్ జంటగా నటిస్తున్నారు. కళ్యాణిమాలిక్ సంగీతం అందిస్తున్నారు. మార్చి 17న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్ మీడియాతో మాట్లాడారు.



ఆయన మాటల్లోనే.. చెక్ సినిమా తర్వాత కోవిడ్ కారణంగా కాస్త విరామం వచ్చింది.. కానీ 2022 ద్వితీయార్ధం నుంచి జీవింలో ఎపుడూ లేనంత సంతోషంగా ఉన్నాను.. పలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి మార్చి 17న విడుదల కానుంది.. దాని తర్వాత ఇంటింటి రామాయణం, విద్యవాసుల అహం రానున్నా యి. వీటితోపాటు మరో రెండు వెబ్‌సిరీస్‌లు చేస్తున్నాను.. ప్రస్తుతం వర్క్‌పరంగా సంతృప్తిగా ఉన్నాను. ఇటీవల విడుదలైన కనుల చాటు మేఘమా పాటకు వస్తున్న స్పందన నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది.. ప్రేమలు చాలా రకాలుగా ఉంటాయి. ఇది మోహం లేని మధురమైన ప్రేమ.. ఇటువంటి సంద్భంలో వచ్చినప్రేమ పాటను నేను ఇప్పటి వరకు చేయలేదు.. శ్రీనివాస్‌గారి అభిరుచికి తగ్గట్టుగా స్వరపరచటం జరిగింది.. కేవలం ట్యూన్ మాత్రమే కాదు.. లక్ష్మీభూపాల్ రాసిన లిరిక్స్, అభాస్ జోషి గాత్రం ఎంతో నచ్చాయి. ఈ పాట హిట్ అవ్వటంతో వాళ్ల ప్రమేయం చాలా ఉంది. రూపుదిద్దుకుంటున్నపుడే ఈ పాట హిట్ అవుతుందని నాకు తెలుసు.. అందుకు ముందు నుంచే ఆ పాట పట్ల ప్రేమ పెంచుకుంటూ వచ్చాను.. దానికి తగ్గట్టుగానే విడుదలవ్వగానే అందరికీ నచ్చటం సంతోషాన్నిచ్చింది. కాగా నిజానికి ఈ సినిమాకు మందుగా వివేక్‌సాగర్ సంగీత దర్శ కుడు. ఐదుపాటల్లో ఆయనొక పాట స్వరపరిచారు. ఈసినిమా 2019లోనే మొదలైంది.. కానీ కోవిడ్ కారణంగా దాదాపు రెండేళ్ల గ్యాప్ వచ్చింది.. ఆ తర్వాత వివేక్‌గారు, శ్రీనివాస్‌గారు అడగటంతో నేను ఈ ప్రాజెక్టులోని వచ్చాను. వివేక్ సాగర్ స్వరపరిచిన పాట అప్పటికే షూటింగ్ అయిపోవటంతో మిగతా నాలుగు పాటలు, నేపథ్య సంగీతం నేను అందించాను. అవకాశమొస్తే కమర్షియల్ సినిమాలు కచ్చితంగా చేస్తాను.. అధినాయకుడు, బాస్ సినిమాలు చేశాను.. కానీ ఆశించినస్థాయిలో ఆడలేదు. అవి సూపర్‌హిట్ అయ్యుంటే వరుస అవకాశాలు వచ్చేవి అనుకుం టున్నాను.. సంగీతం విషయంలో అధిక భాగం దర్శకులదే పాత్ర ఉంటుంది.. దర్శకుడి అభిరుచిని బట్టే సినిమా, సంగీతం ఉంటాయి.. మనం చేసే పనిలో మన స్వభావం కన్పిస్తుంది.. నా సంగీతం బాగుందంటే అందులో చాలా వరకు నా దర్శకులకే క్రెడిట్ ఇస్తాను.




స్వీటీ బ్యూటీ అనుష్క శెట్టి, నవీన్ పోలిశెట్టి ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. యూవీ క్రియేషన్స్ బ్యార్‌పై రూపొందుతోంది. ఈచిత్రానికి మహేష్ కుమార్ దర్శకుడు. తాజాగా ఈచిత్రం నుంచి మహిళా దినోత్సవం సందర్భంగా అనుష్క శెట్టి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లో అనుష్క చాలా అందంగా కన్పిస్తోంది. విదేశీ లొకేషన్‌లో ఓ బిజీ రోడ్ తనదైన శైలిలో నవ్వుతూ రోడ్ దాటుతున్నట్టుగా ఉంది.. తన లుక్ కూడ చాలా హాట్‌గా ఉంది.. తెలుగుతోపాటు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోప్ల విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన ఫస్టలుక్‌తో అంచనాలు పెరిగాయి.. ఈచిత్రాన్ని వేసవిలో విడుదల చేయబోతున్నారు.. రథన్ సంగీతం అందిస్తున్నారు..

# ‘గీత సాక్షిగా’ రిలీజ్ డేట్ ఫిక్స్

నిజఘటనల ఆధారంగా రూపొందిన ఇన్‌టెన్స్ ఎమోషనల్‌డ్రామా గీత సాక్షిగా.. ఆదర్శ్, చిత్రా శుక్లా జంటగా నటించారు. ఈచిత్రం ప్రకటించినప్పటి నుంచి అందరిలో తెలియని ఆసక్తిని క్రియేట్ చేసింది. అంతేకాకుండా ప్రమోషనల్ యాక్టివిటీస్‌తో పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది...



ఇటీవల విడుదలైన మూవీ ఫస్టలుక్, టీజర్, సాంగ్‌తో సినిమాపై మంచి వైబ్ క్రియేట్ అయ్యిం ది.. హోలీ సందర్భంగా తాజాగా మేకర్స్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈసినిమాను మార్చి 22న తెలుగు, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నట్టు ప్రకటిస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈచిత్రం తెలుగుతో పాటు హిందీలోనూ రిలీజ్ కానుంది.. మంచి సినిమాలను ప్రేక్షకులు ఎప్పటికీ ఆదరిస్తారని గీతసాక్షిగా మరోసారి ప్రూవ్ చేసింది.. నిజజీవిత ఘటనల ఆధారంగా మంచి కంటెంట్ ఓరియెంటెడ్ కథను అందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.. ఈ చిత్రంలో చరిష్మా కీరోల్ పోషించింది. ఆమె చుట్టూనే కథాంశం తిరుగుతుందని మేకర్స్ తెలిపారు. శ్రీకాంత్ అయ్యంగార్, రూపేష్ శెట్టి, చరిష్మా, భరణిశంకర్ తదితరులు నటిస్తున్నారు. చేతన్‌రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై చేతన్ రాజ్ ఈసినిమాను నిర్మించటమే కాకుండా స్టోరీ కూడ రాశారు.

# ఎంటర్‌టైనర్‌గా సిఎస్ఐ సనాతన్

చాగంటి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో శ్రీమతి సునిత సమర్పణలో అజయ్ శ్రీనివాస్ నిర్మించిన చిత్రం సిఎస్ఐ సనాతన్.. ఆది సాయికుమార్, మిషా నారంగ్, నందినీరాయ్, వాసంతి, తారక్ పొన్నప్ప, ఆలీ రజా, ఖయ్యూమ్ నటిస్తున్నారు. ఈ శుక్రవారం ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత డిఎస్‌రావు మాట్లాడారు. ఇలాంటి సినిమాలు ప్రేక్షకులకు బాగా నచ్చుతాయన్నారు. శాంతయ్యగారు కథలను నమ్మే వ్యక్తి అన్నారు. నేను



నిర్మించిన సినిమాలకు కథల విషయంలో సలహాలు ఇచ్చేవారన్నారు. ఇపుడుప్రేక్షకుల ట్రెండ్ మారిందని,హీరోలను బట్టి కాక కంటెంట్‌కే ఓటు వేస్తున్నారన్నారు. ఆ కంటెంట్ ట్రైలర్‌లోనే చూపించగలిగితే కచ్చితంగా థియేటర్ వరకూ వస్తారన్నారు.. నిర్మాత అజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆది అన్నకు ఈ కథచెప్పగానే ఆయన చాలా ఎగ్జయిట్ అయ్యారన్నారు. ఈ సినిమాపై నమ్మకంతో థియేటర్‌కు వచ్చే ఆడియెన్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ డిజప్పాయింట్ కారని కచ్చితంగా చెప్పగలను అన్నారు. కార్యక్రమంలో నటుడు ఆది సాయికుమార్, నటి వాసంతి, యాంకర్ కమ్ యాక్టర్ రోజా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కుమార్, శివ కార్తిక్, నటుడు నాగేశ్వరరావు, దర్శకుడు శివశంకర్ దేవ్ మాట్లాడారు,.

# ‘దసరా’ నుంచి మూడో పాట

నాచురల్‌స్టార్ నాని పాన్‌ఇండియా చిత్రం దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో ఒకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం టీజర్, మొదటి రెండు పాటలకు అన్ని భాషల్లో అద్భుతమైన స్పందన వచ్చిది. సంతోష్ నారాయణ్ విభిన్న ట్రాక్‌లతో కూడిన ఆల్బమ్‌ను స్కోర్ చేశారు. మూడవ సింగిల్ చమ్కీల అంగి లేసి పాట ఇపుడు విడుదలైంది.. ఈ పాట ప్రతి పెళ్లిళ్ల సీజన్‌కి సెట్ అయ్యేలా మెలొడీ, సంతోష్ నారాయణ్



డీప్ రూటెడ్ సాంగ్‌ని స్కోర్ చేశారు. ఈ పాటలో నాని దసరా బుల్లోడులా కన్పించారు. కీర్తి సురేష్ చీరలో అందంగా కన్పించింది.. భార్యాభర్తలకు ఒకరిపై మరొకరు ఉండే అభిప్రా యాలను కాసర్ల శ్యామ్ తనసాహిత్యంతో అందంగా ఆవిష్కరించారు.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానంపై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్న ఈచిత్రంలో దీక్షిత్ శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి 30 తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ‘యాంగర్ టేల్స్’కు రిలేట్ అవుతారు

సుహాస్, తరుణ్‌భాస్కర్, బిందుమాధవి, మడోన్నా సెబాస్టియన్ తదితరులు నటిం చిన వెబ్‌సిరీసన యాంగర్ టేల్స్.. ఫ్యాన్‌మేడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నాలుగు భిన్నమైన కథలతో రూపొందిన ఈఅంథాలజీ డిస్నీ ప్లస్‌హాట్‌స్టార్‌లో ఈనెల 9 నుంచి స్ట్రీమ్ కాబోతోంది.. నితిన్ ప్రభల తిలక్ డైరెక్టు చేసిన ఈసిరీస్‌కు సంబం ధించిన నాలుగు కథలను నలుగురు సినిమాటోగ్రాఫ ర్లు పనిచేయటం విశేషం.. ఈసందర్భంగా ఈసిరీస్‌కు సంబంధించి ప్రీరిలీజ్ ఈవెంట్




జరిగింది.. ఈ సందర్భంగా నిర్మాతల్లో ఒకరైన శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు.. దర్శకుడు నితిన్ ఈ కథ చెప్పిన పుడు బాగా నచ్చిందన్నారు. ఈసిరీస్ నిర్మాణంలో ఆర్టిస్టుతోపాటు టెక్నీషియన్లు అంతా బాగా కోఆపరేట్ చేశారని అన్నారు. షూటింగ్ అంతా చాలా కూల్‌గా జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కథలతో వస్తామన్నారు. కార్యక్రమంలో రచయిత, ఎగ్జిక్యూటివ్: ప్రొడ్యూసర్ కార్తికేయ, సంగీత దర్శకుడు స్మరణ్ సాయి, యాంగర్ టేల్స్ సిరీస్‌తో నటుడిగా పరిచయం అవుతున్న ఫణి ఆచార్య, దర్శకుడు నుంచి నటుడిగా మారిన వెంకటేష్ మహా, రాధ పాత్రలో నటించిన బిందుమాధవి, ప్రముఖ దర్శకుడు సందీప్ రాజ్, ప్రముఖ నిర్మాత శరత్, సుహాస్, ప్రభల నితిన్ తికల్, షణ్ముఖ్ ప్రశాంత్ తదితరులు మాట్లాడారు.

# రామబాణం .. భైరవిగా డింపుల్ హాయతి



గోపీచంద్, దర్శకుడు శ్రీవాసన కలిసి రెండు బ్లాక్‌బస్టర్స్ అందించారు. ఇపుడు వారి మూడోచిత్రం రామబాణం..తో హ్యాట్రిక్ పూర్తి చేయనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గోపీచంద్‌కు జోడీగా డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది. హోలీ, మహిళా దినోత్సవం సందర్భంగా ఈసినిమా నుంచి డింపుల్ హాయతి పాత్రను పరిచయం చేయశారు.. ఎత్నిక్ వేర్‌లో అద్భుతంగా కన్పించిన డింపుల్. భైరవిగా స్టైల్‌గా ఎంట్రీ ఇచ్చింది.. మిక్కీ జె మేయర్ ఈ వీడియోకు అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్‌చేశారు.. ఈచిత్రంలో జగపతి బాబు, ఖుష్బూ, గోపీచంద్ అన్నా వదినల పాత్రలు పోషించారు.. సోషల్ మెసేజ్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషన్స్ మేళవించిన బలమైన కథాంశంతో రూపొందిన చిత్రం రామబాణం.. గోపీచంద్ పూర్తిభిన్నమైన పాత్రలోకన్పించనున్నారు. సమ్మర్ కానుకగా ఈచిత్రం మే 5న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ‘సత్తిగాని రెండెకరాలు’ టీజర్

తెలుగు ఓటిటి మాధ్యమం ఆహా సరికొత్త కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. ఇపుడు సత్తిగాని రెండు ఎకరాలు.సినిమా స్ట్రీమింగ్‌కు రాబోతోంది.. ఆహా. మైత్రీ మూవీ మేకర్స్ కలిసి నిర్మించిన చిత్రమిది.. అభినవ్ దండా దర్శకుడు ఈసినిమా మార్చి 17 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ అవుతుంది.. ఇటీవల ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. ఈసినిమాలో పుష్పఫేం కేశవ్ హీరోగా నటిస్తున్నారు. వెన్నెల కిశోర్, బిత్తిరి సత్తి, మోహనశ్రీ సురాగ, రాజ్ తిరందాసు, అనీషా దామా



ఇతర కీలకపాత్రల్లో టిస్తున్నారు.. గ్రామీణ ప్రాంతాల జీవితాలకు అద్దంపట్టేలా కన్పిస్తోంది టీజర్... జగదీష్ ప్రతాప్ ఇప్పటి వరకు చేయని ఓ డిఫరెంట్ రోల్‌లో కన్పించనున్నారు.. కూతురు కోసం సర్వస్వం త్యాగం చేయాలనుకునే తండ్రి పాత్రలో ఓ బలమైన ఎమోషన్ సినిమాలో రన్ అవుతుంది అర్థమవుతుంది.. అలాగే ఆద్యంతం నవ్వులతో , ఆనూహ్యమైన మలుపులతో అలరిస్తుందని తెలుస్తోంది.. నిర్మాత మైత్రీ మూవీమేకర్స్ వై.రవిశంకర్ మాట్లాడుతూ, ఎంతో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌ను మిక్స్‌చేసి సత్తిగాని రెండెకరాలు స్క్రిప్టు చేశామన్నారు. ప్రేక్షకులకు ఎపుడూ ఏదో కొత్తగా చెప్పాలని వారిని వినోదింపజేయాలని ఫిల్మ్‌మేకర్‌గా నా ఆలోచన అందులో భాగంగానే ఆహాతో కలిసి ఈసినిమాను నిర్మించామన్నారు. మార్చి 17న విడుదల చేస్తామన్నారు..

## కవితను చూసి తెలంగాణ సిగ్గుతో తలవంచుకుంటోంది: ఎంపి అరవింద్

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** తెలంగాణ మొదటి, ఇటీవలం ఉద్యమంలో ఎవరికి తలవంచలేదని, కానీ ఇప్పుడు మీ ప్రమేయం చూసి దేశం ముందు సిగ్గుతో తెలంగాణ తలవంచుతోందని ఎంపి అరవింద్ అన్నారు. బుధవారం ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు జారీ చేయడంపై ఎంటి అరవింద్ ట్వీట్టర్ వేదికగా పలు వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ ప్రభుత్వం 2014-2018 వరకు ఒక్క మహిళా కూడా మంత్రిగా లేదన్నారు. అప్పుడు నిజామబాద్ నుంచి ఎంపిగా ఉన్న కవిత పార్టీలో ఆధిపత్యానికి స్పష్టమైన కారణాల వల్ల మహిళలకు కేబినెట్‌లో అవకాశం లేదన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చేతిలో ఓడిపోయి, ఆ తరువాత నెపోటిజం కోటాలో కవిత ఎమ్మెల్సీ అయ్యారన్నారు. ఇప్పుడు ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలకకుట్రదారుగా రూపుదిద్దుకున్న తరువాత మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడాలని ఆమె హఠాత్తుగా భావించడం, ప్రజల దృష్టిని మరల్చడానికి ఆమె చేరిన వ్యర్థప్రయత్నం మాత్రమే అన్నారు.

## దర్యాప్తు సంస్థలకు, బిజెపికి ఏం సంబంధం?

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబంలో ఎవరిపై ఆరోపణలు వచ్చినా అది మొత్తం తెలంగాణ సమాజంపై వచ్చినట్లు చిత్రీకరించడం సబబుకాదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కవితకు నోటీసులు వస్తాయని ముందే తెలిసి, మహిళా చట్టంపై ధర్నా అని కొత్త రాగం అందుకున్నట్లు ఉం దన్నారు. దర్యాప్తు సంస్థలు వారి పని వారు చేసుకుంటారని, దానికి బిజెపికి ఏమీ సంబంధం ఉండదన్నారు. కక్షసాధింపు చర్యలకు మీరు పాల్పడుతారు కాబట్టి అందరూ మీ లాగే ఉంటారని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో దర్యాప్తు సంస్థలు నమోదు చేసిన కేసులు అన్ని కక్ష సాధింపేనా అని అన్నారు.

## 250 మంది హోంగార్డులను విధుల్లోకి తీసుకోవాలి

### సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో ఆర్డర్ కాపీ లేదని 250 మంది హోంగార్డులను తొలగించారని, వారిని విధుల్లోకి తీసుకోవాలని సిఎం కెసిఆర్‌ను ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. తొలగించిన నాటి వరకు వారు 10 సంవత్సరాలు వివిధ జిల్లాలో హోంగార్డులుగా విధులు నిర్వహించారన్నారు. ఆర్డర్ కాపీ లేదని విధుల నుంచి తొలగించడం దారుణం అన్నారు. 10 సంవత్సరాల నుండి ఉద్యోగాలు లేక వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ ఈ 250 మందిని విధుల్లోకి తీసుకుంటామని అసెంబ్లీలో హామీ ఇచ్చారన్నారు. కానీ వారిని విధుల్లోకి తీసుకోవడంలో జాప్యం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 250 హోంగార్డులను విధుల్లోకి తీసుకుంటామని మాట ఇచ్చారని, వారిని తీసుకోవాలన్నారు. కేబినెట్ సమావేశంలో ఈ 250 మందిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్‌లో మహిళలకు ప్రాధాన్యత లేదు

### టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లో మహిళలకు ప్రాధాన్యత లేదని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. టిఆర్ఎస్ (ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ) పార్టీలో 2014 నుంచి 2018 వరకు మహిళలకు పార్టీ పదవి కానీ మంత్రి పదవి కానీ ఇవ్వలేదన్నారు. ఇదేనా మీ మహిళా ప్రాధాన్యత అంటూ ప్రశ్నించారు. సోనియాగాంధీ ఎక్కువ కాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పనిచేశారన్నారు. అదేవిధంగా యుపిఎ చైర్ పర్సన్‌గా పని చేసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇందిరాగాంధీ, ఏఐసిసి అధ్యక్షురాలు, భారత ప్రధానిగా పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ అత్యున్నత పదవిని అధిరోహించారన్నారు.

## మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ప్రభుత్వాలది అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజీవ్‌గాంధీ స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించడంవల్ల ఎంతోమంది మహిళలు రాజకీయంగా చైతన్యవంతులు అయ్యారన్నారు. సాంకేతిక రంగంలో మహిళలు అభివృద్ధి చెందిన వారి కాళ్ల మీదవాళ్లు నిలబడ్డారంటే అది రాజీవ్‌గాంధీ కృషి ఫలితమేనన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ రాహుల్‌గాంధీకి నక్సలైట్ భావాలు ఉన్నాయని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ దేశాన్ని ఐక్యం చేయడానికి కన్యకుమారిని నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీది శాంతియుత విధానం, సిద్దాంతం అన్నారు. కవితకు ఈడి నోటీసులపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో తాను ఎలాంటి కామెంట్స్ చేయనన్నారు. గతంలో టిడిపిలో ఉన్న సృజనచౌదరి లాంటి వారికి ఇలాంటి నోటీసులు ఇచ్చారన్నారు. బిజెపిలో జాయిన్ అవ్వగానే ఆకేసు ఏమైందో అందరికి తెలుసునన్నారు. బిజెపిరాజకీయం కోసం ఏమైనా చేస్తుందన్నారు. ప్రతిపక్షాలపై ఈడి, సిబిఐ దాడులు బిజెపికి అలావాటే అన్నారు.

## ఇడి, సిబిఐ, ఐటి కేంద్రం చేతుల్లో కీలుబొమ్మలు

### తెలంగాణలో బిజెపి ఆటలు సాగవు: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఇడి, సిబిఐ, ఐటి వంటి దర్యాప్తు సంస్థలు కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా మారాయని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులపై మంత్రి స్పందించి మీడియాతో మాట్లాడారు. కేంద్ర సంస్థలన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. వాటిని ఉపయోగించి ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. విపక్షాలను నిలువరిచేందుకు నాయకులను బ్లాక్ మెయిల్ చేసేందుకు కేంద్ర వ్యవస్థలైన సిబిఐ, ఈడి, ఐటిలను బిజెపి వాడుకుంటుందన్నారు. చట్టసభలో మహిళా రిజర్వేషన్లు కోరుతూ ఈనెల 10వ తేదీన ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష చేయాలని నిర్ణయించారని, ఈ నేపథ్యంలో నోటీసులు జారీ చేయడం బిజెపి కక్ష సాధింపు రాజకీయాలకు ఇది నిదర్శనం అన్నారు. తెలంగాణలో బిజెపి ఆటలు సాగవని, సిఎం కెసిఆర్ ఎవరికి తలవంచే రకం కాదని స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేశారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను బిఆర్ఎస్ పార్టీ ఎండగడుతున్నందుకే ఎమ్మెల్సీ కవితకు నోటీసులు ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రతిపక్షాల నాయకులను టార్గెట్‌గా చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తుందన్నారు. మరి బిజెపి నేతలపై ఎందుకు దాడులు జరగడం లేదని, వారందరూ నీతిమంతులేనా అని ప్రశ్నించారు.

## ఎమ్మెల్సీ కవితకు ఇడి నోటీసులు కక్ష సాధింపే: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడం ఒక కక్ష సాధింపు చర్య అని, ఇది దుర్మార్గపు చర్య అని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. బుధవారం మేయర్ మాట్లాడుతూ లిక్కర్ స్కాం పేరుతో బిజెపి నాటకాలు ఆడుతుందన్నారు. మోడి విధానాలు ఎమర్జెన్సీ కంటే దారుణంగా ఉన్నాయన్నారు. బిజెపి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను వేధించేందుకు వాడుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. కవిత బిఆర్ఎస్ పార్టీ విస్తరణలో క్రియాశీలంగా ఉన్నందుకే బిజెపి కక్ష కట్టిందన్నారు. సిబిఐ, ఈడిల విచారణ తీరు సరిగా లేదని, తప్పుడు కేసులు బనాయిస్తున్న బిజెపికి తెలంగాణలో తగిన గుణపాటం చెబుతుందని, కవితకు అందరూ అండగా ఉంటారన్నారు. ఢిల్లీలో మహిళ హక్కుల రక్షణకు, రిజర్వేషన్లపై ఉద్యమిస్తున్న సమయంలో ఇటువంటి చర్యలు దురదృష్టకరమన్నారు.

# వైద్యరంగానికి పెద్దపీట: మంత్రి కెటిఆర్




బుధవారం వరంగల్ జిల్లాఎనుగల్ గ్రామంలో జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

### ప్రతిమ ఫౌండేషన్ ఉచిత మెగా వైద్యకేన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించిన కెటిఆర్

**పర్వతగిరి, మార్చి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసి పేద వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఐటి,మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య కేన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి ఏనుగల్లు గ్రామానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఈ గ్రామం చుట్టూ ఉన్న తండా ప్రజల కోసం గిరిజన సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా గడ్డపార తండాకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి వసతి కల్పిస్తామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్య మని కరోనా వల్ల ఎంతో మంది ఎన్నో నరకాల ఇబ్బందులు పడ్డారని, విద్య, వైద్య రంగాలకి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్రంలోని 33 జిల్లాలకు జిల్లాకు ఒకటి మెడికల్ ఆసుపత్రి కట్టిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని ప్రతిమ ఫౌండేషన్ మూడు రోజుల పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం గొప్ప విషయమని, డబ్బును అందరు సంపాదిం చాలని, కానీ కొందరు మాత్రమే దానిని మంచి పనులు కోసం ఖర్చు చేస్తారని, పుట్టిన ప్రాంతం మీద ఉన్న మక్కువతోని ప్రతిమ ఫౌండేషన్ వారు ఇంత మంచి కార్యక్రమం చేపట్ట డం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. స్వచ్ఛమైన నీరు,గాలి,ఆహారం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా గోదావరి, కృష్ణ, నీరు ప్రతీ ఇంటికి అందిస్తున్నామన్నారు. హరిత హారంలో 240 కోట్ల మొక్కలను పెట్టి స్వచ్ఛమైన గాలి ని అందిస్తున్నామన్నారు. ఎండాకలంలో కూడా చెరు వులు, కాలవలు, నిండుగా ఉన్నాయి. ప్రతీవాగు మీద చెక్ డ్యాము కనిపిస్తుందని కేసీఆర్ అంటే కేఅంటే కాలు వలు, సీఅంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లు మొత్తం జయలమయం చేయి రైతన్నలకు అండగా నిల బడీ రైతుబంధు ఇచ్చి రైతు బీమా ఇచ్చిన గొప్పవ్యక్తి అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజలకు నేను ఎంత సేవ చేసిన తక్కువే అని ఈ గ్రామ ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి వచ్చానన్నారు. మీ అందరికి రుణపడి ఉంటామన్నారు. ఎవరి సాయం లేకున్నాబాగా ఎదిగి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్న బోయినపల్లి కుటుంబ సభ్యులను అందరు అభినందించాలన్నారు. నా శక్తి కొద్ది ఈ గ్రామం కోసం రోడ్డు సదుపాయాలను కల్పించామన్నారు. మహిళల్లో క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా ఎక్కువ గ్రామాల్లో మహిళలకు ఎక్కువ అవగాహన లేకపోవడం వల్ల టెస్టులు చేయించుకోవడం లేదు. బయట ప్రైవేటుగా ఏయించుకో వాలంటే చాలా ఖర్చు అవుతుందని ప్రతిమ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా క్యాన్సర్ శిబిరం మీకు ఉపయోగపడుతుందన్నారు. మీరు అందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ బోయినపల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్ డా. హరిణి, ప్రతీక్, బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వంగల్ రూర్బ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎంపీలు పసునూరి దయాకర్, ఒద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వరంగల్ జడ్జిచైర్ పర్సన్ గండ్ర జ్యోతి, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ బిడ్డ దొంగ దందాలతో ప్రజలకు ఏం సంబంధం?

### మహిళా దినోత్సవంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ బిడ్డ దొంగ దందాలతో ప్రజలకు ఏం సంబంధం? కవిత దొంగ దందాను ప్రజల కోసం చేస్తున్నారా? రుణ మాఫీకి చేస్తున్నారా? జీతాలు ఇస్తున్నారా? నిరుద్యోగ భృతి ఇస్తున్నారా అం టూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. లిక్కర్ స్కాంతో బిఆర్ఎస్ వికెట్ క్లీన్‌బౌల్డ్ కాబోతుందన్నారు. ఈ స్కాంలో దోషులెవరిని మోడీ ప్రభుత్వం వదలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బండి సంజయ్‌తో పాటు మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి, ఉపాధ్యక్షులు చింతల రాంచంద్రారెడ్డి, కార్యదర్శి జయశ్రీ, జాతీయ మహిళా మోర్చా నాయకులు నళిని, కరుణాగోపాల్, తుల ఉమలు పాల్గొన్నారు. మహిళల గురించి ఆలోచించి, గౌరవించి, ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సాహించే పార్టీ బిజెపి మహిళలు శక్తి స్వరూపులు, దేవతలుగా కొలిచే సంస్కృతి మనదన్నారు. మహిళా ఇంకా వంట గదికే పరిమి తం కావాలనుకోవద్దన్నారు. అయినప్పటికీ వంటకే పరిమితమైన వాళ్లెందరో ఒకప్పుడు కుటుం బాన్ని పోషిస్తున్నారు, మరోవైపు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. వంటు చేసే యాదమ్మ మోదీగారికే వంట పెట్టిందన్నారు. గంగమ్మ వంటి వాళ్లు ఈ రోజు టీవీల్లో యువతతో పోటీ పడుతున్నారన్నారు. తెలంగాణలో మహిళలకు అడుగడుగునా అవమానాలే, ప్రీతి హత్య జరిగితే కెసిఆర్ కొడుకు పరామర్శించే టైం లేదని, కానీ సానియా మీర్జా వద్దకు మాత్రం వెళతారన్నారు. నరేంద్ర మోదీ మహిళల గొప్పతనాన్ని అమెరికాలో చెప్పారన్నారు. బిజెపి సంస్థాగత పదవుల్లో 30శాతం మహిళలకు అవకాశం కల్పిస్తున్నాం అన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి మహిళలు కీలక పాత్ర పోషించాలని, మహిళా సమస్యలపై అలుపెరగని పోరాటం చేయాలన్నారు.

## ఎస్‌బిఐలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ హైదరాబాద్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. భారత రాష్ట్రపతిగా మహిళ ప్రాతినిధ్యం వహించడం ద్వారా దేశ సమాజం ఎదుగుదలలో పాలుపంచుకోవడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా సిజిఎం అమిత్‌జింగ్రాన్ అన్నారు. ఎస్‌బిఐలో వివిధ స్థాయిలో అత్యధిక పోసుల్లో మహిళలు ఉన్నారని చెప్పారు. తమ సంస్థలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ ఎండి గౌరీ, సీనియర్ రిపోర్టర్ కట్టా కవిత, హోప్ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ హిమజ, ఎస్‌బిఐ పదవీ విరమణ చేసిన మహారాఅలీలను అభినందించారు. అలాగే ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ నుపుర్‌జింగ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్టులతో డిజిపి భేటీ



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్టులతో భేటీ అయిన డిజిపి అంజనీ కుమార్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టులతో బుధవారం నాడు డిజిపి అంజనీ కుమార్ భేటీ అయ్యారు. లక్‌డికాపూల్‌లోని తన కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో మహిళా జర్నలిస్టుల సాధక బాధకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు పోలీసు శాఖలో మహిళలకు పెరిగిన ప్రాధాన్యతను ఆయన వివరించారు. పోలీసు శాఖ అందిస్తున్న ఉత్తమ సేవలను, పురుషుల తో పోటీపడి మహిళా పోలీసులు అందిస్తున్న సేవలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కోవిడ్ సమయంలో పోలీసు శాఖ చేబట్టిన చర్యలను వివరించే చిన్నపాటి పుస్తకాన్ని మహిళా జర్నలి స్టులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐడి అదనపు డిజి మహేష్ భగవత్, శాంతి భద్ర తల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఐజిలు చంద్రశేఖర్ రెడ్డి, తరుణ్ జోషి, డిఐజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఆపరేటింగ్ అధికారి డాక్టర్ వి రవిందర్, ఆయన సతీమణి నిర్మల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగినులను సన్మానించారు. అలాగే వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేశారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన పి ఇందిర, ప్రవీణుత, కల్యాణి, భవాని, పద్మా వతి, విద్య, పావని, సునీత, సంపతి, అన్నపూర్ణలను సన్మానించగా, పోటీల్లో గెలుపొందిన లీగల్ సెల్ విభాగ టైపిస్ట్ దివ్యాంగురాలైన నమితను ప్రత్యేకంగా అభినందించారు.

## బాసర అమ్మవారి సన్నిధిలో మహిళా ట్రైనీ ఐఎఎస్‌లు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** బాసర అమ్మవారిని ట్రైనీ ఐఎఎస్‌లు సందర్శించుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం బాసర అమ్మవారి సన్నిధికి దేశంలోని వివిధ రాష్ట్రా క్యాడర్లకు చెందిన 15 మంది మహిళా ట్రైనీ ఐఎఎస్‌లు బాసరలోని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ ఆనవాయితీ మర్యాదలతో మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకకుంకుమార్చన పూజా కార్యక్రమాల తదుపరి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వీరిని పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఆలయ చిత్ర విశిష్టతను గూర్చి వీరికి వివరించారు.

## ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

### తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 8 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌ను బెదిరించిన పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం చిక్కడపల్లిలోని కమిటీ రాష్ట్ర కార్యాలయంలో కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ నల్ల గొండ జిల్లాల్లో బడుగు, బలహీనవర్గాలను రాజకీయాలలో, ప్రధాన పార్టీ నేతలుగా ఉండకుండా అడ్డుపడుతూ తమ ఆధిపత్యం కోసం ఇలాంటి బెదిరింపులు, హత్యా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అవినీతి సొమ్ముతో అక్రమ కాంట్రాక్టర్లతో రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్న కోమటిరెడ్డి అహంకారంతో ఈ విధంగా బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ మహాసభను నిర్వహించి నాటి నుంచి నేటివరకు అనేక పోరాటాలు నిర్వహించిన చెరుకు సుధాకర్‌గౌడ్‌ను చంపుతానని బెదిరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. కోమటిరెడ్డి వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి నిలబడినా చిత్తుచిత్తుగా ఓడించకతప్పదని, ఆయన పతనం నేటితో ప్రారంభమైందని హెచ్చరించారు. ఈ సంఘటనలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీనుంచి బహిష్కరించాలని, చెరుకు సుధాకర్ గౌడ్ ప్రాణానికి హానీ జరగకుండా పూర్తి బాధ్యత కోమటిరెడ్డి వహించాలని, అంతేకాకుండా సుధాకర్‌కు పూర్తి భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ గడ్డమీది విజయ కుమార్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పోతగాని ఐలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టీచర్లు

## స్పౌజ్ బదలీలను వెంటనే చేపట్టండి

### సిఎం కెసిఆర్‌కు మహిళా టీచర్ల విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:** 2100 దరఖాస్తుల్లో కేవలం 30శాతం మాత్రమే స్పౌజ్ బదిలీలు చేపట్టి పూర్తిగా అవకాశం ఉన్న క్యాడర్లను పక్కకు పెట్టం వల్ల బదిలీల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల్లో ఆవేదన మిగిలిందని మహిళా ఉపాధ్యాయులు వాపోయారు. మిగిలిన 70శాతం స్పౌజ్ బదిలీలలను వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మహిళా టీచర్లు విజ్ఞప్తి చేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో మహిళల అవేదన తీర్చండి -స్పౌజ్ బదిలీలతో దంపతుల ను కలపండి అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. దంపతులుగా వేరువేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తుండటంతో ఇటు కుటుంబానికి సరైన న్యాయం చేయలేకపోతున్నామని తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని వాపోయారు. చిన్నచిన్న పిల్లలకు కలిగిన ఉపాధ్యాయుల పరిస్థితి ఒకరకంగా ఉంటే వృద్ధాప్యంతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన టీచర్ల పరిస్థితి మరోరకంగా ఉందని అన్నారు. సుమారు 2100మంది దరఖాస్తు చేసుకోగా అధికారులు కేవలం 650మందినే బదిలీ చేశారని, మిగిలిన వారంతా బదిలీల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎన్నో క్లిష్ట సమస్యలను పరిష్కరించి సిఎం కెసిఆర్ తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టీచర్లు విజయలక్ష్మి, రమాదేవి, షబానాలతోపాటు వివిధ జిల్లాలను నుంచి వచ్చిన టీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామాజిక న్యాయమేది?

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా బిసిలకే అవకాశం ఇవ్వాలి

### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనలో ముగ్గురు అగ్రకుల సామాజిక వర్గాల వారికి కేటాయించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 50శాతం పదవులు బడుగు, బలహీనవర్గాలకు ఇస్తామని పార్టీ రాజ్యాంగంలో రాసుకున్నామని చెప్పిన సిఎం కెసిఆర్ గతంలో జరిగిన ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపుల్లో, అదేవిధంగా రాజ్యసభ పదవుల్లో,మళ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాలకే పెద్దపీట వేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. పక్కరాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్మోహన్‌రెడ్డి తమ రాష్ట్రంలో 18ఎమ్మెల్సీ ఎన్నికల భర్తీలో ఎస్సీ,ఎస్టీ ,బిసిలకు 14పదవులు ఇచ్చి రాజకీయంగా అవకాశం కల్పిస్తే...కెసిఆర్ మాత్రం అగ్రకులాల వారికి అగ్రతాంబూలం ఇస్తున్నాడమన్నారు. గతంలో ఉన్నటువంటి ముగ్గురు ఎమ్మెల్సీలో ఒకరైన గంగాధర్‌గౌడ్ బిసి సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని పక్కకు పెట్టి ,వెలమ సామాజిక వర్గానికి చెందిన నవీన్‌కుమార్‌కు మాత్రం మళ్ళీ అవకాశం కల్పించడం వెనక ఉన్న మతలబేంటని ప్రశ్నించారు. జెండాలు మోసి, జిందాబాదులు కొట్టేది బిసిలైతే పదవులు మానరతం అగ్రకులాలకు ఇస్తారా అని ప్రశ్నించారు. ఇదే వైఖరి అవలంభిస్తే బిఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో మనుగడ సాధించడం కష్టమవుతుందని ఆయన అన్నారు. త్వరలో ప్రకటించే గర్నర్‌కోటాలైనా ఇద్దరు బిసిలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -25

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి8:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగాతగ్గాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజు లో 25పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,855 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3996మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,30,054 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,608మంది కోలుకోగా (99.50శాతం) బుధ వారం 21 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 136 కు చేరింది. బుధవారం జిహెచ్ఎంసి పరిధిలో 18 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## వాగులో పడి తాత, మనవడు మృతి



పిట్టల వెంకటయ్య, జశ్వంత్ (ఫైల్)

**ములుగు, మార్చి 8 ప్రభాతవార్త:** మనవడికి ఈత నేర్పడానికి వెళ్లి వాగులో పడి తాత, మనవడు మృతిచెందిన సంఘటన అడవిమజీద్ గ్రామంలో చోటు చేసుకుంది. ములుగు ఎస్ఐ రంగాకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ములుగు మండలపరిధిలోని అడవిమజీద్‌గ్రామానికి చెందిన పిట్టల వెం కటయ్య(60), మనవడు జశ్వంత్(12) ఇద్దరు కలిసి మంగళవారం మధ్యా హ్నాం పొలం వద్దకు వెళ్తొస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్ళారు. రాత్రి 7అవుతున్నా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పొలం వద్దకు వెళ్ళి చూడగా అక్కడ కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాలు అంతా వెతికినప్పటికీ కనిపించకపోగా కొండపోచమ్మ సాగర్ కాలువ సమీపంలో మృతుని టివిఎస్ వాహనం, బట్టలు, చెప్పులు కనిపించాయి. దీంతో వెం టనే కాలువలో వెతికిన ఫలితం లేకపోగా పక్కనే ఉన్న కుడిగుంట్ల వాగు గుంతలో వెతకగా అందులో తాత, మనవడి శవాలు దొరికాయి. మనవడికి ఈత నేర్పించడం కోసం తాత వాగు వద్దకు వెళ్ళగా వాగుగుంత లోతుగా ఉండడంతో అదుపుతప్పి గుంతలో పడిపోయారని బుధవారం పోలీస్‌స్టేషన్‌లో కుటుం బసభ్యులు ఫిర్యాదు చేశారు. వీరి మరణానికి ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాత, మనవడి మృతితో గ్రామంలో విషా దఛాయలు అలుముకున్నాయి. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సిరీస్ కోసం రెండు జట్లు అమీ తుమీ



## నేడు అహ్మదాబాద్‌లో బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీ చివరిటెస్ట్

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో నాలుగో టెస్టుకు భారత్ సిద్ధం అవుతోంది. ఆసీస్ కూడా సిరీస్‌ను సమంచేయాలన్న పట్టుదలతో ఉంది. సిరీస్‌ను కైవసంచేసుకోవాలంటే టీమిండియా విధిగా గెలవాలి లేదా డ్రాగా ముగియాలి. అదేసమయంలో ఆస్ట్రేలియాకు తప్పక నెగ్గాల్సిన పరిస్థితి. ఇక ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానుంది.

ఈమ్యాచ్‌కోసం భారత్ రెండు మార్పులుచేసే ఛాన్స్ ఉంది. బ్యాట్‌తో విఫలం అవుతున్న వికెట్ కీపర్ శ్రీకర్‌భరత్, శ్రేయస్ అయ్యర్‌లను పక్కటనపెట్టి వారిస్థానాల్లో సూర్యకుమార్‌యాదవ్ ఇషాన్‌కిషన్‌లను తుదిజట్టులోకి తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు సమాచారం. ఇక పిచ్‌లో కూడా మార్పులు ఉండే అవకాశం ఉంది. తొలిమూడు టెస్టులు స్పిన్‌ట్రాక్‌పై జరగ్గా నాలుగో టెస్టుకోసం ఆల్‌రౌండ్ వికెట్‌ను సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తోంది. తొలిరెండురోజులపాటు బౌన్స్ ఉండటంతో చివరిరెండురోజులు స్పిన్నర్లకు అనుకూలించేలా పిచ్‌ను సిద్ధంచేసినట్లు తెలుస్తోంది. ఇక ఈమ్యాచ్‌కోసం రెండు పిచ్‌లను సిద్ధంచేసారు. పేస్‌ట్రాక్‌ను రెడీచేస్తేమాత్రం భారత్‌ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగుతుంది. ఆసందర్భంగా శ్రేయస్ అయ్యర్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో నేరుగా ఫైనల్‌కు చేరాలంటే భారత్ విధిగా చివరి టెస్టులో గెలిచి తీరాలి. డ్రాచేసుకున్నా ఓడినా భారత్ ఫైనల్‌కు చేరే అంశం.

న్యూజిలాండ్, శ్రీలంక జట్లమధ్య జరిగే సిరీస్ ఫలితంపై ఆధారపడి ఉంటుంది. మూడో టెస్టులో నెగ్గిన ఆసీస్ ఇప్పటికే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో తుదిపోరుకు అర్హత సాధించింది. నాలుగో టెస్టులోభారత్ ఒకవేళ ఓడితే అప్పుడు కివీస్‌చేతిలో శ్రీలంక టెస్టుసిరీస్‌ను ఓడాలిస ఉంటుంది. ఇక టీమిండియా తుదిజట్టు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పూజారా, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, జడేజా, అక్షర్‌పటేల్, అశ్విన్, ఉమేశ్‌యాదవ్,సిరాజ్‌లున్నారు.

# సిరీస్ డ్రాగా ముగిసినా మేం బేఫికర్




## ఆసీస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్

**మోతేరా:** భారత గడ్డపై జరుగుతున్న నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని డ్రాచేసుకున్నా చాలని ఆస్ట్రేలియా టీమ్ తాత్కాలిక కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పేర్కొన్నాడు. గురువారంనుంచి గుజరాత్‌లోని మోతేరా స్టేడియంలో నాలుగోటెస్టు ప్రారంభం నేపథ్యంలోస్టీవ్‌స్మిత్ వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. తొలిరెండు టెస్టుల్లోభారత్, మూడో టెస్టులో ఆసీస్ విజయం సాధించాయి. ప్రస్తుతం 1:2తో సిరీస్‌లో వెనకబడిన ఆసీస్‌టీమ్ చివరిటెస్టులో గెలిస్తేనే సిరీస్ డ్రా అవుతుంది. తల్లి ఆరోగ్యం క్షీణించడంతో ఆసీస్ కెప్టెన్ కమిన్స్ స్వదేశానికి వెళ్లిపోయాడు. దీనితోనాలుగోటెస్టులోను కెప్టెన్గా టీమ్‌ను స్మిత్‌నడిపిస్తున్నాడు. భారత్‌గడ్డపై టీమిండియాతో రెండు టెస్టుల్లో గెలవడం ఏ జట్టుకైనా చాలా పెద్దరికార్డు అని, కానీ సిరీస్ ప్రారంభంలో మేం గెలిచే అవకాశాలు సృష్టించుకోలేకపోయామన్నారు. వాస్తవానికి ఆసీస్‌కంటే భారత్‌కే ఇపుడు చివరిటెస్టులో గెలుపు అవసరమని, సిరీస్‌లో 2:1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా అహ్మదాబాద్ టెస్టులో గెలిస్తే ఐసిసి వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్త్‌ని ఖరారుచేసుకుంటుంది. ఒకవేళ ఓడితేమాత్రం న్యూజిలాండ్, శ్రీలంక మధ్యజరిగే రెండు టెస్టుల సిరీస్‌పలితంపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆసీస్‌జట్టు ఫైనల్ బెర్తును ఖరారుచేసుకుంది. అందువల్లనే చివరిటెస్టులో ఆసీస్ చెలరేగిపోయే అవకాశం కూడా లేకపోలేదు.

# పీలే ఆస్తుల్లో 70% పిల్లలకే!






**బ్రాసిలియా:** బ్రెజిల్ లెజండరీ ఫుట్‌బాల్ ఆటగాడు పీలే గత ఏడాది డిసెంబరులో కన్నుమూసిన సంగతి తెలిసిందే. తాజాగా పీలేకు సంబంధించిన ఆస్తుల పంపకాలు లాయర్ల సమక్షంలో కుటుంబసభ్యులకు అప్పగించారు. పీలే కోరికమేరకు వీలునామాలో ఆస్తిలో 30శాతం ఆతని భార్యకు చెందితే మిగిలిన 70శాతం వాటా ఆయన పిల్లలకు పంచాడని తేలింది. పీలే మొత్తం మూడు వివాహాలుచేసుకోగా ఇద్దరితో విడిపోయాడు. చివరిగా 2010నుంచి మార్సియా సిబెలె హోకితో సంబంధం కొనసాగించాడు.

2016లో ఆమెను పెళ్లిచేసుకున్నాడు. పీలే తుదిశ్వాసవరకూ మార్సియా ఆతని పక్కనే ఉండి సపర్యలుచేసింది. అందుకు మరణానంతరం తన ఆస్తిలో 30శాతం వాటా ఇవ్వాలని వీలునామారాసాడు. పీలే చివరిరోజుల్లో గడివపిని గౌరోజాలోని మాన్షన్ హౌస్ విల్లా మార్సియాకు వెళ్లింది. సావోపోలోలోని రిసార్టుకూడా ఆమెకే దక్కుతుంది. మిగిలిన 70శాతం ఆస్తులు పీలే పిల్లలు పంచుకుంటున్నారు. పీలేకు ఏడుగురు పిల్లలు ఉన్నారు. ప్రపంచానికి పరియంలేని మరో కుమార్తెకూడా వీరితో సమానంగా ఆస్తిని పంచుకుంటున్నది. 70శాతం ఆస్తులను ఎనిమిది మంది సమానంగా పంచుకోవాలని రాసాడు. ఆప్రకారమే ఆస్తుల పంపకాలు జరుగుతాయని లాయర్లు తెలిపారు.

# బుమ్రాకు న్యూజిలాండ్‌లో సర్జరీ పూర్తి



**న్యూఢిల్లీ:** టీమిండియా అగ్ర శ్రేణి ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు న్యూజిలాండ్ లోశస్త్రచికిత్స పూర్తి అయింది. 2019 నుంచి వెన్నుగాయంతో బాధపడుతున్న బుమ్రా గడచిన ఆరునెలలుగా క్రికెట్‌కి దూరంగా ఉంటున్నాడు. దాంతో వెన్నుగాయం సమస్య పూర్తిగా తొలగిపోవాలంటే సర్జరీ ఒక్కటే మార్గమని వైద్యులు సూచించడంతో ఇటీవల న్యూజిలాండ్‌కువెళ్లిన బుమ్రా సర్జరీ చేయించుకున్నాడు. సెంట్రల్ కాంట్రాక్టుప్లేయర్ కావడంతో ఈసర్జరీ ఖర్చుమొత్తం బిసిసిఐ భరిస్తోంది. న్యూజి లాండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవన్ స్కౌటెన్ పర్యవేక్షణలో బుమ్రాకి సర్జరీ విజయవం తంగాపూర్తి అయినట్లు బిసిసిఐ ప్రకటించిం ది. బుమ్రా కనీసం ఒక ఆరునెలలు క్రికెట్‌కి దూరంగా ఉండాలి. మార్చి 31నుంచి ప్రారం బం అయ్యే ఐపిఎల్ 2023తోపాటు పాక్‌గడ్డపై జరగాల్సి ఉన్న ఆసియాకప్ 2023కి కూడా బుమ్రా దూరంఅవడం ఖాయమని తెలుస్తోంది.భారత్ వేదికగా ఈఏడాది అక్టోబరునవంబరులో వన్డేప్ర పంచకప్ జరగనుంది. ఈ టోర్నీ టూమ్‌కి బుమ్రా ఫిట్‌నెస్ సాధించే అవకాశం ఉంది. బిసిసిఐ టార్గెట్‌కూడా బుమ్రాని వరల్డ్‌కప్‌టైమ్‌కి ఫిట్‌గా ఉంచాలని తెలుస్తోంది. గత ఏడాది జరిగిన ఆసియా కప్ 2022, టి20 వరల్డ్‌కప్2022లో బుమ్రా లేకపోవడంతో భారత్ జట్టు బౌలింగ్‌లో బలహీనంగా కనిపించింది.



# నేనుకూడా ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు వెళతా!

## బాలీవుడ్‌నటి సైయామి ఖైర్

**ముంబయి:** మహిళా క్రికెట్ ఫీవర్ ప్రతి ఒక్కరికీ పాకింది. తొలిసారిగా బిసిసిఐ ఆధ్వర్యంలో మహిళల ప్రీమియర్‌లీగ్ జరుగుతుంఒది. కొత్తతరం చిన్నారులు క్రికెట్‌ను కెరీర్‌గా మలుచుకోడానికి ఈ లీగ్ అక్కరకొస్తుందని క్రీడా విశ్లేషకులు చెపుతున్నారు. సంపాదనతోపాటు క్రేజ్‌ను కూడా దక్కించుకున్నారు. తాజాగా ఒక బాలివుడ్ క్వీన్ కూడా వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కు వెళతానని వెల్లడించింది. అంతేకాకుండా తానుప్రాక్టీస్‌చేస్తున్న విడియోను తన సోషల్‌మీడియా ఖాతాలో షేర్‌చేసింది. బాలివుడ్‌నటి సైయామి ఖేర్ తెలుగులో సాయిధరమ్‌తేజ్ తొలిసినిమా రేయ్ హీరోయిన్. నాగార్జునతో వైల్డ్‌డాగ్‌చిత్రంలోనూ నటించింది. హిందీ మరాఠి భాషల్లోను సినిమాలుచేసింది. తాజాగా తన స్నేహితులతోకలిసి క్రికెట్‌ప్రాక్టీస్‌చేస్తున్న విడియోను సోషల్‌మీడియాలో పోష్టుచేసింది. ఇపుడు 11 మందిని జట్టుగా కట్టి ఆడుతున్నానని, మహిళల ప్రీమియర్‌లీగ్‌చూడటం ఆనందంగా ఉంది. నా చిన్ననాటికలను నిజంచేసుకోడానికి ఎలాంటి షూటింగ్‌లు లేకపోతే వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కోసం వెళ్తానని ప్రకటించింది

# వాణిజ్యం


# పదోన్నతుల్లో గూగుల్ సెన్సేషన్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఉద్యోగుల విషయంలో కంపెనీలు ఆచితూచి అడుగు వేస్తున్నాయి. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా యుఎస్ టెక్ దిగ్గజం గూగుల్ ఇటీవలి కాలంలో అనేకమంది ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా ప్రమోషన్ల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ యేడాది తక్కువ మందిని సీనియర్ స్థానాలకు ప్రమోట్ చేయనున్నట్లు ఇప్పటికే ఉద్యోగులకు వెల్లడించినట్లు సమాచారం. ప్రమోషన్ ప్రక్రియ మేనేజర్ నేతృత్వంలో ఉండనుంది. గత సంవత్సరం ప్రక్రియకు సమానం ఉంటుంది. నియామకాలు నెమ్మదిగా ఉన్నందున ఎల్6, అంతకంటే ఎక్కువ స్థాయిలో తక్కువ ప్రమోషన్‌లు ఉండనున్నట్లు తెలుస్తోంది. గూగుల్ తీసుకొచ్చిన కొత్త పనితీరు సమీక్ష వ్యవస్థ గ్రేడ్‌ని అమలు చేస్తున్నందున ఈ పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. కంపెనీ వృద్ధికి అనుగుణంలో సీనియర్, నాయకత్వ పాత్రల్లో సరిపడా సంఖ్యలో గూగర్లను ఉండేలా చూడడమే కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇ-మెయిల్‌లో స్పష్టం చేసినట్లు సమాచారం. కంపెనీలో మిడిల్ మేనేజ్‌మెంట్ స్థాయిలో ఉద్యోగుల పనితీరు, ఉత్పత్తులను సమర్థవంతంగా తీసుకురాగల సామర్థ్యం గురించి ఆందోళనల నేపథ్యంలో ప్రమోషన్ల విధానంలో మార్పులకు కంపెనీ దిగిందని తెలుస్తోంది. అయితే కంపెనీ గత యేడాది దీనికి సంబంధించి ఒక అంతర్గత సర్వేను కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పదోన్నతి పొందాలనుకునే టెక్నికల్ ఉద్యోగుల 6-8 మధ్య తమను తాము స్వయంగా నామినేట్ చేసుకోవచ్చని గూగుల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో పేర్కొంది. ఆర్థిక సంక్షోభం కారణంగా టెక్ దిగ్గజం భారీగా ఆదాయ కోతలను ఎదుర్కొంది. ఈ క్రమంలో జనవరిలో ప్రపంచవ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. అయితే తొలగించిన ఉద్యోగులకు స్థానిక చట్టాలకు అనుగుణంగా పరిహారాలను అందిస్తున్నట్లు అప్పట్లో వెల్లడించారు.




# ఫెడ్ రిజర్వ్ హెచరికలతో మార్కెట్లకు బ్రేక్

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఆర్థిక అస్థిరతలకు కారణమైన ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఫెడ్ చేస్తున్న చర్యలు మరింత వేగం పుంజుకోనున్నాయి. ఇకపై వడ్డీరేటు కూడా వేగంగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. తాజాగా ఫెడ్ చైర్మన్ రేట్ల పుంపు గురించి సంచలన ప్రకటన చేయడం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. సెంట్రల్ బ్యాంకు పాలసీ రూపకర్తలు ఊహించిన దానికంటే వడ్డీరేట్ల పెంపు ఎక్కువగా ఉండే అవకాశంఉందని ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. ఈ ప్రకటనతో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కుప్పకూలాయి. దీనికి తోడు డాలర్ భారీగా బలపడింది. తాజా ఎకనమిక్ డేటా ప్రకారం రానున్న కాలంలో వడ్డీరేట్ల పెంపు గతంలో ఊహించినదాని కంటే ఎక్కువగా ఉండనుందని పావెల్ హెచ్చరించారు. ఎకనమిక్ డేటా వేగవంతమైన పాలసీ టైటనింగ్ అవసరమని సూచించినట్లయితే, దానికి అనుగునంగా రెట్ల పెంపు వేగాన్ని పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పాలెల్ తెలిపారు. గత డిసెంబరులో ఫెడ్ అధికారులు టర్మినల్ రేటును 5.1శాతంగా నిర్ణయించారు. అయితే తాజాగా పావెల్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఇది రానున్న రోజుల్లో 5.5శాతం-575శాతం మధ్యకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అయితే అంతిమంగా రేట్లు ఎంత వరకు పెరుగుతాయనే విషయాన్ని మాత్రం పావెల్ ప్రకటించలేదు. ద్రవ్యోల్బణం విషయంలో అమెరికా సెంట్రల్ బ్యాంకు తీసుకునే నిర్ణయాలను భారత్‌సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల సెంట్రల్ బ్యాంకులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటాయి. అయితే ఈసారి పావెల్ ప్రకటన చూస్తుంటే రేట్ల పెంపు 50 బేసిస్ పాయింట్ల వరకు ఉండవచ్చని తెలుస్తోంది.



# ఈవీలు పెరుగుతున్న కొద్దీ చైనాపై ఆధారపడాల్సిందే: జిటిఆర్ఐ

**న్యూఢిల్లీ, మార్చి 8:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ మద్దతుతో పాటు ప్రజలు కూడా పర్యావరణహితమైన వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పెరుగుతున్నా కొద్దీ చైనాపై ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుందని ప్రముఖ ఎకనామిక్ థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) వెల్లడించింది. ముఖనంయగా భారత్ ముడి సరుకులతో పాటు బ్యాటరీ, మినరల్స్ ప్రాసెసింగ్ కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని జిటిఆర్ఐ నివేదిక తెలిపింది. అంతేకాకుండా ఈవీల వల్ల బ్యాటరీ తయారీ, వినియోగం, రీసైక్లింగ్ పెరగడంతో కాలుష్యం కూడా అధికంగా పెరుగుతుందని నివేదిక అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఉత్పత్తి అవుతున్న లిథియంలో 60శాతం చైనాలోనే ప్రాసెస్ అవుతోంది. ఇదికాకుండా 65శాతం కోబాల్ట్, 93శాతం మాంగనీస్‌లను ఆ దేశం ప్రాసెస్ చేస్తోంది. లిథియం అయాన్ సేల్స్‌లో వాడే కేథోడ్, యానోడ్స్‌ను చైనాకు చెందిన కంపెనీలు తయారు చేస్తాయి. ఈ క్రమంలో దేశీయంగా ఈవీల ఉత్పత్తి ఊపందుకుంటే ముడి సరుకుల కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని నివేదిక వెల్లడించింది. ఇదే సమయంలో ఈవీల వల్ల భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై ప్రభావం ఉంటుందని, దిగుమతులు, విద్యుత్ వినియోగం పెరగడం, ప్రభుత్వ రవాణా నెమ్మదించడం, లిథియం లభ్యత వంటి అంశాల్లో సవాళ్లను పరిష్కరించే చర్యలు ఉండాలని జిటిఆర్ఐ సహ-వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ చెప్పారు. ముఖ్యంగా ఈవీల్లో వాడే లిథియం, గ్రాఫైట్, కోబాల్ట్ వంటి ఖనిజాల వాడకం వల్ల వాటి వెలికితీత, ప్రాసెస్, రవాణా, నీటి కాలుష్యం వంటి అంశాలను మరువకూడదని అజయ్ పేర్కొన్నారు.



# మార్కెట్ వాటాలో మారుతి వెనుకంజ!

**చెన్నై, మార్చి 8:** ఈ యేడాది ఫిబ్రవరి నెలకు సంబంధించి రిటైల్ వాహన అమ్మకాల్లో గణనీయమైన వృద్ధి నమోదైన విషయం విదితమే. అందులో ప్రధాన వాహన తయారీ కంపెనీలైన మారుతీ సుజుకి, హ్యుండాయ్‌లు మార్కెట్ వాటా కోల్పోయాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) ప్రకటనలో తెలిపింది. టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా కంపెనీలు తమ వాటాను పెంచుకున్నాయి. తాజా ఫాడా రిటైల్ డేటా ప్రకారం గత నెల మారుతి సుజుకి మార్కెట్ వాటా 42.36 శాతం నుంచి 41.40 శాతానికి, హుండాయ్ వాటా 14.95 శాతం నుంచి 13.62 శాతానికి తగ్గాయి. ఇదే సమయంలో టాటా మోటార్స్ తన వాటాను 13.16శాతం నుంచి 13.57శాతానికి, మహీంద్రా గతేడాది 7.06శాతం నుంచి ఏకంగా 10.22 శాతంతో రెండంకెల వృద్ధిని, కియా ఇండియా 5.27 శాతం నుంచి 6.81శాతానికి మార్కెట్ వాటాను పెంచుకున్నాయి. వీటితో పాటు టయోటా కిర్లోస్కర్ మోటార్, స్కోడా ఆటో కూడా తమ వాటాలో గణనీయంగా వృద్ధిని సాధించాయి. హోండా, ఎంజీ మోటార్స్, నిస్సాన్, రెనాల్ట్ కంపెనీల వాటా తగ్గిందని ఫాడా పేర్కొంది.

# హాట్‌స్టార్‌లో హెచ్‌బిఒ కంటెంట్ క్లోజ్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రముఖ ఒటిటి ప్లాట్‌ఫాం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ యూజర్లకు బ్యాడ్ న్యూస్. ఇప్పటికే ఐపిఎల్ ప్రసారాలు దూరం కాగా, ఇప్పుడు హాలీవుడ్ సినిమాలు అందించే హెచ్‌బిఒ కంటెంట్ కూడా కనుమరుగు కానుంది. మార్చి 31 నుంచి ఈ ప్రసారాలు నిలిచిపోనున్నాయి. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఈ విషయాన్ని ధృవీకరించింది. హెచ్‌బిఒ కంటెంట్ ఇక హాట్‌స్టార్‌లో ఉండబోదని తెలిపింది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఇప్పటికే 10 భాషల్లో లక్ష గంటలకుపైగా అందుబాటులో ఉన్న టివిషోలు, సినిమాలు, ప్రధాన స్పోర్ట్స్ ఈవెంట్లను ఆనందించొచ్చని ట్వీట్‌లో పేర్కొంది. హెచ్‌బిఒ ఒరిజినల్ షోలను డిస్నీస్టార్ 2016 నుంచి ప్రసారం చేస్తోంది. ఇందుకోసం హెచ్‌బిఒతో 2015 డిసెంబర్‌లో ఒప్పందం చేసుకుంది. హాట్‌స్టార్ కాస్త 2020లో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌గా మారిన తర్వాత కూడా ఈ ఒప్పందం కొనసాగింది. ముఖ్యంగా హెచ్‌బిఒలో ప్రసారం అయ్యే గేమ్ ఆఫ్ థ్రోన్స్‌కు భారత్‌లో చాలా మందే అభిమానులు ఉన్నారు. అమెరికాలో ప్రసారం అయ్యే రోజే హాట్‌స్టార్‌లనూ అందుబాటులోకి వచ్చేది. వీటితో పాటు హెచ్‌బిఒలో అందుబాటులో ఉండే హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌లను వీక్షించేవారు. ఇకపై హాట్‌స్టార్‌లో ఆ కంటెంట్ లభించదు.

# చివరి నిమిషంలో స్టాక్ సూచీలకు లాభాలు

**ముంబై, మార్చి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు, చివరి నిమిషంలో లాభాల్లోకి మళ్లాయి. వడ్డీరేట్ల పెంపుపై ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలతో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పవనాలు వీస్తున్నప్పటికీ, మన సూచీలు మాత్రం సానుకూలంగా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,916.10 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 123.63 పాయింట్లు పెరిగి 60,348.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.95 పాయింట్లు లాభపడి 17,754.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టైటాన్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెండేళ్ల తర్జనభర్జనల తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రమోటర్లయిన కపిల్ వాధ్వాన్, ధీరజ్ వాధ్వాన్‌లను ఐడిబిఐ బ్యాంకు ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించింది. బుధవారం ఐడిబిఐ బ్యాంకు షేరు 0.51 శాతం నష్టపోయి రూ.48.95 వద్ద ముగిసింది. అదానీ గ్రూపు కంపెనీల షేర్లు వరుసగా ఆరో రోజూరాణించాయి. రుణాల ముందస్తు చెల్లింపు, జీక్యూజీ పార్ట్‌నర్స్ మరిన్ని వాటాలను కొనుగోలు చేయనుందన్న సమాచారం నేపథ్యంలో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి.




# ఎయిర్ ఇండియాలోనే మహిళా పైలట్లు ఎక్కువ

**న్యూఢిల్లీ, మార్చి 8:** టాటా గ్రూప్ యాజమాన్యంలోని విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తన 1,825 మంది పైలట్లలో 15శాతం మంది మహిళా పైలట్లు ఉన్నారని బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లను కలిగిన ఏకైక విమానయాన సంస్థగా తాము అవతరించామని తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థలోని ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని 90 కంటే ఎక్కువ విమానాలను మొతనంత మహిళలతోనే షెడ్యూల్ చేశామని, ఈ విమానాలను దేశీయ, అంతర్జాతీయ రూట్లలో నడుపుతున్నట్లు సంస్థ పేర్కొంది. పూర్తిగా మహిళలలో నడుస్తున్న ఈ 90కిపైగా విమానాల్లో ఎయిర్ ఇండియా నుంచి 40, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ గల్ఫ్ రూట్లో 10 అంతర్జాతీయ ఫ్లైట్లు, ఎయిర్ ఏసియా ఇండియాలోని 40కిపైగా విమానాలు దేశీయంగా ప్రయాణిస్తున్నాయి. అంతేకాకుండా ఎయిర్ ఇండియాలోనే మొత్తం సిబ్బందిలో 40 శాతానికిపైగా మహిళలు ఉన్నారని, 1825 మంది పైలట్లలో 275 మంది అంటే 15శాతం మహిళా పైలట్లతో ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లు దేశంలో ఉన్నారని ఎయిర్ ఇండియా సిఇఒ, ఎండి క్యాంప్‌బెల్ విల్సన్ అన్నారు. ఇక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని మొత్తం సిబ్బందిలో మూడింట ఒక వంతు మహిళలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.